గత నాలుగేళ్లుగా వెలుగొందుతున్న సాహితీ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
నల్లగొండ fb.com/vaartha
PUBLISHED FROM NALGONDA, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
28-10-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 267, పేజీలు : 10+4 వెల : 6.50

ఆజంఖాన్‌కు జైలు.. బెయిలు
భారత్‌పై పాకిస్థాన్ భారీ కుట్ర
5లో

# రిమాండ్‌కు 'నో'

## తగిన సాక్ష్యాధారాలు లేవంటూ తిరస్కరించిన ఎసిబి న్యాయమూర్తి



ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం కేసులో గురువారం నిందితులను ఎసిబి న్యాయమూర్తి ముందు హాజరు పరిచేందుకు తీసుకువెళ్తున్న పోలీసులు

### ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో కీలక పరిణామం
### ఎసిబి జడ్జి ముందు నిందితుల హాజరు
### ఎఫ్ఐఆర్‌లో కీలక అంశాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్27:** నలుగురు టిఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం (మొయినాబాద్ ఫామ్ హౌస్) కేసులో అరెస్టయిన ముగ్గురు నిందితులను గురువారం రాత్రి సరూర్‌నగర్‌లోని ఏసీబీ కోర్టు న్యాయమూర్తి ఎదుట హాజరుపర్చారు. పోలీసులు భారీ బందోబస్తు నడుమ 8 పోలీస్ వాహనాల్లో నిందితులను నివాసానికి తీసుకొచ్చారు.కాగా, ఈ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. పోలీసుల విజ్ఞప్తి మేరకు నిందితులను రిమాండ్‌కు ఇచ్చేందుకు న్యాయమూర్తి తిరస్కరించారు. సరైన ఆధారలు లేవని పేర్కొన్న న్యాయమూర్తి పేర్కొన్నారు. ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ పీసీ యాక్ట్ కింద ఈ కేసు వర్తించదని, 41 సిఆర్‌పీసీ నోటీసు ఇచ్చి విచారించాలని ఆదేశించారు. కాగా, బుధవారం రాత్రి హైదరాబాద్ శివారు మొయినాబాద్ అజీజ్‌నగర్‌లోని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి ఫాంహౌస్‌లో సోదాలు చేసిన పోలీసులు ఫరీదాబాద్‌కు చెందిన రామచంద్ర భారతి, హైదరాబాద్‌కు చెందిన నంద కుమార్,ఏపీలోని అన్నమయ్య జిల్లా చిన్న మండెం మండలంలో శ్రీమంత్రరాజ పీఠం నిర్వహిస్తున్న సింహయాజీలను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. రాత్రి నుంచి శంషాబాద్‌గ్రామీణ పోలీస్ స్టేషన్‌లోనే ముగ్గురు నిందితులను విచారించారు. అనంతరం గురువారం సాయంత్రం శంషాబాద్ గ్రామీణ పోలీస్ స్టేషన్‌లోనే వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆ తర్వాత నిందితులను సరూర్‌నగర్‌లోని న్యాయమూర్తి ముందు పోలీసులు హాజరుపరిచారు. జడ్జి ఇంటి ముందు పోలీసులు పటిష్ట భద్రతను ఏర్పాటు చేశారు. కాగా, శంషాబాద్ రూరల్‌పోలీస్ స్టేషన్ ఆవరణలోనే వైద్య పరీక్షలు పూర్తి చేసినట్లు వైద్యులు చెప్పారు. ≫2

## సిబిఐకి బదలీ చేయండి
### హైకోర్టులో బిజెపి పిటిషన్
2లో



## ఆర్టీసీ పీఆర్సీ తిరస్కరణ
### ఎన్నికల సమయంలో ప్రకటించడంపై ఇసి అభ్యంతరం

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టిఎస్ ఆర్టీసీ) కార్మికులకు పే రివిజన్ కమిషన్ (పీ ఆర్సీ) అమలు చేయతలపెట్టిన ప్రతిపాదనను ఎన్నికల కమిషన్ (ఈసి) తిరస్కరించింది. ప్రస్తుతం మునుగోడు ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఆర్టీసీలో పిఆర్సీని అమలు చేయాలని తీసుకున్న నిర్ణయం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలియవచ్చింది. దీనికి తగినట్లుగా నిర్దేశిత కమిటీ ద్వారా కాకుండా నేరుగా ఆర్టీసీ సంస్థ, సంబంధిత రవాణ శాఖ నుండి ప్రతిపాదన రావడంతో దాన్ని ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం వెనుక్కి పంపినట్లు సమాచారం. కాగా 2017 సంవత్సరంలో ఆర్టీసీ కార్మిక సంఘాలు, ≫2

## ట్రాఫిక్ ఎస్సై రమణ ఆత్మహత్య



ఎస్సై రమణ(ఫైల్)

**హైదరాబాద్ (మెట్టుగూడ), అక్టోబర్ 27 ప్రభాతవార్త:** బంజరా హిల్స్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై రమణ(26) బలవన్మరణానికి పాల్పడిన సంఘటన గురువారం జరిగింది. మృతుడు మల్కాజిగిరి పరిధిలోని మౌలాలి రైల్వే ట్రాక్‌పై తలపెట్టి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మౌలాలి...చర్లపల్లి రైల్వే స్టేషన్ల మధ్య బీ క్యాబిన్ ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న కీమ్యాన్ వెంకటేశ్వర్‌రావు పట్టాలపై మృతి చెందిన ఘటనను చూశాడు. వెంటనే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అధికారులకు తెలియజేయడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న జీఆర్పీ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్ సిబ్బందితో చేరుకుని పరిశీలించారు. మృతుడి సెల్‌ఫోన్ ఆదారంగా పోలీసులు మృతుడు ఎస్సై రమణ అని గుర్తించారు. శ్రీకాకుళం జిల్లా కోటబమ్మాళి మండలం వాసుదేవపురం గ్రామానికి చెందిన రమణ2020బ్యాచ్‌కుచెందిన వాడు. ప్రస్తుతం ఆయన ప్రొబేషనరీ ఎఎస్‌గా విధులు నిర్వహిస్తూ మరో ఎస్సై ప్రతాప్, ముగ్గురు స్నేహితులతో కలిసి చిక్కడపల్లి అశోక్‌నగర్‌లో ≫2



ఘటనాస్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

## అనుమానాస్పద స్థితిలో విద్యార్థిని మృతి
### భవనం పైనుంచి కింద పడిన వైనం

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), అక్టోబర్ 27 ప్రభాతవార్త:** ప్రభుత్వ గురుకుల పాఠశాల విద్యార్థిని భవనం పైనుంచి దూకి మృతి చెందింది. ఈ సంఘటన సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. గడ్డిఅన్నారం డివిజన్ కృష్ణవేణినగర్‌లోని కృష్ణవేణి క్యాంపస్ భవనంలో ఉన్న ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాల భవనం పైనుంచి అందులో చదువుకొనే 9వ తరగతి విద్యార్థిని పంతంశ్రేష్టవి(15) దూకి అనుమానాస్పద మృతి చెందిది. భవనంపై నుంచి కిందపడి తీవ్ర గాయాలపాలైన విద్యార్థిని వెంటనే మలక్‌పేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు విద్యార్థినికి పరీక్షలు నిర్వహించి పరిస్థితి ≫2



## అన్ని బూత్‌లకు వెబ్ కాస్టింగ్
### సిఇఒ వికాస్ రాజ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్27:** మునుగోడు ఉప ఎన్నికను పారదర్శకంగా నిర్వహించడం కోసం అన్ని పోలింగ్ బూత్‌లకు వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని సీఈఓ వికాస్‌రాజ్ వెల్లడించారు. అన్ని పోలింగ్ బూత్‌లకు మైక్రో అబ్జర్వర్లను నియమిస్తున్నట్లు గురువారం మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. ప్రతి పోలింగ్ బూత్‌ను కవర్ చేసే విధంగా సాధారణ పరిశీలకుడితో సంప్రదించి సీఏపీఎఫ్‌ను విస్తరించడం జరుగుతుందన్నారు. ఉపఎన్నిక జరుగుతున్న మునుగోడు నియోజకవర్గం ఉన్న రెండు జిల్లాల్లో ఎన్నికల కోడ్‌ను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లాల ఎన్నికల అధికారులను ఆదేశించారు. ఎన్నిక ≫2



# ఎమ్మెల్యేల కొనుగోలు ఓ డ్రామా

### సిట్టింగ్ జడ్జి, సిబిఐతో విచారణ జరిపించాలి
### మొయినాబాద్ ఘటనతో బిజెపికి ఎలాంటి సంబంధం లేదు
### టిఆర్ఎస్‌తో నందన్‌కుమార్‌కు సత్సంబంధాలు
### కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి
### దొరికిందని చెబుతున్న డబ్బు ఎంత?

**హైదరాబాద్, అక్టోబరు 27 ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికల్లో ఓటమి ఖాయమని గ్రహించే టిఆర్ఎస్ పార్టీ కొత్త నాటకాలకు తెరతీసిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. సిట్టింగ్ జడ్జి, సిబిఐతో విచారణ చేయించాలన్నారు. టిఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలుకు బేరసారాలు జరిగిన నేపథ్యంలో పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు రూ.వందల కోట్ల రూపాయలు ఇవ్వడానికి బిజెపి కుట్ర చేసిందంటూ ఆరోపణలుచేశారని, డబ్బు, పదవులు, కాంట్రాక్టులు ఆశ చూపించిందంటూ ప్రజల ముందు డ్రామాలు ఆడారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని దిష్టి బొమ్మను సైతం మంత్రులే తగుల బెట్టారని మండిపడ్డారు. టిఆర్ఎస్ పార్టీ వేల కోట్లు ఖర్చు చేసినా మునుగోడున ప్రజలు ధర్మవైపే ఉంటారని సర్వేలు తేల్చాయన్నారు. దొరికిందని చెబుతున్న డబ్బు ఎంత? ఎక్కడి నుంచి తెచ్చారనే విషయాలను ఎందుకు బయట పెట్టడం లేదని ప్రశ్నించారు. దొరికిన డబ్బు ఎమ్మెల్యేల నుంచి వచ్చిందా? సిఎం కెసిఆర్ ఫాం హౌజ్ నుంచి వచ్చిందా? పార్టీఫిరాయించిన వారికి పెద్దపీట వేసింది టిఆర్ఎస్‌అన్న విషయాన్ని గ్రహించాలన్నారు. అనేక మంది ఎమ్మెల్యేలు, ఎంపిలును చేర్చుకున్నది టిఆర్ఎస్ కాదా అన్నారు. చేరిన ఎమ్మెల్యేలను రాజీనామా చేయించకుండా మంత్రి పదవులు ఇచ్చింది నిజం కాదా అన్నారు. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఏ పార్టీ నుంచి గెలిచారని ప్రశ్నించారు. పార్టీ ఫిరాయింపులకు పెద్ద పీట వేసేంది సిఎం కెసిఆర్ అన్నారు. 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఏ ప్రాతిపదికన పార్టీలో చేర్చుకున్నారన్నారు. టిఆర్ఎస్‌కు ఓటమి భయం పట్టుకుందన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ ఓటమి కళ్ల ముందుకు కనిపిచిందన్నారు. ఆ ఓటమి అర్థమయ్యే కొత్త నాటకానికి తెరతీశారన్నారు.

సిఎం కెసిఆర్‌కు పదవి ఊడుతుందన్న భయం పట్టుకుందన్నారు. టిఆర్ఎస్ నేతలు నీతి మాటలు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మంత్రి హత్యాయత్నం వ్యవహారంలో బిజెపిపై ఆరోపణలు చేశారన్నారు. మునుగోడు నాయకులకు ఫోన్ చేసి టిఆర్ఎస్‌లో చేరమని మంత్రి కెటిఆర్ ఫోన్ చేయలేదా? అంటూ ప్రశ్నించారు. దుబ్బాకలో కూడా ఇలాంటి నాటకాలు ఆడారన్నారు. మునుగోడులోనూ ఇలాంటి సీన్ పునరావృతం అయిందన్నారు. పోలీసు అధికారుల దిగజారి వ్యవహరిస్తున్నాన్నారు. ఎన్నికల ముందు వేలాంది మంది బిజెపి కార్యకర్తలకు తాయిలా ఆశ చూపించి టిఆర్ఎస్‌లో చేర్చుకోలేదా అన్నారు. పార్టీ ఫిరాయింపుల ప్రకారం కేసులు పెట్టాలంటే ముందుగా సిఎం కెసిఆర్‌పై కేసు పెట్టాలన్నారు. నలుగురు ఎమ్మెల్యేలు రావడం వల్ల మాకు ఒరిగేది ఏమీలేదన్నారు. ఫాంహౌజ్‌లో పట్టుబడ్డవారు బిజెపి వాళ్లు అంటూ ముద్ర వేస్తున్నారన్నారు. సిఎం కెసిఆర్‌కు చిత్తశుద్ధి సుప్రింకోర్టు సిట్టింగ్ జడ్జి, సిబిఐతో విచారణ జరిపించాలన్నారు. విఠలాచార్య సినిమాలా కెసిఆర్ ≫2



## నేడు ఢిల్లీకి సిఎం కెసిఆర్
### అక్కడే మీడియాతో భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్27:** టిఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం దేశ వ్యాప్తంగా పెను సంచలనం రేపింది. ఇప్పుడు ఈ వ్యవహారం ఢిల్లీకి చేరింది. ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంపై బిజెపి తీరును ఎండగట్టేందుకు సిఎం కెసిఆర్ శుక్రవారం ఢిల్లీ వెళ్లనున్నారని సమాచారం. ఢిల్లీ కేంద్రంగా దేశ వ్యాప్తంగా మద్దతు కూడగట్టేందుకు కెసిఆర్ ≫2



గురువారం మక్తల్‌లో జరిగిన భారత్ జోడో యాత్రలో అభివాదం చేస్తున్న రాహుల్ చిత్రంలో రేవంత్

# స్వచ్ఛ, స్వేచ్ఛకే జోడో భారత్

### దేశంలో హింస, ద్వేషం రోజురోజుకు పెరిగిపోతున్నాయి..
### కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో కెసిఆర్ దుష్టపాలన సాగుతోంది: రాహుల్‌గాంధీ

**హైదరాబాద్, అక్టోబరు 27 ప్రభాతవార్త:** దేశంలో హింస ద్వేషం రోజురోజుకు పెరిగిపోతుందని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ అన్నారు. స్వచ్ఛమైన వాతావరణంలో దేశ నిర్మాణం అవసరం అని అందుకే జోడో యాత్రను చేపట్టినట్లు తెలిపారు. రాహుల్‌గాంధీ బుధవారం రాత్రి ఢిల్లీ నుంచి శంషాబాద్ ఏయిర్‌పోర్టుకు చేరుకున్నారు. అనంతరం రోడ్డు మార్గంలో మహబూబ్‌నగర్ మీదుగా గడు బల్లేరుకు చేరుకున్నారు. అనంతరం భారత్ జోడో యాత్ర రెండవ రోజు మక్తల్ నుంచి ప్రారంభమైంది. ఈ భారత్ జోడోన యాత్రలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ మణికంఠాగూడర్, ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఏఐసిసి కార్యదర్శులు సంపత్‌కుమార్, వంశీచందర్‌రెడ్డిలు పాల్గొన్నారు. నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం సబ్ సేషన్ నుంచి ప్రారంభమైంది. భారత్ జోడో యాత్రలో భాగంగా సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఒగ్గుడోలు కళా ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా కళాకారులు నిర్వహించిన పలు విన్యాసాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కళాకారుల విశిష్టత గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం బొందలకుంటలో రాహుల్‌గాంధీ రైతులతో, రైతు సంఘాలతో ప్రత్యేక సమావేశం అయ్యారు. సందర్భంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ మాట్లాడుతూ దేశంలో మోడి, రాష్ట్రంలో కెసిఆర్ దుష్టపాలన సాగుతుందన్నారు. పార్లమెంటులో ఏ బిల్లు పెట్టినా బిజెపికి టిఆర్ఎస్ మద్దతు ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ రైతు పక్షపాతి అన్నారు. పార్లమెంటు సాక్షిగా అన్నదాతల కోసం అనేక బిల్లు తెచ్చామన్నారు. కాంగ్రెస్ పార్టీకి బిజెపి, టిఆర్ఎస్ సమదూరంలో ఉన్నాయన్నార. అవి రెండు కాంగ్రెస్‌కు శత్రువులు అన్నారు. నాణేనికి బొమ్మ బొరుసు మాదిరే టిఆర్ఎస్ బిజెపిలు అన్నారు. రెండు పార్టీలు ఒకదానికొకటి సహకరించుకుంటూ డ్రామాలు చేస్తున్నాయన్నారు. ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్న పార్టీలుఅన్నారు. అడ్డగోలుగా ఎమ్మెల్యేలు కొనుగోలుతో నవ్వులపాలు చేస్తున్నారన్నారు. దేశంలో అత్యంత అవినీతి ప్రభుత్వం కెసిఆర్‌దే అన్నారు. దొంగతనం చేసే అవకాశం ఉన్న చోటల్లా దోచుకుంటున్న కెసిఆర్ అండ్‌కో అన్నారు.రూ.15వేల కోట్ల మియాపూర్ భూముల కుంభకోణంలో ≫2

# నవంబర్ 3 నుంచి ఇంజినీరింగ్ క్లాసులు

### మార్చి 10 నుంచి 16 వరకు ప్రాక్టికల్ పరీక్షలు
### మార్చి 17 నుంచి ఏప్రిల్ 1 వరకు మొదటి సెమిస్టర్ పరీక్షలు
### ఏప్రిల్ 3 నుంచి సెకండ్ సెమిస్టర్ క్లాసులు
### 2022-23 అకడమిక్ క్యాలెండర్ ప్రకటించిన జేఎన్‌టీయూ

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో మొదటి సంవత్సరం క్లాసులను నవంబర్3 నుంచిప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించి 2022-23 విద్యా సంవత్సరం అకడమిక్ క్యాలెండర్‌ను జేఎన్‌టీయూ ప్రకటించింది. ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో నవంబర్ 2 నుంచి ప్రారంభించనున్నట్టు తెలుస్తోంది. కాకతీయ వర్సిటీ పరిధిలో ఎప్పటి నుంచి ప్రారంభిస్తారో ఇప్పటి వరకు సమాచారం లేదు. నవంబర్ 3 నుంచి ప్రారంభించనున్న ఇంజనీరింగ్ క్లాసులకు సంబంధించిన అకడమిక్ క్యాలెండర్‌ను జేఎన్‌టీయూ ప్రకటించింది. నవంబర్ 3 నుంచి డిసెంబర్ 28 వరకు 8 వారాలపాటు మొదటి స్పెల్ క్లాసులను నిర్వహిస్తారు. డిసెంబర్ 29 నుంచి జనవరి 4 వరకు మొదటి మిడ్‌టర్మ్ పరీక్షలను నిర్వహిస్తారు. జనవరి 5 నుంచి మార్చి 2 వరకు సెకండ్ స్పెల్ క్లాసులు ఉంటాయి. సెకండ్ మిడ్ టర్మ్ పరీక్షలు మార్చి 3 నుంచి 9 వరకు కొనసాగుతాయి. ప్రాక్టికల్ పరీక్షలను మార్చి 10 నుంచి 16 వరకు నిర్వహిస్తారు. మార్చి 17 నుంచి ఏప్రిల్ 1 వరకు 2 వారాలపాటు మొదటి సెమిస్టర్ పరీక్షలను నిర్వహిస్తారు. మొదటి సెమిస్టర్‌లో మొత్తం 91 పనిదినాలుగా అకడమిక్ క్యాలెండర్‌ను రూపొందించారు. ఏప్రిల్ 3 నుంచి సెకండ్ సెమిస్టర్ క్లాసులు ప్రారంభించి జూన్ 10 వరకు కొనసాగిస్తారు. వేసవి సెలవులను మే 15 నుంచి 27 వరకు 2 వారాలపాటు ఇవ్వనున్నారు. సెకండ్ సెమిస్టర్ మొదటి మిడ్‌టర్మ్ పరీక్షలు జూన్ 12 నుంచి 17 వరకు ≫2



## ఠాకూర్ స్థానంలో కొత్త ఇన్‌చార్జి!
### రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల్లో మార్పులు, చేర్పులు

**హైదరాబాద్, అక్టోబరు 27 ప్రభాతవార్త:** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మణికం ఠాగూర్ మారుతారనే ఊహాగాహానాలు మొదలయ్యాయి. ఏఐసిసి అధ్యక్షుడిగా మల్లిఖార్జున ఖర్గే బాధ్యతలు తీసుకున్న నేపథ్యంలో గతంలో నియమితులైన సిడబ్ల్యుసి సభ్యులు, ఏఐసిసి ప్రధాన కార్యదర్శులు, రాష్ట్రాల ఇంచార్జ్‌లు వారి పదవులకు రాజీనామాలు చేశారు. ఈ పదవులను త్వరలోనే పార్టీ భర్తీ చేయనుంది. అందులో భాగంగానే రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మణికం ఠాగూర్ రాజీనామా చేశారు. ఈ విషయాన్ని స్వయంగా ట్విట్టర్‌లో పోస్టు ≫2


గురువారం రాత్రి విద్యుద్దీప కాంతులలో వెలిగిపోతున్న యాదాద్రి ఆలయం

# కేసు సిబిఐకి బదలీ చేయండి

## హైకోర్టులో బిజెపి పిటిషన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్27:** తెలంగాణలో టిఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలుకు జరిగిన బేరసారాల వ్యవహారం ప్రకంపనలు సృష్టిస్తోంది. అధికార టిఆర్ఎస్, బిజెపి నేతల పరస్పర ఆరోపణలు, విమర్శలతో రాష్ట్రంలో రాజకీయాలు హీటెక్కాయి.తాజాగా ఈ వ్యవహారంపై తెలంగాణ బిజెపి హైకోర్టును ఆశ్రయించింది. కేసును సీబిఐకి బదిలీ చేయాలని కోరుతూ ఉన్నత న్యాయ స్థానంలో పిటీషన్ దాఖలు చేసింది. ఘటనపై సిట్‌ను నియమించాలని పిటీషన్‌లో కోరింది. బిజెపి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. బిజెపి పార్టీ ప్రతిష్ట దెబ్బ తీసే విధంగా టిఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆ పిటీషన్‌లో పేర్కొన్నారు.

మునుగోడు ఉప ఎన్నికల నేపథ్యంలో తమ పార్టీకి వస్తున్న ఆదరణ చూడలేకనే టిఆర్ఎస్ కుట్ర చేసిందని పిటీషనర్ పేర్కొన్నారు. సిబిఐ,సిట్టింగ్ జడ్జితో ఈ కేసును సమగ్రంగా విచారణ జరిపించాలని కోరారు. పిటీషన్‌లో 8 మందిని ప్రతివాదులుగా చేర్చారు. తెలంగాణ హోం ప్రిన్సిపల్ సెక్రటరీ,తెలంగాణ డిజిపి, సైబరాబాద్ పోలీస్ కమీషనర్,రాజేంద్రనగర్ ఏసీపీ,మొయినాబాద్ ఎస్‌హెచ్‌వో,కేంద్ర హోం అఫైర్స్, సిబిఐ,ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిని ప్రతివాదులుగా చేర్చారు. బిజెపి ప్రచారాలను అడ్డుకునేందుకు అనేక ప్రయత్నాలు జరుగుతున్నాయని, అందులో భాగంగానే మొయినాబాద్ ఫాంహౌస్ ఘటన అని గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి పిటీషన్‌లో పేర్కొన్నారు.

కాగా, ఈ పిటీషన్‌పై విచారణను హైకోర్టు శుక్రవారం నాటికి వాయిదా వేసింది. ఇదిలా ఉండగా, పార్టీ మారితే డబ్బు, కాంట్రాక్టులు,పదవులు ఇస్తామంటూ టిఆర్ఎస్‌కు చెందిన అచ్చంపేట,పినపాక,కొల్లాపూర్, తాండూరు ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు,రేగా కాంతారావు,హర్షవర్ధన్‌రెడ్డి, రోహిత్‌రెడ్డిలను కొందరు ప్రలోభ పెట్టేందుకు ప్రయత్నించిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో రామచంద్ర భారతి, సింహయాజి, నందకుమార్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ వ్యవహారంపై విచారణను పోలీసులు వేగవంతం చేశారు.

మొయినాబాద్ సమీపంలోని ఫాంహౌస్‌లో పట్టుబడిన ముగ్గురు నిందితులను ప్రశ్నిస్తున్నారు. వారిని పోలీసు అధికారులు రహస్య ప్రాంతాల్లో ఉంచి విచారిస్తున్నారు.బేరసారాల వెనుక ఎవరున్నారనే విషయంపై కూపీ లాగుతున్నట్లు సమాచారం. నిందితుల నుంచి స్వాదీనం చేసుకున్న మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని వాటిని విశ్లేషిస్తున్నారు. వారి నుంచి వివరాలు సేకరించిన తర్వాత కోర్టులో హాజరుపరచనున్నారు. ఎమ్మెల్యేల కొనుగోలు కోసం ప్రలోభాలకు గురిచేయడం,బేరసారాలకు పాల్పడటంపై మొయినాబాద్ పీఎస్‌లో వివిధ సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేయనున్నట్లు సమాచారం.

## ఢిల్లీకి సిఎం కెసిఆర్

>> ప్రయత్నాలు చేస్తున్నారు. మూడు రోజుల పాటు ఆయన ఢిల్లీలోనే మకాం వేయనున్నారు. ఈ పర్యటనలో పలువురు జాతీయ,ప్రాంతీయ పార్టీల నేతలను కెసిఆర్ కలవనున్నారు. ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారాన్ని హైదరాబాద్‌లో ఎండగట్టాలని మొదట్లో భావించారు. అయితే ఢిల్లీ వేదికగా మీడియా సమావేశం నిర్వహించాలని కెసిఆర్ నిర్ణయం తీసుకున్నారు. నాలుగు వందల కోట్ల రూపాయలతో నలుగురు అధికార టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసే భారీ డీల్‌కు తెర లేపిన విషయం తెలిసిందే. పార్టీ ఫిరాయిస్తే ఒక్కొక్కరికీ రూ.100 కోట్లతో పాటు కాంట్రాక్టుల ఆశ చూపుతూ... ఢిల్లీలో అధికార బిజెపికి చెందిన ఒక అగ్రనేతతో ఫోన్‌లో మాట్లాడించే యత్నం చేసిన మధ్యవర్తులను రాష్ట్ర పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఎమ్మెల్యేలు ఇచ్చిన సమాచారంతోనే... పక్కాగా వల పన్ని, మొత్తం బేరసారాలనూ దాదాపు గంటన్నరపాటు ఆడియో,వీడియో రికార్డింగ్ చేసిన మరీ ఆధారాలతో సహా వారిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మునుగోడు ఉప ఎన్నికలకు సమయం దగ్గరపుడుతున్న వేళ తెలంగాణ రాజకీయాల్లో పెను ప్రకంపనలు చోటు చేసుకున్నాయి.అధికార టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను రూ.400కోట్లతో కొనుగోలు చేసేందుకు కొందరు చేసిన యత్నాని సైబరాబాద్ పోలీసులు భగ్నం చేశారు. ఎమ్మెల్యే కొనుగోలుకు యత్నించిన మధ్యవర్తులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

## ఎపి ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారుగా నటుడు ఆలీ

**విజయవాడ,అక్టోబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఎం జగన్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. చలనచిత్ర హాస్యనటుడు, కథానాయకుడు ఆలీని ఏపీ ప్రభుత్వ ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారునిగా ఆలీని నియమిస్తున్నట్లు ఏపీ ప్రభుత్వం ప్రకటించింది.గత కొద్ది సంవత్సరాలుగా అధికారిక పదవి కోసం ఎదురు చూస్తున్న ఆలీకి ఇది శుభవార్తగా మారింది.సీఎం జగన్ తనకు నమ్మకంతో అప్పజెప్పినందుకు ఆలీ కృతజ్ఞతలు తెలిపినట్లు సమాచారం.ఈ పదవిలో తాను బాధ్యతాయుతంగా నియమ నిబంధనలతో నిర్వహిస్తానని ఆలీ ఆనందంతో చెప్పినట్లు తెలుస్తోంది.

# రిమాండ్‌కు 'నో'

>>నర్కుడ పీహెచ్‌సీ వైద్యుడు పీఎస్‌కు వచ్చి నిందితులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ముగ్గురి సెల్ ఫోన్లను స్వాధీనం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఫోన్ డేటా ఆధారంగా వీరు ఎవరితో టచ్‌లో ఉన్నారన్న కోణంలో ఎంక్వయిరీ చేస్తున్నారు. కాగా, నందు అనే వ్యక్తి పొలిటికల్ లీడర్లతో దిగిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి. ఈ ముగ్గురూ, టిఆర్ఎస్‌కు చెందిన అచ్చంపేట,పినపాక,కొల్లపూర్,తాండూరు ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, రేగా కాంతరావు, హర్షవర్ధన్‌రెడ్డి, రోహిత్‌ంరెడ్డిలు పార్టీ మారితే డబ్బు,కాంట్రాక్టులు,పదవులు ఇస్తామంటూ ప్రలోభ పెట్టారని పోలీసుల అభియోగం. ఈ కుట్రను సైబరాబాద్ పోలీసులు భగ్నం చేయడం. తెలంగాణ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది.

**ముగ్గురిపై ఎఫ్ఐఆర్... అందులో కీలక అంశాలు**

రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫాంహౌస్ వేదికగా టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొనుగోలుకు యత్నించిన ఘటనలో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ప్రలోభాలకు గురిచేసేందుకు ప్రయత్నించిన ముగ్గురు నిందితుల్ని పోలీసులు విచారించారు. ఎమ్మెల్యేల బేరసారాల వెను ఎవరున్నారనే విషయంపై ప్రశ్నిస్తున్నారు. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్-8,సెక్షన్-120 బి కింద మొయినాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు.

ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో ఏ1గా ఢిల్లీకి చెందిన రామచంద్ర భారతి, ఏ2గా హైదరాబాద్‌కు చెందిన నందకిశోర్,ఏ3గా తిరుపతికి చెందిన సింహయాజులును చేర్చారు. నిందితుల నుంచి వివరాలను సేకరించిన తర్వాత ఏసీబీ న్యాయమూర్తి ముందు హాజరుపరిచ్చారు. కాగా, ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. బిజెపిలో చేరితే వంద కోట్లు ఇప్పిస్తామని సతీశ్ శర్మ అలియాస్ రామచంద్ర భారతీ ఆఫర్ చేశారని రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. నందు మధ్యవర్తిత్వంతో ఫామ్‌హౌజ్‌కు సతీశ్‌శర్మ,సింహయాజులు వచ్చారని ఫిర్యాదులో తెలిపారు.

టిఆర్ఎస్‌కు రాజీనామా చేసి బిజెపిలో చేరితే వంద కోట్ల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చినట్లు రోహిత్‌రెడ్డి ఆరోపించారు. బిజెపిలో చేరకపోతే ఈడీ,సిబిఐ వంటి దర్యాప్తు సంస్థలతో కేసులు నమోదు చేస్తామని బెదిరించినట్లు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు.

## ఎమ్మెల్యేల కొనుగోలు ఓ డ్రామా

>> తీరు ఉందన్నారు. ఆడిన నాటకం అట్టర్ ఫ్లాప్ అయిందన్నారు. ప్రధానిని తిడితే దేశ్‌కి నేత అవుతామని భావిస్తున్నారన్నారు. ప్రధానిని తిట్టడానికి ఎమ్మెల్యేలు పోటిపడుతున్నారనంటూ విమర్శించారు. నందకుమార్‌తో సంబంధాలు లేవని అన్నారు. ఎంపి సంతోష్, మంత్రి హారీష్‌రావు, దాసోజుశ్రవణ్‌తో నందనకుమార్ ఫోటోలు ఉన్నాయన్నారు. నందకుమార్‌కు కల్వకుంట్ల కుటుంబాలకే సంబందాలు ఉన్నాయంటూ మీడియాకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఫోటోలను చూపించారు. బిజెపిలోకి రావాలంటే రాజీనామా చేయాలని, ఎవరినైనా చేర్చుకోవాలనుకునే మద్యవర్తులు ఎందుకుని, ఎవరా స్వామిజీ అంటూ ప్రశ్నించారు. ఆయనకు మాకు మద్యవర్తిత్వం ఏమిటని ప్రశ్నించారు. పట్టుబడిన స్వామీజీకి ఎలాంటి శిక్షలైనా వేసుకోవాలన్నారు. ఇది పక్కా టిఆర్ఎస్ పన్నిన కుట్ర అన్నారు. కుటంబ పాలన పోవాలి, ప్రజా పాలన వరాలని అప్పటి వరకు విశ్రమించమన్నారు.

రాజకీయ దురుద్దేశ్యంతోనే సిబిఐ దాడులు చేస్తుందని ప్రచారం చేస్తున్నారన్నారు. సానుభూతి పొందేందుకు సిఎం కెసిఆర్ నాటకాలు ఆడుతున్నారన్నారు. రాజకీయ పార్టీ మారాలంటే మారోచ్చు. అదేం పెద్ద నేరం కాదు అన్నారు. టిఆర్ఎస్‌కు నాయకత్వం బిజెపికి అవసరం లేదన్నారు. ముఖ్యమంత్రిలా మాకు ఫాంహౌజ్‌లు లేవని, వందలాది ఆర్టీసి బస్సులో మద్యం సరఫరా చేస్తున్న నీచ చరిత్ర టిఆర్ఎస్‌ది అన్నారు. ఉప ఎన్నిక కోసం ఇంత చిల్లర రాజకీయం అవసరమా అన్నారు. సిఎం పదవి హుందాతనాన్ని కెసిఆర్ దిగజారుస్తున్నారన్నారు.పోలీసులు రాకముందే టిఆర్ఎస్ సోషల్ మీడియా గ్రాఫిక్స్ తయారు చేసి పెట్టుకుందన్నారు. నిత్యం భూ కబ్జాలు చేసే మీరా మమ్మల్ని విమర్శించేది అంటూ ప్రశ్నించారు. పార్లమెంటు ఎన్నికల్లో 50శాతం సీట్లలో టిఆర్ఎస్ ఓడిపోయిందన్నారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ పని అయిపోయిందన్నారు. టిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు వందల కోట్లు ఇచ్చే స్థోమత బిజెపికి లేదన్నారు. సొంత విమానాలు కొనే పార్టీ బిజెపి కాదన్నారు.

## ఠాకూర్ స్థానంలో కొత్త ఇన్‌చార్జి

>> చేశారు. అయితే ప్రస్తుతం తెలంగాణాకు కొత్త ఇంచార్జ్ వస్తారా? లేదంటే కొంత్త వారికి అవకాశం ఇస్తారా? అన్న అంశంపై చర్చ మొదలైంది. కాగా కొంత కాలంగా మణికం ఠాగూర్ తప్పుకుంటారన్న చర్చ చాలా కాలంగా సాగుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఆయన తమిళనాడుకు వెళ్లే అవకాశం ఉందని, ఆయన స్థానంలో కొత్తవారు వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. అందులో భాగంగానే కొందరు చిదంబరానికి ఇచ్చే అవకాశం ఉందని అంటున్నారు. మరోవైపు రాష్ట్ర పార్టీ వ్యవహారాలు నేరుగా ప్రియాంకగాంధీ పర్యవేక్షిస్తున్నందున ఆమె అభిప్రాయం కీలకం అవుతుందని, ఆమె సిఫారసు మేరకు ఖర్గే నిర్ణయం తీసుకుంటున్నా గాంధీభవన్ వర్గాలు అంటున్నాయి. అయితే ప్రస్తుతం ఉన్న రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మణికంపై రాష్ట్రానికి చెందిన నేతలు అంసతృప్తితో ఉన్నారు. ఠాగూర్‌ను తప్పించాలని కోరుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్ర వ్యవహారాల బాధ్యతు కొత్త వారికి ఇస్తారా? మణికంఠాగూర్‌ను కొనసాగిస్తారా అన్న దానిపై ఉత్కంఠ నెలకొంది.

## స్వచ్ఛ, స్వేచ్ఛకే జోడో భారత్


గురువారం మక్తల్‌లో జరిగిన భారత్ జోడో యాత్రలో డోలు వాయిస్తున్న రాహుల్ గాంధీ

>> ఎలాంటి విచారణ లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో విచ్చలవిడిగా అవినీతి అన్నారు. రాష్ట్రంలో రైతులు మాట్లాడి స్వయంగా వారి సమస్యలు తెలుసుకుంటున్నా అన్నారు. టిఆర్ఎస్, బిజెపి రాజకీయ పార్టీలు వాపార సంస్థలుగా ఉన్నాయన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి రెండు పార్టీలు గాలికి వదిలేసాయన్నారు. నిరుద్యోగ సమస్య పెరిగి తారా స్థాయికి చేరిందన్నారు. నోట్ల రద్దు, జిఎస్‌టి నిర్ణయాల వల్ల చిన్న మద్యతరహా వారి వీద ప్రభావం చూపిందన్నారు. యావత్ దేశ ప్రజలు మార్పు కోరుకుంటున్నారన్నారు. రోజురోజుకు నిరుద్యోగ సమస్య, ధరలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పెట్రోల్ గ్యాస్ ధరలు పెరుగుదలకు మోడి ఏం సమాధానం చెప్తారన్నారు. రాష్ట్ర ప్రజలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. వాటిని ఎలుగెత్తి చాటడానికి జోడో యాత్ర అన్నారు. మీ అభిమానం ప్రేమతో నడుస్తున్నానని, ఇది సాధారణ యాత్ర కాదు, మీరిచ్చిన ఉత్సాహంతోనే నడుస్తున్నా అన్నారు. రాహుల్‌గాంధీ పాదయాత్ర రెండవ రోజు 26 కిలోమీటర్లు పూర్తిచేశారు. ఎలిగండ్లతో రాత్రికి బస చేస్తున్నారు. శుక్రవారం ఎలిగండ్ల క్యాంప్ కార్యాలయం నుంచి సాగనుంది. రెండవ రోజు విద్వేషం చోడో, భారత్ జోడో నినాదాలతో యాత్ర సాగింది.

## అనుమానాస్పద స్థితిలో విద్యార్థిని మృతి

>> విషమంగా ఉందని చెప్పడంతో వెంటనే మలక్‌పేట యశోదా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే విద్యార్థిని మృతి చెందినట్లు యశోదా వైద్యులు నిర్ధారించినట్లు విద్యార్థిని కుటుంసభ్యులు తెలిపారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం కారణంగానే వైద్యం అందక శ్రేష్టవి మరణించిదని వారు ఆరోపించారు. కాగా బాలిక కనిపించడం లేదని పాఠశాల నిర్వాహకులు ఉదయం 10గంటలకు తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో 11 గంటలకు తల్లిదండ్రులు పాఠశాలకు రావడంతో శ్రేష్టవి అక్కడే ఉంది. అయితే మరో గంటలోనే సుమారు 12గంటలకు పాఠశాలలోని ఐదంస్థుల భవనంపై నుంచి పడిందని ప్రిన్సిపాల్ చెప్పారని కుటుంబసభ్యులు తెలిపారు. పాఠశాలలో ఉన్నప్పటికీ శ్రేష్టవి లేదని పాఠశాల నిర్వాహకులు ఎలా చెప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

పాఠశాలలో విద్యార్థులు ఉన్నారా లేరా అనే విషయం కూడా నిర్వాహకులకు తెలియదా అని వారు ప్రశ్నించారు. తాము పాఠశాలకు వచ్చి వెళ్లిన గంటలోనే ఈ సంఘటన జరిగిందని విద్యార్థిని శ్రేష్టవి మృతికి పాఠశాల నిర్వాహకులే ప్రధాన కారకులని వారు ఆరోపించారు. శ్రేష్టవి మృతిపై పలు అనుమానాలు ఉన్నాయని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా యశోద ఆసుపత్రి వద్ద కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. విద్యార్థిని మృతికి కారణమైన పాఠశాల ప్రిన్సిపాల్ ఇతర నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

## వారం - వర్జ్యం

**28-10-2022 శుక్రవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, కార్తిక మాసం, శుక్ల పక్షం, కార్తి స్వాతి
తదియ ఉ.11-56; అనూరాధ మ.12-55
వర్జ్యం సా.06-12 ల 07-42
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** సాహస నిర్ణయాలు అమలు చేస్తారు.వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది.

**వృషభం:** గృహ రుణాలు తీరుస్తారు. ఆకస్మిక ప్రయాణం లాభిస్తుంది.

**మిథునం:** శత్రువులు మిత్రులవుతారు. వృధా ఖర్చులుంటాయి. వాహన యోగం.

**కర్కాటకం:** స్త్రీలకు శుభ యోగం. తొందరపాటు నిర్ణయాలు తీసుకోకండి.

**సింహం:** వివాదాలకు దూరంగా ఉండండి. చిరు వ్యాపారులకు సామాన్యం.

**కన్య:** సాహితీ మిత్రులను కలుస్తారు. క్రయ-విక్రయాలు సామాన్యంగా వుంటాయి.

**తుల:** ఉద్యోగులకు స్థాన చలనం/పదోన్నతి. ఊహించని సంఘటనలు జరుగుతాయి.

**వృశ్చికం:** విలువైన వస్తువులు కొనుగోలు. విద్యార్థులకు పోటీ పరీక్షల్లో విజయం.

**ధనుస్సు:** వ్యాపారులకు లాభదాయకం. ప్రారంభించిన పనులు పూర్తి చేస్తారు.

**మకరం:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు. ఆకస్మిక ధన యోగం.

**కుంభం:** భూ వివాదాలు మరింత తీవ్రం. విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఫలిస్తాయి.

**మీనం:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. శత్రువులు మిత్రులవుతారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## ఇంజినీరింగ్ క్లాసులు

>> కొనసాగుతాయి. సెకండ్ స్పెల్ క్లాసులు జూన్ 19 నుంచి ఆగస్టు 12 వరకు కొనసాగుతాయి. సెకండ్ మిడ్‌టర్మ్ పరీక్షలు ఆగస్టు 14 నుంచి 19 వరకు జరుగుతాయి. ప్రాక్టికల్ పరీక్షలు ఆగస్టు 21 నుంచి 6 వరకు జరుగుతాయి. సెకండ్ సెమిస్టర్ పరీక్షలను ఆగస్టు 28 నుంచి సెప్టెంబర్ 9 వరకు నిర్వహించనున్నారు. సెకండ్ సెమిస్టర్‌లో 90 రోజుల పనిదినాలు ఉండనున్నాయి.

## ఆత్మహత్య

>> నివాసముంటున్నాడు. కాగా ప్రేమ వైఫల్యం కారణంగానే రమణ ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని పోలీసులు ప్రాథమికంగా నిర్థారణకు వచ్చారు. మృతుడి సమాచారాన్ని పోలీసులు వారి కుటుంబ సభ్యులకు అందించారు. అనంతరం మృత దేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## పీఆర్సీ తిరస్కరణ

>> సంస్థ యాజమాన్యం మధ్య జరిగిన ఒప్పందాన్ని పురస్కరించుకుని పీఆర్సీని అమలు నిమిత్తం సంస్థ ఎండి సజ్జనార్ రవాణా, రహదార్లు, భవనాల శాఖ అధికారులకు ఒక లేఖ రాశారు. అయితే ప్రస్తుతం మునుగోడు ఉప ఎన్నిక జరుగుతున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం అనుమతిని కోరుతూ పిఆర్సీ ప్రతిపాదనను రవాణా శాఖ అధికారులు పంపించారు. నిబంధనల ప్రకారం పిఆర్సీ అమలుకు సంబంధించిన ప్రతిపాదనలను నేరుగా ఎన్నికల కమిషన్‌ను పంపించరాదని అధికారులు అంటున్నారు. తొలుత రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలోని స్క్రీనింగ్ కమిటీ పిఆర్సీ ప్రతిపాదనలను పరిశీలించి తదుపరి దాన్ని ఎన్నికల కమిషన్‌కు పంపాల్సి ఉంటుంది. ఇందుకు విరుద్ధంగా రవాణా శాఖ ఆర్టీసీ కార్మికులకు పిఆర్సీని అమలు చేసే ప్రతిపాదనలను నేరుగా ఎన్నిల కమిషన్‌కు పంపించడంతోనే వాటిని తిప్పిపంపినట్లు రవాణా శాఖ అధికారులు చెబుతున్నారు.

## బూత్‌లకు వెబ్ కాస్టింగ్

>> పారదర్శకంగా నిర్వహించడానికి వీలుగా, ఈ ప్రక్రియలో ప్రజలను భాగస్వాములను చేయడానికి సివిజిల్ అప్లికేషన్ ద్వారా ఆన్‌లైన్‌లో ఫిర్యాదులు స్వీకరిస్తామని, వచ్చిన ఫిర్యాదులను 100 నిమిషాల వ్యవధిలో పరిష్కరిస్తామని చెప్పారు. పోలింగ్ రోజున బూత్‌కు 100 మీటర్ల లోపు అభ్యర్థుల తరఫున ఎవ్వరూ కూడా ఓటు వేయాలని ప్రచారం చేయకూడదని ఆదేశించారు. ఎన్నికల్లో ఓట్ల కోసం డబ్బులు ఇచ్చినా, మద్యం పంచినా ఎన్నికల నియమావళి ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీఈఓ పేర్కొన్నారు. కాగా,మునుగోడు ఉప ఎన్నిక రిటర్నింగ్ అధికారిగా పని చేసిన స్వెషల్ డిప్యూటీ కలెక్టర్ జగన్నాధరావును కేంద్ర ఎన్నికల సంఘం సస్పెండ్ చేసిందని తెలిపారు.

### SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:27/10/22

DAY - SINGAM SERIES Dr No:158
1st Prize Rs.100000/- 284892
2nd Prize Rs.7000/- 00842
3rd Prize Rs.3500/-
07836 23027 24920 39297 45359
46091 53563 54016 55527 68372
4th Prize Rs.200/-
1130 2074 2282 2354 3032 3555 4261
5829 7183 8782
5th Prize Rs.100/-
0268 0519 1911 2601 2751 2865 3774
5729 6626 8427
6th Prize Rs.50/-
0164 1559 3984 5618 7070 8186 9163
0285 1764 4117 5728 7081 8404 9217
0463 1930 4246 5732 7088 8461 9331
0520 1983 4258 5734 7145 8498 9386
0613 2026 4322 5758 7155 8501 9457
0801 2048 4391 5832 7242 8627 9469
0979 2196 4462 5862 7277 8630 9543
1009 2718 4468 5864 7307 8666 9756
1010 2732 4592 6285 7409 8681 9858
1094 3194 4905 6702 7426 8685 9875
1134 3423 4966 6715 7445 8702
1257 3528 4967 6776 7531 8953
1350 3652 5354 6901 7548 9043
1395 3743 5520 6915 7702 9058
1500 3887 5566 7063 8127 9094

DAY - KUIL SERIES Dr No:158
1st Prize Rs.100000/- 979276
2nd Prize Rs.7000/- 58055
3rd Prize Rs.3500/-
05531 09037 18484 27160 61595
63629 66059 67953 73736 78268
4th Prize Rs.200/-
0310 0400 1637 2397 3084 5178 7108
7449 7667 9384
5th Prize Rs.100/-
1487 3030 3156 3700 3720 4700 6305
6930 8295 8995
6th Prize Rs.50/-
0106 1774 3433 4491 6011 7612 9178
0446 1785 3491 4498 6055 7689 9321
0517 1875 3508 4513 6236 7699 9545
0654 2187 3573 4763 6395 7813 9578
0666 2238 3618 4800 6396 7815 9599
0728 2245 3689 4891 6488 7832 9629
0763 2271 3760 4987 6866 8019 9690
0812 2421 3797 5012 6901 8150 9803
0885 2531 3830 5069 7024 8299 9851
0897 2739 3908 5259 7126 8383 9984
0974 2755 3960 5621 7280 8518
1114 2795 4109 5630 7344 8519
1380 2815 4161 5799 7509 8597
1471 2878 4168 5837 7554 9026
1744 2949 4410 5982 7604 9052

### ROSA DEER PLATINUM THURSDAY
DrawDate on:27/10/22

DAY - ROSA SERIES Dr No:158
1st Prize Rs.100000/- 518935
2nd Prize Rs.7000/- 68067
3rd Prize Rs.3500/-
15852 24542 27154 45991 52045
67623 72839 82703 86503 96396
4th Prize Rs.200/-
0464 1963 2339 2443 2842 5001 6345
6608 7683 8247
5th Prize Rs.100/-
2853 3276 3624 3731 3970 4463 5215
5959 8156 8558
6th Prize Rs.50/-
0175 1785 3241 4802 6206 7527 8514
0202 1842 3312 4842 6246 7569 8633
0207 1878 3436 4939 6486 7638 8715
0224 2026 3461 5078 6506 7649 8768
0336 2036 3565 5129 6527 7727 9100
0357 2166 3579 5179 6646 7928 9167
0367 2168 3652 5204 6854 8014 9643
0571 2304 3738 5217 7090 8077 9678
0763 2426 3784 5265 7091 8093 9724
1011 2531 3841 5376 7106 8153 9989
1294 2576 4181 5572 7320 8195
1372 2731 4259 5785 7343 8289
1454 2788 4302 5797 7345 8378
1563 2834 4376 5878 7394 8413
1776 2932 4676 5978 7430 8455

DAY - DEER SERIES Dr No:158
1st Prize Rs.100000/- 583567
2nd Prize Rs.7000/- 99447
3rd Prize Rs.3500/-
23485 24564 42244 43025 53986
70876 80728 84967 91220 94156
4th Prize Rs.200/-
0229 0274 0281 1257 2321 4730 5806
5934 6934 9783
5th Prize Rs.100/-
0235 1189 1426 1780 2011 5344 6379
6492 6637 8017
6th Prize Rs.50/-
0013 1706 2694 4436 5696 6789 8224
0057 1712 2841 4517 5760 6884 8739
0150 1859 2882 4578 5803 6912 8795
0365 1879 3059 4586 6008 6991 8993
0509 1884 3190 4757 6069 7007 9110
1083 1915 3233 4974 6155 7163 9114
1296 1975 3239 5061 6174 7311 9164
1299 1977 3269 5104 6205 7326 9307
1378 2188 3623 5143 6242 7752 9531
1414 2382 3630 5212 6267 7776 9655
1437 2385 3787 5230 6500 7830
1555 2626 3868 5551 6523 7942
1556 2646 4201 5603 6537 8037
1576 2647 4266 5633 6672 8181
1582 2693 4309 5644 6770 8202

### THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:27/10/22

DAY - THANGAM SERIES Dr No:158
1st Prize Rs.100000/- 375481
2nd Prize Rs.7000/- 72174
3rd Prize Rs.3500/-
08038 12078 17371 53994 58338
60562 66716 79609 91115 99793
4th Prize Rs.200/-
0839 1282 2316 3001 3150 4750 7372
7373 7698 8286
5th Prize Rs.100/-
1891 2520 4321 5567 6494 6512 8117
9479 9554 9976
6th Prize Rs.50/-
0093 1304 2332 4313 5593 7108 8959
0180 1321 2334 4385 5681 7128 9166
0264 1339 2515 4402 5782 7218 9179
0414 1413 2516 4504 5811 7554 9204
0476 1494 2748 4683 5822 7580 9348
0546 1524 2866 4823 6040 7846 9409
0561 1569 3268 4850 6228 7960 9611
0628 1630 3392 4884 6378 7983 9852
0676 1683 3550 4887 6418 8000 9936
0829 1684 3898 4916 6424 8186 9990
0983 1919 3972 5097 6513 8220
1027 2005 4020 5125 6532 8239
1050 2048 4054 5454 6624 8398
1098 2127 4201 5458 6628 8437
1188 2275 4267 5461 6879 8843

DAY - VAIRAM SERIES Dr No:17
1st Prize Rs.50000/- 177863
2nd Prize Rs.7000/- 67982
3rd Prize Rs.3500/-
03289 06320 07626 27405 29613
33382 41634 61598 68244 79422
4th Prize Rs.200/-
0398 0970 1542 3889 6135 8395 8403
8851 9016 9565
5th Prize Rs.100/-
0720 1609 2272 2412 4053 5803 6217
7318 7421 9839
6th Prize Rs.50/-
0054 1522 3505 4984 6635 7505 8834
0221 1641 3584 5003 6649 7540 8942
0371 1822 3733 5033 6659 7705 9191
0559 1943 3741 5097 6676 7802 9404
0634 1950 4034 5103 6721 7925 9650
0686 2043 4133 5484 6794 7952 9675
0728 2057 4365 5699 6886 8116 9681
0749 2095 4455 5993 7015 8191 9695
0816 2166 4492 5994 7242 8204 9815
0842 2528 4635 6242 7253 8276 9993
0843 2913 4698 6274 7257 8388
1265 3040 4724 6420 7383 8467
1396 3080 4799 6487 7397 8542
1418 3098 4820 6502 7439 8550
1452 3283 4955 6518 7469 8817

### NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:27/10/22

DAY - NALLANERAM SERIES Dr No:158
1st Prize Rs.50000/- 448619
2nd Prize Rs.7000/- 62549
3rd Prize Rs.3500/-
20930 23382 24496 32141 51872
55296 80004 82329 94516 97459
4th Prize Rs.200/-
2273 2700 3248 3869 3950 5303 7963
8109 9280 9861
5th Prize Rs.100/-
1666 2535 5119 7529 7789 8100 8401
9347 9884 9978
6th Prize Rs.50/-
0133 2052 2907 4584 5561 7885 9118
0308 2102 3482 4680 5605 7892 9124
0312 2184 3485 4704 5704 7898 9332
0392 2260 3535 4722 5849 7962 9517
0464 2396 3590 4747 5855 8073 9627
0571 2447 3613 4789 6071 8146 9729
0848 2452 3690 5136 6280 8243 9742
0969 2543 3714 5187 6286 8448 9947
1084 2633 3732 5192 6718 8632 9957
1565 2682 3819 5220 6879 8637 9997
1577 2748 3823 5322 7023 8673
1692 2781 4039 5428 7300 8857
1723 2853 4252 5469 7469 8865
1991 2875 4267 5477 7823 8884
2048 2882 4487 5516 7836 9084

DAY - MANI SERIES Dr No:17
1st Prize Rs.50000/- 217204
2nd Prize Rs.7000/- 01977
3rd Prize Rs.3500/-
06772 09107 10281 64979 72008
78946 85164 86602 87191 96505
4th Prize Rs.200/-
0077 0261 0408 1602 1677 1806 3195
3636 3639 8392
5th Prize Rs.100/-
0123 1405 2753 6053 6059 6112 8038
8670 9031 9397
6th Prize Rs.50/-
0432 1446 3409 4658 6355 7649 9123
0471 1861 3640 4659 6430 7737 9208
0520 1894 3660 4710 6476 7875 9430
0531 1969 3685 4805 6493 8030 9440
0552 2010 3708 4860 6765 8119 9452
0620 2025 3895 4945 6918 8202 9613
0662 2055 3937 5105 6937 8385 9672
0685 2099 4058 5546 7082 8632 9746
0792 2362 4148 5640 7097 8639 9869
0871 2702 4172 5757 7117 8655 9915
0926 2819 4178 5834 7130 8664
0934 2849 4341 5964 7134 8775
1033 2868 4571 6050 7186 8943
1176 2930 4595 6250 7296 8968
1401 3077 4632 6335 7505 9070

### KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:27/10/22

DAY - KUMARAN SERIES Dr No:158
1st Prize Rs.50000/- 734126
2nd Prize Rs.7000/- 53027
3rd Prize Rs.3500/-
29086 42486 58823 65141 71449
78846 81651 83671 94210 98803
4th Prize Rs.200/-
0421 1320 1481 1496 2490 3820 4700
5279 6272 8571
5th Prize Rs.100/-
0302 0851 2562 4158 5821 5904 8349
8775 9187 9198
6th Prize Rs.50/-
0073 1799 3338 5581 7232 8340 9717
0212 2033 3632 5586 7329 8384 9731
0220 2098 3929 5925 7386 8429 9751
0232 2154 4186 5973 7392 8501 9816
0415 2314 4681 6141 7440 8514 9822
0781 2340 4789 6224 7452 8560 9875
0882 2461 4928 6431 7465 8965 9877
0890 2564 5031 6562 7586 8968 9913
0917 2586 5060 6568 7748 8984 9933
1154 2626 5285 6590 7750 9049 9994
1216 2682 5345 6601 7877 9053
1426 2715 5414 6680 7890 9152
1461 2820 5495 7011 8034 9464
1774 2833 5505 7030 8052 9469
1793 2968 5532 7148 8246 9565

DAY - VISHNU SERIES Dr No:158
1st Prize Rs.50000/- 937962
2nd Prize Rs.7000/- 73850
3rd Prize Rs.3500/-
13121 47326 48123 48162 49595
55042 58284 59333 59783 85425
4th Prize Rs.200/-
2531 3864 4100 4779 5291 5982 6528
6533 8890 9834
5th Prize Rs.100/-
0346 3315 3773 4189 5182 6566 8351
8388 9570 9895
6th Prize Rs.50/-
0003 1696 3491 4559 6016 7708 9184
0181 1773 3554 4598 6274 7742 9218
0242 1844 3620 4732 6306 8041 9234
0272 2040 3672 5048 6413 8166 9360
0297 2089 3690 5272 6458 8390 9385
0603 2133 3722 5335 6892 8484 9421
0659 2214 3756 5340 7035 8556 9615
0811 2534 3760 5376 7194 8626 9620
0826 2589 3781 5517 7223 8725 9784
1043 2607 3816 5574 7237 8752 9886
1291 3077 4057 5618 7279 8796
1426 3277 4143 5702 7388 8814
1483 3286 4352 5718 7412 8832
1549 3330 4356 5744 7472 8857
1570 3428 4369 5873 7640 9111

### SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:27/10/22

SWARNALAXMI SERIES Dr No:158
1st Prize Rs.50000/- 735946
2nd Prize Rs.7000/- 81701
3rd Prize Rs.3500/-
13917 24640 35237 35728 46828
57538 68602 79334 81405 92716
4th Prize Rs.200/-
1489 2930 3468 4858 6669 6825 7737
8085 8850 9063
5th Prize Rs.100/-
1352 1398 3989 4392 4960 6079 6132
6394 8091 8470
6th Prize Rs.50/-
0061 0932 1799 3602 5208 7160 8466
0102 0964 1885 3634 5257 7167 8570
0238 1015 1922 3720 5383 7210 8573
0367 1172 1932 3780 5849 7411 9097
0386 1279 2043 3897 5920 7491 9140
0477 1302 2051 3988 6549 7684 9666
0660 1304 2322 4123 6565 7857 9803
0691 1528 2567 4494 6646 7929 9870
0721 1529 2590 4620 6824 8107 9897
0773 1592 2729 4653 6872 8115 9932
0832 1597 2822 4830 6923 8222
0833 1633 2844 4959 6980 8284
0844 1680 2935 5014 7052 8294
0859 1688 3378 5082 7053 8437
0880 1715 3481 5142 7149 8449

DAY - LION SERIES Dr No:17
1st Prize Rs.50000/- 389555
2nd Prize Rs.7000/- 12940
3rd Prize Rs.3500/-
12314 23708 34745 45646 56530
67184 67920 78710 89440 91611
4th Prize Rs.200/-
1309 1607 2073 2624 3584 3891 5423
7707 8555 9625
5th Prize Rs.100/-
0504 1781 2026 2100 3473 3732 3888
4050 6263 6486
6th Prize Rs.50/-
0016 1444 2919 4053 5543 8045 9215
0110 1475 2954 4085 5680 8131 9288
0119 1605 3141 4122 5786 8165 9437
0139 1719 3181 4224 5814 8237 9533
0281 1872 3192 4244 5919 8274 9596
0286 1942 3244 4432 5992 8300 9626
0366 1981 3252 4512 6116 8319 9780
0474 1999 3287 4519 6117 8407 9892
0638 2013 3331 4524 6264 8653 9939
0854 2058 3447 4629 6509 8657 9941
0891 2141 3600 4739 7057 8706
1155 2158 3608 4755 7305 8777
1165 2843 3618 4844 7446 8845
1293 2847 3742 4878 7924 9098
1401 2877 3824 5328 7948 9105

## ఎమ్మెల్యేలు దానం నాగేందర్, సుధీర్‌రెడ్డికి కరోనా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 27:** దేశంలో కరోనా నెమ్మదిగా అదుపులోకి వస్తోంది. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా వెయ్యికి పైగా కేసులు నమోదవుతున్నాయి. తెలంగాణలోనూ కరోనా తగ్గు ముఖం పడుతోంది. రాష్ట్రంలో మహమ్మారి వ్యాప్తి అదుపులోనే ఉంది. కోవిడ్ వ్యాప్తి తగ్గినా... ప్రజలు,రాష్ట్ర ఆరోగ్యశాఖ అప్రమత్తంగానే ఉంది. తాజాగా టిఆర్ఎస్ ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్,ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిలు కరోనా బారిన పడ్డారు. తమకు కరోనా సోకిందని వారు సోషల్ మీడియా ద్వారా తెలిపారు. గత కొద్ది రోజులుగా తమతో కాంట్రాక్ట్‌లో ఉన్న వారంతా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అలాగే తమ ఆరోగ్యం ప్రస్తుతం బాగానే ఉందని, వైద్యుల పర్యవేక్షణలో చికిత్స తీసుకుంటున్నామని తెలిపారు. ఎమ్మెల్యేలు కరోనాకు గురయ్యారని తెలుసుకున్న ఇతర ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## పెన్షన్‌దారులు వార్షిక ధ్రువీకరణ సమర్పణకు గడువు మార్చి 31

### సహాయ సంచాలకులు వసుంధర

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** పెన్షను పొందుతున్న ప్రభుత్వ సర్వీ సు, కుటుంబ పించనుదారులు ప్రతీ యేటా నవంబరు 1 నుండి మార్చి 31వ తేదీలోపుగా తమ వార్షిక ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలని హైద రాబాద్, సికింద‌రాబాద్ పరిధిలోని సహాయపింఛను చెల్లింపు కార్యాలయం వెల్లడిం చింది. ఈ మేరకు సంయుక్త సంచాలకులు ఎం వసుంధర గురువారం ఒక ప్రకటనలో వీటికి సంబంధించిన వివరాలను తెలియచేశారు. వార్షిక ధ్రువీకరణ పత్రాన్ని తగిన వివరాలతో పూరించాలని, తాజాగా తీసుకున్న పాస్‌పోర్టు సైజ్ ఫొటోను అంటించాలని సూచించారు. అంతేకాకుండా దీనిపై సంబంధిత బ్యాంకు అధికారి లేదా తెలంగాణ ప్రభుత్వ గెజిటెడ్ అధికారిచే కాని సంతకం చేయించి, వారి ఐడి నెంబరును అందులో పేర్కొనాల్సి ఉం టుందని తెలిపారు. ఈ ధ్రువీకరణ పత్రాన్ని నేరుగా లేదా పోస్ట్ ద్వారా సంబంధిత సహాయ పింఛను చెల్లింపు కార్యాలయంలో సమర్పించాలని విజ్ఞప్తి చేశారు. లేకుంటే టి యాప్ ఫోలియో, మీ సేవలో బయోమెట్రిక్ పద్ధతిన, జీవన్‌ప్రమాణ్ ద్వారా కూడా సమర్పించవచ్చని పేర్కొన్నారు.

## రైల్వేస్టేషన్ పేలుళ్లకు భారీ కుట్ర

### రెండు బ్యాగ్‌ల సామగ్రి స్వాధీనం



**శ్రీనగర్, అక్టోబరు 27:** జమ్ముర్వైల్వేస్టేషన్‌వద్ద పేలుళ్లు జరిపేందుకు ఉగ్రవాదులు వేసిన భారీ స్కెచ్‌ను పోలీసులు భగ్నంచేసారు. రైల్వేస్టేషన్ సమీపంలోని టాక్సీ స్టాండ్‌వద్ద 18 డిటొనేటర్లు స్వాధీనంచేసుకున్నారు. రెండు బ్యాగుల్లో పేలుడు పదార్థాలను గుర్తించినట్లు చెప్పారు. డిటొనేటర్లతోపాటు రెండు బాక్సుల్లో వైర్లను గుర్తించామని అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తుచేపట్టినట్లు ఉన్నతాధికారులు తెలిపారు. సుమారు 500 గ్రాముల మైనపురకం పదార్థం బాక్సులో ప్యాక్‌చేసి కనిపించింది. వాటిని సీజ్‌చేసామని ప్రభుత్వ రైల్వేపోలీస్ జిఆర్‌పిఎస్ఎస్‌పి ఆరిఫ్ రిషా తెలిపారు. ట్యాక్సీ స్టాండ్‌లో అనుమానిత బ్యాగ్‌ను గుర్తించిన క్రమంలో ఈ విషయం వెలుగులోకి వచ్చిందన్నారు. రెండు బాక్సుల్లో డిటొనేటర్లు, వైర్లు ఉన్నాయని చెప్పారు. కొద్దిరోజులుగా జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రదాడులు జరుగుతున్న క్రమంలో పేలుడు పదార్థాలు లభించడం ఆందోళనలు పెంచుతోంది.

# బ్రేవర్మన్‌తో కుట్ర పూరిత ఒప్పందం

- ఆమెను హోంమంత్రిగా నియమించిన బ్రిటన్ ప్రధాని సునాక్‌పై ప్రతిపక్షాల ఆరోపణలు



**లండన్, అక్టోబరు 27 :** భారత సంతతి నాయకురాలు సుయెల్లా బ్రేవర్మన్‌ను హోం మంత్రిగా నియమించడాన్ని తప్పుపడ్తూ బ్రిటన్ ప్రధాని రిషిసునాక్‌పై ఆ దేశంలోని ప్రతి పక్షాలు దుమారం రేపుతున్నాయి. వ్యక్తిగత ఇ మెయిల్ నుంచి అధికారిక సమాచారాన్ని పంపించి నిబంధనలు ఉల్లంఘించినట్లు స్వయంగా అంగీకరించి గత వారమే రాజీనామా చేసిన ఆమెను తిరిగి కేబినెట్‌లోకి ఎలా తీసుకున్నారని ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. సునాక్, బ్రేవర్మన్ మధ్య కుట్ర పూరిత ఒప్పందం జరిగిందని తీవ్ర ఆరోపణలు చేశాయి. ఆ ఆరోపణలను సునాక్ తోసిపుచ్చారు. ఆమె పునర్‌నియామకాన్ని గట్టిగా సమర్థిం చుకున్నారు. ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలి కేబినెట్ సమావేశం నిర్వహించిన అనంతరం హౌజ్ ఆఫ్ కామన్స్(దిగువసభ)కు సునాక్ హాజరయ్యారు. సభలో ప్రతిపక్ష లేబర్ పార్టీ నేత కీర్ స్టార్మర్.. బ్రేవర్మన్ నియామకంపై సునాక్‌ను ప్రశ్నించారు. అందుకు సునాక్ సమాధానమిచ్చారు. ఆమె తన పొరపాటును గుర్తించి పదవి నుంచి తప్పుకున్నారు. అందువల్లే ఆమెను తిరిగి నూతన కేబినెట్‌లోకి సంతోషంగా ఆహ్వానించామని సునాక్ సమర్థించుకున్నారు. నేరగాళ్లపై కొరడా ఝుళిపించడంపై, సరిహద్దులను కాపాడటంపై ఆమె దృష్టి సారిస్తారని తెలిపారు. లేబర్ పార్టీకి చెందిన మరో నేత బ్రిడ్జెట్ ఫిలిప్సన్ కూడా బ్రేవర్మన్ నియామకాన్ని తప్పుపట్టారు. ఆమెతో కుదుర్చుకున్న ఓ కుట్రపూరిత ఒప్పందం వల్లే సునాక్ ప్రధాని పదవి చేపట్టగలిగారని ఆరోపించారు. ఆ ఒప్పందంలో భాగంగానే ఆమెను మళ్లీ హోంమంత్రిగా నియమించారన్నారు. బ్రిడ్జెట్ ఆరోపణలను బ్రిటన్ విదేశాంగమంత్రి జేమ్స్ క్లెవర్లీ తిప్పికొట్టారు. ప్రధాని రేసులో ఇతరులతో పోలిస్తే సునాక్ ఎంతో ముందంజలో ఉన్నందునే ఆయన ఆ పదవికి ఎంపికయ్యారని గుర్తు చేశారు. ఒకరిద్దరు నేతల మద్దతు కోసం ఆయన తప్పించలేదన్నారు.

# ప్రతిపక్ష ఎమ్మెల్యేల కొనుగోలు కమలదళానికి వెన్నతో పెట్టిన విద్య

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడం బీజేపీకి వెన్నతో పెట్టిన విద్య అని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమర్శించారు. కేంద్రంలో బీజేపీ అధికారలోకి వచ్చిన తరువాత అనేక రాష్ట్రాల్లో ఎమ్మెల్యేలను కొనేయడం, మార్చేయడం.. వినకపోతే ఈడీ, సీబీఐతో బెదిరిస్తున్న విషయం తెలిసిందేనన్నారు. తాజాగా మునుగోడు ఉప ఎన్నికల్లో నలుగురు ఎమ్మెల్యేలకు వందల కోట్ల రూపాయలకు డీల్ మాట్లాడటం, దీనికి ఢిల్లీ నుంచి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చినటువంటి స్వామిజీలను ప్రయోగించడం పట్ల ఆశ్చర్యపోవల్సిన అవసరం లేదన్నారు. బీజేపీ నాయకుడు రఘునందనరావు కొంత కాలంగా మునుగోడు ఎన్నికల సందర్భంగా నలుగురు ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారని.. త్వరలోనే అనుకోని సంఘటనలు జరుగుతాయని స్పష్టంగానే చెప్పి ఉన్నారని తమ్మినేని గుర్తు చేశారు. దీన్నిబట్టే బీజేపీ కుట్రలను అర్థం చేసుకోవచ్చున్నారు. మొయినాబాద్ ఘటనతో బీజేపీ వారి బండారం బయటపడిందన్నారు. ఇంత చేసి దొంగే దొంగ.. దొంగ అని అరచినట్టుగా ఇదేదో కేసీఆర్ కుట్ర చేసినట్టు, స్కెటన గేసినట్టు, ఢిల్లీలో ఉన్న స్వామీజీలతో ముందుగానే మాట్లాడినట్టు బీజేపీ నాయకులు చెప్పడం సిగ్గుచేటని తమ్మినేని మండిపడ్డారు. బీజేపీ నాయకుల మాటలు నమ్మే పరిస్థితిల్లో తెలంగాణ ప్రజలు లేరన్నారు. ఏ ఆగడాలు చేసైనా మునుగోడులో బీజేపీ గెలవాలనే తాపత్రయంతో ఉందన్నారు. బీజేపీ నాయకులు తలక్రిందులుగా తపస్సు చేసినా మునుగోడు ఉప ఎన్నికల్లో కమ్యూనిస్టులు బలపరిచిన టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు.

**ప్రజలు ఆ పార్టీకి బుద్ధి చెప్పాలి**
**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**

**సంతలో పశువుల్లా ఎమ్మెల్యేలను బిజెపి కొనుగోలు చేస్తోంది: సిపిఐ-ఎపి కార్యదర్శి రామకృష్ణ**

తెలంగాణ రాష్ట్రంలో నలుగురు ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు బీజేపీ వందల కోట్ల రూపాయాలు ఆఫర్ చేయడం సిగ్గుచేటని సీపీఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ విమర్శించారు. తెలంగాణలో ఎమ్మెల్యేలను సంతలో పశువుల మాదిరిగా కొనేందుకు బీజేపీ వందల కోట్లు ఆఫర్ చేసి పోలీసులకు అడ్డంగా దొరికిపోయిందన్నారు. మును గోడు ఉప ఎన్నిక మొత్తం రూ. 18వేల కోట్ల కాంట్రాక్ట్‌పై జరుగుతోందన్నారు. గతంలో పలు రాష్ట్రాల్లో బీజేపీ మెజారిటీ లేకపోయినా ప్రత్యర్థి పార్టీల ప్రజా ప్రతినిధులను బెదిరించడం, బ్లాక్ మెయిల్ చేయడం డబ్బుతో కొనుగోలు చేయడం వంటి కుట్ర పన్నుతోందన్నారు. బీజేపీ వద్ద లక్షల కోట్ల రూపాయల అక్రమ ధనం ఉన్నందున విచ్చలవిడిగా ఎమ్మెల్యేలను కొనుగోలుకు ఒక్కో ఎమ్మెల్యేకు వందల కోట్లు వెచ్చిస్తోందని రామకృష్ణ మండిపడ్డారు. బీజేపీకి చెందిన పెద్దాయన కనుసన్నల్లోనే ఈ అక్రమ వ్యవహారం జరుగుతున్నట్టు తెలుస్తుందన్నారు. రాజకీయాల్లో నైతిక విలువల గురించి మాట్లాడే పవన్ కళ్యాణ్ ఇప్పటికైనా ఎన్‌డీఏ నుంచి బయటకికి రావాలని కోరారు. బీజేపీ అనైతిక వ్యవహారశైలిపై హైదరాబాద్‌లోనే ఉన్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్పందించాలన్నారు.


# ఎమ్మెల్యేలను ప్రగతిభవన్‌కు ఎలా వెళ్లనిచ్చారు?

### పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** మొయినాబాద్ సంఘటనలో నలుగురు శాసనసభ్యులు బుధవారం రాత్రి నుంచి ప్రగతిభవన్‌లోనే ఎందుకు ఉన్నట్లు? వారు స్వచ్ఛందంగా ఉన్నారా? కెసిఆర్‌కు బందీలుగా ఉన్నారా? అని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ ప్రశ్నించారు. గురువారం ఈ మేరకు ఒకన ప్రకటన విడుదలచేశారు. ముగ్గురిని అరెస్టు చేసి విచారిస్తున్న పోలీసులకు ఎమ్మెల్యేలకు విచారించాల్సిన అవసరం లేదా అన్నారు. పోలీసులు ఎమ్మెల్యేలను విచారరించకుండా ప్రగతిభవన్‌లో దాచి విచారణను అడ్డుకుంటున్నారన్నారు. ఫాంహౌజ్‌కు వెళ్లిన సైబరాబాద్ కమిషనర్ పూర్తిస్థాయి విచారణ జరిగే వరకు అదుపులో ఉంచుకోవాల్సిన ఎమ్మెల్యేగాను ప్రగతిభవన్‌లో ఎలా వెళ్లనిచ్చారన్నారు. పోలీసుల పాత్ర కూడా అనుమానాస్పదంగా ఉందని, సిట్టింగ్ హైకోర్టు జడ్జితో న్యాయ విచారణ జరిపి నిజాలను నిగ్గుతేల్చాలన్నారు.

# చోరీకి గురైన 500 యేళ్లనాటి హనుమాన్ విగ్రహం

### భారత్‌కు అప్పగించామన్న అమెరికా



**వాషింగ్టన్, అక్టోబరు 27 :** 500 ఏళ్లనాటి పురాతన విగ్రహాన్ని భారత్‌కు అప్పగించినట్లు అమెరికా వెల్లడించింది. బుధవారం అమెరికా విదేశాంగ శాఖ వాషింగ్టన్‌లోని బెంజిమన్ ఫ్రాంక్లిన్‌లో దీపావళి వేడుకలు నిర్వహించింది. ఆ కార్యక్రమంలో పాల్గొన్న అమెరికా విదేశాంగమంత్రి ఆంటోనీ బ్లింకెన్..500 ఏళ్లనాటి పురాతన హనుమాన్ విగ్రహాన్ని భారత ప్రభుత్వానికి అప్పగించామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తన ప్రసంగంలో హనుమాన్ విగ్రహం తమ దగ్గరకు చేరినతీరును వివరించారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఆస్ట్రేలియాలోని అమెరికా రాయబార కార్యాలయం, అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ, భారత ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సంయుక్తంగా కృషి చేసి 500 ఏళ్లనాటి పురాతన హనుమాన్ విగ్రహాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

500 ఏళ్లనాటి హనుమాన్ విగ్రహాన్ని దక్షిణ భారత్‌లోని ఓ ఆలయం నుంచి చోరీ చేసి అమెరికాలోని క్రిస్టీ ఆక్షన్ హౌజ్‌కు విక్రయించారు. ఆ సంస్థ దానిని వేలంలో ఆస్ట్రేలియాలోని ఓ వ్యక్తికి విక్రయించింది. ఆంక్షన్ సంస్థకుగానీ, ఆ విగ్రహాన్ని కొనుగోలు చేసిన వ్యక్తికిగానీ, అది చోరీకి గురైందని తెలియదు. ఆ విగ్రహం విషయంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఉప్పందించడంతో తాము దానిని స్వాధీనం చేసుకున్నామని అమెరికా విదేశాంగశాఖ పేర్కొంది. ఆస్ట్రేలియాలో స్వాధీనం చేసుకున్న విగ్రహాన్ని అమెరికాకు అప్పగించారు. ఇప్పుడది భారత్‌కు చేరనున్నది.

## రాష్ట్రంలో తాజా కేసులు-81

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 27:** రాష్ట్రంలో కరోనా పాజిటివ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. గురువారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 81 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,39,917పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 8464 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,78,97,596మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,35,301 మంది కోలుకోగా (99.45శాతం) గురువారం 83 మంది కోలుకున్నారు, మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 505కు చేరింది. గురువారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 44 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

## ఉక్రెయిన్‌పై అణ్వాయుధాలు ప్రయోగించొద్దు

### రష్యాకు భారత్ సూచన



**న్యూఢిల్లీ, అక్టోబరు 27 :** ఉక్రెయిన్‌పై యుద్ధంలో అణ్వాయుధాలను ప్రయోగించొద్దని రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ రష్యాకు సూచించారు. ఉక్రెయిన్‌తో వివాదాన్ని వీలైనంత త్వరగా చర్చలు, దౌత్య మార్గాల ద్వారా పరిష్కరించుకోవాలని భారత్ వైఖరిని రాజ్‌నాథ్ మరోసారి స్పష్టం చేశారు. డర్టీ బాంబు ప్రయోగించే ఆలోచన జరుగుతోందంటూ రష్యా, ఉక్రెయిన్ ఇటీవల పరస్పరం ఆరోపణలు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రష్యా రక్షణమంత్రి సెర్గీ షోయిగ్‌తో రాజ్‌నాథ్ ఫోన్ సంభాషణ జరిపారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు ఉక్రెయిన్‌లో తాజా పరిస్థితులపై చర్చించారు. ఉక్రెయిన్ తమ దేశంపై డర్టీ బాంబు ప్రయోగిస్తామని బెదిరిస్తోందని సెర్గీ ఆందోళన వ్యక్తం చేశారని భారత రక్షణశాఖ పేర్కొంది. అణ్వాయుధాలు మానవీయ సిద్ధాంతాలకు విరుద్ధమని, వాటిని వినియోగించొద్దని రాజ్‌నాథ్ ఈ సందర్భంగా సూచించారు. అయితే, రష్యా ఆరోపణలను ఉక్రెయిన్‌తోపాటు దానికి మద్దతు తెలిపే పాశ్చాత్య దేశాలు ఖండించాయి.

# ప్రాథమిక విచారణ దశలో ఎమ్మెల్యేల కొనుగోలు కేసు

**ఎవరూ వ్యాఖ్యలు చేయొద్దు : నేతలకు మంత్రి కెటిఆర్ సూచన**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 27:** ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంపై టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ట్విటర్ వేదికగా స్పందించారు. టిఆర్ఎస్‌కు చెందిన నలుగురు ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టేందుకు ప్రయత్నించిన ఘటనలో.... పోలీసులు ప్రత్యేక ఆపరేషన్ చేపట్టి నిన్న ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. అప్పటి నుంచి రాష్ట్ర రాజకీయాలు వేడెక్కిన నేపథ్యంలో.... ఆ నలుగురు శాసనసభ్యులు బుధవారం రాత్రి నుంచి ప్రగతి భవన్‌లోనే ఉన్నారు. ఎమ్మెల్యేలతో పాటు మంత్రులు కెటిఆర్,హరీష్‌రావు కూడా ప్రగతి భవన్‌లోనే ఉన్నారు. జాతీయ స్థాయిలో ఈ వ్యవహారాన్ని ఎలా ఎండగట్టాలి? తదుపరి కార్యాచరణ ఎలా ఉండాలన్న అంశంపై సిఎం కెసిఆర్ పార్టీ నేతలతో మంతనాలు జరిపారు. సిఎం కెసిఆర్ మీడియా సమావేశం నిర్వహిస్తారని,నలుగురు ఎమ్మెల్యేలు మీడియా ముందుకొచ్చి వివరాలు వెల్లడిస్తారని గురువారం ఉదయం నుంచి ఊహాగానాలు వినిపించాయి. మీడియా సమావేశం ద్వారా టిఆర్ఎస్ వైఖరిని వెల్లడిస్తారని కొన్ని సంకేతాలు కూడా వచ్చాయి. అయితే, ఇప్పటి వరకు సిఎం కెసిఆర్ ఎలాంటి మీడియా సమావేశం నిర్వహించలేదు. పూర్తి సమాచారం వచ్చే వరకు వేచి ఉంటారని, అప్పటి వరకు మీడియా సమావేశం వాయిదా వేశారని తెలుస్తోంది. కాగా, తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కెటిఆర్ ట్విట్టర్ ద్వారా కీలక ప్రకటన చేశారు. ఎమ్మెల్యేల కొనుగోలు కేసు దర్యాప్తు ప్రాథమిక విచారణ దశలో ఉన్నందున టిఆర్ఎస్ పార్టీ నాయకులు మీడియా ముందు ఎలాంటి వ్యాఖ్యానాలు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. అడ్డంగా దొరికిన దొంగలు నోటికొచ్చినట్టు మొరుగుతూనే ఉంటారు. వీటిని పార్టీ శ్రేణులు ఏమాత్రం పట్టించుకోవాల్సిన అవసరం లేదని ట్వీట్ చేశారు. బుధవారం రాత్రి ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం బహిర్గతమైన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా టిఆర్ఎస్ శ్రేణులు ఆందోళనకు దిగడం, ప్రతిగా బిజెపి శ్రేణులు కూడా నిరసనలకు దిగడంతో రాష్ట్రంలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి.

## రాజకీయాల్లోకి రాజ్‌భవన్‌ను లాగకండి

### తప్పుడు ఆరోపణలు చేస్తే చట్టపరంగా చర్యలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 27:** రాజ్ భవన్‌పై అసత్య ఆరోపణలను ఖండించాలని గవర్నర్ కార్యాలయం వర్గాలు రాష్ట్ర ప్రజలను కోరారు. ఈమేరకు రాజ్‌భవన్ కార్యాలయ వర్గాలు గురువారం రాత్రి ఓ ప్రకటన విడుదల చేశాయి. రాజ్యాంగ కార్యాలయమైన రాజ్‌భవన్‌ను రాజకీయాల్లోకి లాగి వివాదాలు సృష్టించడం కరెక్ట్ కాదని రాజ్‌భవన్ వర్గాలు తెలిపాయి. కొంత మంది నిరాధారమైన ఆరోపణలతో రాజ్‌భవన్‌కు మచ్చ తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని, అలాంటి ఆరోపణలను తిప్పికొట్టాలని రాజ్‌భవన్ అధికారులు కోరారు. భవిష్యత్‌లో రాజ్‌భవన్‌పై తప్పుడు ఆరోపణలు చేస్తే చట్టపరంగా చర్యలుంటాయని వారు హెచ్చరించారు.

# ఉపఎన్నికల్లో గెలిస్తే ఏంచేస్తారో కెసిఆర్ చెప్పలేదు




ఉపఎన్నికల చార్జ్‌షీట్‌ను విడుదల చేస్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

- అభ్యర్థిని వెంటపెట్టుకుని తిరిగేందుకు భయపడుతున్న టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు
- స్క్రిప్టు ఫెయిలైందని టిఆర్ఎస్ నాయకులే నవ్వుకుంటున్నారు
- మునుగోడు ఉపఎన్నికల చార్జిషీట్ విడుదల చేసిన బండి సంజయ్

**మునుగోడు, అక్టోబరు 27, ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికల్లో నియోజకవర్గ అభివృద్ధి ఏం చేస్తారో కెసిఆర్ చెప్పడం లేదని ఏమి చేస్తారో కెసిఆర్ చెప్పడం లేదని, ఏమి చేస్తామో మేము చేస్తామని టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని వెంటబెట్టుకుని తిరిగేందుకు ఆ పార్టీ ఎమ్మెల్యేలు భయపడుతున్నారని, స్క్రిప్టు ఫెయిలైందని టిఆర్ఎస్ నాయకులు నవ్వుకుంటున్నారని చిల్లర వేషాలు మానుకోకపోతే కెసిఆర్‌కు తెలంగాణ రాష్ట్రంలో పుట్టగతులుండవని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. గురువారం మునుగోడులో బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో బండి సంజయ్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఎంపి ధర్మపురి అరవింద్, మాజీ ఎంపి వివేక్ వెంకటస్వామి బిజెపి రాష్ట్ర నాయకులతో కలిసి టిఆర్ఎస్ ప్రభుత్వంపై చార్జ్‌షీట్ విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాస్తవ పరిస్థితులు వివరించడానికే చార్జ్‌షీట్ విడుదల చేశామని, రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ బిజెపిపై కుట్ర చేసేందుకు టిఆర్ఎస్ ఎమ్మెల్యేలతో డ్రామా ఆడించేందుకు ప్రగతి భవన్‌లో కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేసి నా ప్రయత్నం విఫలమైందన్నారు. స్క్రిప్టు ఫెయిల్ అయ్యే సరికి టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. స్వార్థపు ఆలోచనలతో మునుగోడు నియోజకవర్గాన్ని పట్టించుకోలేదని, కమెడియన్లకంటే దిగజారుడు సిఎం కెసిఆర్ అని అన్నారు. మీడియాకు ఇబ్బందులు జరిగితే మొదట స్పందించేది బిజెపినేన్నారు. వాస్తవ పరిస్థితులు చూపించాలన్నారు. ప్రగతి భవన్ సిసి పుటేజీలు బయటపెట్టాలని, నలుగురు ఎమె మ్మెల్యేల కాల్‌లిస్టు బయట పెట్టి వాస్తవాలను ప్రజకు తెలియజేయాలన్నారు. కొత్త ఆడియోలు తయారు చేస్తున్నారని, అవి ముఖ్యమంత్రికి ఇంకా అందలేదట, హైకోర్టును ఆశ్రయిస్తామని, చట్టాన్ని నమ్ముతామన్నారు. ఈ విషయంపై సిబిఐ విచారణ జరిపించాలని, పైసలు దొరికితే చూపించాలని, అందులో ఉన్నవి పైసలా, బాంబులా అని ప్రశ్నించారు. ఎన్నికల కమీషన్‌కు కూడా ఫిర్యాధు చేస్తామన్నారు. ఒక్క ఉప ఎన్నికకే చిల్లర వేషాలు వేస్తున్నారని, మరి బిఆర్ఎస్‌తో ఏమి చేస్తారో, ఏమి చెబితే ఏమవుతుందోనని ఎమ్మెల్యేలు భయపడుతున్నారన్నారు. కుట్రలు జరిగే ప్రగతి భవన్‌లో కోచింగ్ ఇప్పించి ఎమ్మెల్యేలతో చెప్పిస్తారు. డ్రామాతో సంబంధం లేకుండా లక్ష్మీనర్సింహస్వామి దగ్గరకు రావాలని, తప్పు చేయకుంటే ప్రమాణం చేయాలన్నారు. నలుగురు ఎమ్మెల్యేల సీన్ అంతా కామెడీ అని, వాళ్లంతా సెకండ్ హ్యాండ్ అని, వచ్చే ఎన్నికల్లో వాళ్లలో ఒక్కరు కూడా గెలిచే వాళ్లు కాదన్నారు. బిజెపిలోకి వచ్చే ఎమ్మెల్యేలు పదవికి రాజీనామా చేశాక గెలుస్తారనే నమ్మకం ఉంటేనే పార్టీలోకి తీసుకుంటామని స్పష్టం చేశారు.

## బ్రిటన్ నూతన ప్రధాని రిషి సునాక్‌ను అభినందించని రష్యా

### విరోధి దేశాల జాబితాలో ఉందంటూ వెల్లడి



**మాస్కో, అక్టోబరు 27:** బ్రిటన్ నూతన ప్రధానమంత్రిగా నియమితులైన రిషి సునాక్‌కు ప్రపంచదేశాల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి. చిన్న వయసులోనే ప్రధాని బాధ్యతలు చేపట్టిన రిషి మరింత సన్నిహితంగా కలిసి పనిచేయాలని పలువురు ప్రపంచాధినేతలు ఆకాక్షించారు. ఇదే సమయంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మాత్రం బ్రిటన్ నూతన ప్రధానికి శుభాకాంక్షలు తెలియజేయలేదు. దీనిపై రష్యా అధ్యక్ష భవనం స్పందించింది. బ్రిటన్ ప్రస్తుతం విరోధి దేశాల జాబితాలో ఉంది. అందుకే శుభాకాంక్షలు తెలియజేయలేదు అని పుతిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ వెల్లడించారు. అంతకుముందు స్పందించిన పెస్కోవ్ సునాక్ నేతృత్వంలో బ్రిటన్‌తో రష్యా సంబంధాలు మెరుగయ్యేందుకు అవకాశాలేమీ కనిపించడంలేదన్నారు. మరోవైపు ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన రిషి సునాక్ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో మాట్లాడి పూర్తి మద్దతు ప్రకటించారు. రిషి సునాక్ యూకె పిఎంగా నియమితులు కావడం పట్ల అమెరికా, భారత్, చైనాలు స్పందించిన సంగతి తెలిసిందే. రిషి సునాక్‌కు అభినందనలు తెలిపిన భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచ సమస్యలపై రిషితో సన్నిహితంగా కలిసి పనిచేసేందుకు, రోడ్‌మ్యాప్ 2030 అమలు చేసేందుకు ఎదురుచూస్తున్నట్లు పేర్కొన్నారు. ఇక సునాక్‌కు అభినందనలు తెలిపిన అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అమెరికా, భారత్, బ్రిటన్ వంటి ప్రజాస్వామ్య దేశాల్లోనే ఇలాంటి ఎంపికలకు అవకాశం ఉందని చెప్పారు. బ్రిటన్ కొత్త ప్రధాని హయాంలో ఆ దేశంతో సంబంధాలు మరింత ముందుకెళ్లాలని భావిస్తున్నట్లు చైనా విదేశాంగ మంత్రి పేర్కొన్నారు.

వార్త

ఈ ప్రపంచాన్ని ప్రజాస్వామ్యానికి సురక్షితమైన ప్రదేశంగా మార్చాలి.

-ఉడ్రోవిల్సన్

# వెక్కిరిస్తున్న ధరలు!

ఎవరిగోల వారికి ఆనందం అంటారు. తెలంగాణలో ఉపఎన్నిక, ఆంధ్రప్రదేశ్‌తో పాటు రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు దేశవ్యాప్తంగా వ్యూహ, ప్రతివ్యూహాలతో రాజకీయ పార్టీలు మునిగితేలుతుంటే మరొకపక్క పెరిగిన ధరలతోసామాన్యుడు అతలాకుతలం అవుతున్నాడు. పార్లమెంటు సమావేశాలు జరిగినా, అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తున్నా ఏ రాష్ట్రంలో కూడా పెరిగిన, పెరిగిపోతున్న ధరల గురించి ఏమాత్రం చర్చకు అవకాశాలు రాకపోవడం దురదృష్టకరం. అసెంబ్లీలోనో, పార్లమెంట్‌లోనో ఈ సమస్యను చర్చిస్తే అన్నీ పరిష్కారం అవుతాయని ప్రజలు ఎవరూ భావించడం లేదు. కానీ తమ సమస్యలు ప్రస్తావనకు వచ్చాయనే సంతృప్తి కూడా ఏమాత్రం మిగలడం లేదు. ధరల నియంత్రణ విషయంలో పాలకులు చెప్తున్న మాటలకు, ఆచరణకు పొంతన లేదేమోననిపిస్తున్నది. అన్నింటికంటే ముఖ్యంగా చట్టాలను అమలు చేయించే సత్తా పాలకులకు లేకపోవడమే, అమలు చేయాలనే చిత్తశుద్ధి అధికారగణంలో లోపించడం వల్లనే పరిస్థితి ఇంతగా దిగజారుతున్నది. పెరుగుతున్న ధరలపై ఉక్కుపాదం మోపుతాం, నల్లబజారు వ్యాపారులపై ఎస్మా చట్టాన్ని కూడా ప్రయోగించడానికి వెనుకాడం అని పాలకులు చేస్తున్న ప్రగల్భాలు చూసి సామాన్యులు సైతం ముక్కున వేలేసుకుంటున్నారు. అటు కేంద్రంలో కానీ, ఇటు రాష్ట్రాల్లో కానీ అధికారంలో ఏపార్టీ ఉన్నా అక్రమ నిల్వలు చేసే వారిపై చర్యలు తీసుకొని జైళ్లకు పంపుతామని బెదిరించడం రివాజుగా మారిపోయింది. ఈ విషయంలోఎప్పుడూ చర్యలు తీసుకోలేదని చెప్పడంలేదు. ఏదో నామమాత్రంగా కేసుపెడుతున్నారు. జైళ్లకు పంపుతున్నారు. కానీ శిక్షలు అనుభవించి, జైళ్ల నుంచి తిరిగి వచ్చి, మళ్లీ అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. నల్లబజారు వ్యాపారులకు రానురాను ప్రభుత్వమన్నా, అందులో పనిచేసే అధికారులన్నా భయభక్తులు సన్నగిల్లుతున్నాయి. గతంలో ఈ పరిస్థితి లేదు. ప్రభుత్వ అధికారులన్నా, ప్రభుత్వమన్నా గజగజలాడిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. కానీ ఇప్పుడు నల్లబజారు వ్యాపారులను ఇబ్బందిపెట్టే అధికారులను శంకరగిరిమాన్యాలు పట్టిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అందుకే పాలకుల అరుపులు తప్ప చర్యలు నామమాత్రంగా మిగిలిపోతున్నాయి. ఇందుకు ప్రధాన కారణం రాజకీయాల్లో కీలకపాత్ర వహిస్తున్న కొందరు పెద్దలు ఈ అక్రమ వ్యాపారులతో మమేకం కావడం. కొన్ని ప్రాంతాల్లో నాయకులే వారి బంధుమిత్రుల పేరుతో వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. పెట్రోల్ బంక్‌లనే తీసుకోండి ఏ నాయకులకు చెందినవో ఆయా ప్రాంత ప్రజలను అడిగినా బహిరంగంగానే చెప్తారు. లాభసాటిగా ఉండే అన్నివ్యాపారాలలో ఇదే పరిస్థితి. ఇదేమీ కొత్తకాకపోయినా ఇప్పటికిప్పుడు పుట్టకపోయినా ఈ సంప్రదాయం రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. వాస్తవంగా చూస్తే రాజకీయమే వ్యాపకంగా జీవనం సాగించేవారి సంఖ్య క్రమేపీ తగ్గిపోతున్నది. బడా వ్యాపారులతో కొందరు రాజకీయ నాయకులకు అవినాభావ సంబంధాలు ఏర్పడుతున్నాయి. ఎన్నికల్లో చందాల రూపంలో అందించడం ఆ తర్వాత అవి రాబట్టుకోవడం కోసం ఇష్టానుసారంగా ధరలు పెంచి అమ్ముకోవడం పరిపాటి అయింది. ఈ భారమంతా ప్రజలపైనే పడుతుందనేది కాదనలేనివాస్తవం. దీంతో ఎన్నికేకలు పెట్టినా, మరెన్ని హెచ్చరికలు చేసినా తమను ఏమీచేయలేరనే ధీమా ఈ అక్రమ వ్యాపారుల్లో పెరిగిపోయింది. ద్రవ్యోల్బణం, మార్కెట్ మాయాజాలం, ఎన్డీయే ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ విధానం అన్నీ కలిపి ధరలు సామాన్యుడు అందుకోలేనంతగా పెరిగిపోతున్నాయి. వాస్తవంగా ఈసారి తెలుగురాష్ట్రాలతోసహా దేశవ్యాప్తంగా వరిధాన్యం విపరీతంగాపండింది. ఒక దశలో ధాన్యంకొనలేమని, నిల్వలు చేసుకునేందుకు గోడౌన్‌ల కొరత ఉన్నదని కేంద్రప్రభుత్వమే చేతులెత్తేసింది. మళ్లీ ఈ వర్షాకాలం రాబోయే రబీలో కూడా ఆశించిన దానికంటే సాగు ఎక్కువయ్యే అవకాశాలున్నాయి. అన్ని ప్రాజెక్టులు చిన్నాచితక నీటి వనరులు అన్నీ నిండి కళకళలాడుతున్నాయి. రైతులు కూడా రబీపై ఎంతో ఆశ పెట్టుకున్నారు. మొన్నటివరకు ధాన్యం అమ్ముకోవడంలో రైతులు పడిన ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ఇప్పుడేమో బియ్యం ధరలు ఆకాశాన్నిఅంటుతున్నాయి. ఒక్కబియ్యమే కాదు పప్పుదినుసులు, నూనె, తదితర నిత్యావసర వస్తువుల ధరలు అందుకోలేనంతగా పెరిగిపోయాయి. ధరలను నియంత్రించలేకపోతున్నారు. చట్టాల్లో కొన్ని లొసుగులు ఉన్నమాట వాస్తవమే. వాటికంటే మించి రాజకీయజోక్యం, అవినీతి, అధికారుల అసమర్థత, వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నాయి. ప్రజాపంపిణీ వ్యవస్థ కొందరికి కల్పతరువుగా మారిపోయింది. మధ్యవర్తులు లేకుండా రైతులే తమ ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు అమ్ముకునే రైతుబజార్లు కూడా దళారుల వశమయ్యాయి. శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు దళారులేరైతుల అవతారం ఎత్తారు. కూరగాయల ధరలను వారే నిర్ణయిస్తున్నారు. ఇదంతా అధికారులకు తెలియందికాదు. ఎవరు రైతో, ఎవరో కాదో పెద్దగా పరిశోధన చేయాల్సిన అంశం కూడా కాదు. తమ చిన్నిపొట్టకు శ్రీరామరక్ష అనుకునే అధికారుల వల్లే ఇదంతా జరుగుతున్నదనేది కాదనలేని నిజం. పాలకులే పెట్రోలు, డీజిల్ ధరలను ఇష్టానుసారంగా పెంచుతుంటే ఎవరికి చెప్పుకోవాలి? ఏమని చెప్పుకోవాలి? ఇదంతా చివరకు సామాన్యులపై భారం పడుతున్నది. వ్యాపారులు లాభాల కోసమే వ్యాపారాలు చేస్తున్నారనేది వాస్తవం. కమిషన్‌ల కోసమే కొందరు దళారులు ఉన్నారనేది కూడా వాస్తవం. అలా వ్యవహరిస్తే అందుకు వారిని పెద్దగా తప్పుపట్టలేం. కానీ ప్రజాసంక్షేమమే ధ్యేయమని చెప్పి, ప్రజల ఓట్లతో పదవులెక్కి, ప్రజలు కట్టేపన్నులతో సర్వసౌఖ్యాలు అనుభవిస్తూ ప్రజానాయకులమని చెప్పుకుంటున్న నేతలు ఆత్మపరిశీలన చేసుకుంటే ఏ మేరకు న్యాయం చేస్తున్నారో వారికే అర్థం అవుతుంది.

యథా రాజా తథాప్రజా అనడం కాదు. ఈ ప్రజాస్వామ్య యుగంలో యథా ప్రజా, తథా రాజా అనడం యోగ్యం.



గురూజీ గోల్వాల్కర్

ఈ ప్రపంచం స్వభావం వింతగా ఉంటుంది. మంచి చేసిన వాళ్లనే అది ముంచుతుంది.



గాలిబ్

# పట్టభద్రుల నిర్లిప్తత దేనికి సంకేతం?

ప్రజాభిప్రాయానికి విలువ లేకపోవడం, అదే సమయంలో డబ్బుకు ప్రాధాన్యత పెరగడం కూడా సగటు ఓటరు ఓటు వేయకపోవడానికి కారణంగా తెలుస్తోంది. తాను ఓటు వేసిన వ్యక్తి విజయం సాధించాక వ్యాపారం కోసమే, ఇతర రాజకీయ ప్రయోజనాల కోసమో తాను వ్యతిరేకించే పార్టీలోచేరితే ఇక తన ఓటుకు విలువెక్కడదని ఓటరు ప్రశ్నించుకుంటున్నాడు. చదువుకున్న వ్యక్తులు బాధ్యతారాహితంగా ప్రవర్తిస్తే దేశం మనుగడ ఎలా సాధిస్తుంది. ఎవరికివారే యమునా తీరే అన్నట్లు వ్యవహరిస్తు న్నారు. అధికార, విపక్షాలపై విశ్వాసం సన్నగిల్లటం కూడా ఓటింగ్ శాతం తగ్గడానికి కారణంగా చెప్పుకోవచ్చు. ఓటుహక్కు, ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదిరాయి.

డాక్టర్ యం.సురేష్ బాబు

గత నెల రోజుల నుంచి శాసనమండలి ఓటరునమోదు కార్యక్రమం జరుగుతుంది. కేవలం పదిహేను శాతం ప్రజలు ఓటు నమోదు చేసుకున్నారు. ప్రజాస్వామ్యంలో సామాన్యుడి ఆయుధం ఓటు. బ్యాలెట్ పోరు వచ్చిన ప్రతిసారీ వినిపించే మాట ఇది. నిజంగా సామాన్యుడు ఈ ఆయుధాన్ని ఎంత వరకు వినియోగించుకుంటున్నాడు? విద్యావంతులు మాత్రమే ఓటర్లుగా ఉండే పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికకు ఓటరు నమోదు మందకొడిగా సాగుతుండడంతో అభ్యర్థులలో ఆందోళన వ్యక్తమవుతోంది. ఏనభై శాతంపైగా ప్రజలు ఇంకా ఓటర్లుగా నమోదు చేసుకోలేదంటే ప్రజాస్వామ్యం పట్ల ప్రజలకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుంది. అలాగే ఓటర్లుగా నమోదు చేసుకున్నవారు ఎన్నికల సమయంలోనూ ఆశించిన స్థాయిలో పోలింగ్ నమోదు కాకపోవడం ఒకవంతైతే, ముఖ్యంగా విద్యావంతులు పోలింగ్‌రోజు గడపదాటి బయటకు రాకపోవడమనేది ప్రతిసారి జరుగుతున్నదే. ఈ క్రమంలో పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలోనూ ఇదే తంతు కొనసాగుతుండడంతో అందరినీ ఆందోళనకు గురి చేస్తుంది. ఇందుకు గతంలో జరిగిన పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల పోలింగ్ నిదర్శనం. గత ఎన్నికల సమయంలో 42 శాతం, 45 శాతం, 49 శాతం పట్టభద్రులు తమ ఓటును నమోదు చేయించుకున్నారు. గతంలో హైదరాబాద్ జిల్లాలో అతి తక్కువగా 29 శాతం మంది మాత్రమే తమ ఓటు హక్కును వినియోగించుకోగా, మిగిలిన వారు పోలింగ్ కేంద్రాలవైపు కన్నెత్తి కూడా చూడలేదు. ఓటింగ్ రోజు సెలవు కావడంతో సుదూర ప్రాంతాలకు విహార యాత్రలకు పనికట్టుకొని వెళ్లడం జరుగుతున్న తంతు. అసలు ప్రధాన పార్టీల దిగజారుడు రాజకీయాల వల్లే ఓటర్లు రాజకీయాలంటే అసహ్యించుకునేలా తయారయ్యాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఏళ్లతరబడి ఒకే ప్రాంతంలో ఉంటున్నా ఓట్లు గల్లంతు కావడం, ప్రతి ఎన్నికలకూ ఓటరుగా నమోదు చేసుకోవడం ప్రహసనంగా మారుతోంది. ముఖ్యంగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, టీచర్లు, ప్రభుత్వఉద్యోగులు, ప్రైవేట్ ఉద్యోగులు ఓటు వేయడానికి బద్ధకిస్తున్నట్లు తెలుస్తోంది. పోలింగ్ సందర్భంగా ఇచ్చిన హాలిడేని ఎంజాయ్ చేయడానికి బంధువుల ఊళ్లు వెళుతున్నారు. కొన్ని సందర్భాల్లో వరుస సెలవులు రావడం కూడా ఓటింగ్ శాతం పడిపోవడానికి బలమైన కారణంగా కనిపిస్తోంది. ఓటరు నమోదు కార్యక్రమానికి ప్రజలందరూ సంసిద్ధులు కావాలి. ప్రజాభిప్రాయానికి విలువ లేకపోవడం, అదే సమయంలో డబ్బుకు ప్రాధాన్యత పెరగడం కూడా సగటు ఓటరు ఓటు వేయకపోవడానికి కారణంగా తెలుస్తోంది. తాను ఓటు వేసిన వ్యక్తి విజయం సాధించాక వ్యాపారం కోసమే, ఇతర రాజకీయ ప్రయోజనాల కోసమో తాను వ్యతిరేకించే పార్టీలోచేరితే ఇక తన ఓటుకు విలువెక్కడదని ఓటరు ప్రశ్నించుకుంటున్నాడు. చదువు



కున్న వ్యక్తులు బాధ్యతారాహితంగా ప్రవర్తిస్తే దేశం మనుగడ ఎలా సాధిస్తుంది. ఎవరికివారే యమునా తీరే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. అధికార, విపక్షాలపై విశ్వాసం సన్నగిల్లటం కూడా ఓటింగ్ శాతం తగ్గడానికి కారణంగా చెప్పుకోవచ్చు. ఓటుహక్కు, ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదిరాయి. ప్రజలు నిర్మించుకున్న వ్యవస్థ మార్పుకై సమర్థవంతమైన వ్యక్తిని నాయకునిగా నిలబెట్టడానికి తమ అభిప్రాయాన్ని ఓటు హక్కు అనే ఆయుధం ఉపయోగిస్తూ ఎన్నికల్లో గెలిపించి చట్టసభల్లోకి పంపడం జరుగుతుంది. అనగా ఒక వ్యవస్థ నిర్మించడానికైనా, కూల్చడానికైనా సామాన్య ప్రజానీకంలో ఉన్న ఏకైక ఆయుధం ఓటుహక్కు. దేశ చరిత్రలో ఇది ఒక కీలక మైలురాయి. ఆంగ్లేయుల కాలంలో పరిమిత ప్రాతిపదికన భారతీయులకు కల్పించిన ఓటుహక్కును ధనిక, పేద, కులం, మతం, లింగబేధాలు అనే తేడా లేకుండా రాజ్యాంగం ద్వారా సార్వత్రిక వయోజన ఓటు హక్కును రాజ్యాంగం ద్వారా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారతీయ పౌరులందరికీ కల్పించడం జరిగింది. దేశ స్వతంత్ర వ్యవస్థలో ఆగస్టు 15,1947లో ఆంగ్లేయుల కబంధ హస్తాల నుండి ఈ దేశ మట్టికి స్వతంత్రం వస్తే జనవరి26, 1950లో కులం, మతం, లింగబేధాలు అనే చారిత్రక అడ్డుగోడలకు చరమగీతం పాడి మనుషులకు స్వతంత్రం సిద్ధించడం జరిగింది. తద్వారా రాజ్యాధినేతను ఎన్నుకొనే గణతంత్ర వ్యవస్థకు పునాది వేసిన గొప్ప పవిత్ర భారత రాజ్యాంగం. ప్రజాప్రాతినిధ్య చట్టం 1951, ఆర్టికల్ 19(1)ఎ ప్రకారం ఓటు అనేది రాజ్యాంగబద్ధ ప్రాథమిక హక్కుగా భారత రాజ్యాంగంలో పేర్కొని ఒక ఓటు ఒక విలువతో సమానత్వం ప్రస్తావించడం జరిగింది. భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యాంగం నిర్మించుకుని పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కల్పిస్తామని రాజ్యాంగ పీఠికలో పేర్కొన్న రాజ్యాంగ అంతర్లీన సూత్రాన్ని పీఠిక ద్వారా ప్రజలముందు ఉంచడం జరిగింది. భారతదేశంలో కులం, మతం, లింగబేధాలు అనే చారిత్రక అడ్డుగోడలను కూకటివేళ్లతో కూల్చేసిన పవిత్ర గ్రంథం భారతరాజ్యాంగం. రాజ్యాంగం ద్వారా 'ఒక ఓటు ఒక విలువ' రాజకీయ వ్యవస్థలో సాకారం అయినప్పటికీ సామాజిక, ఆర్థికవ్యవస్థ నేటికీ సాకారం కావడంలేదు. అంబేద్కర్ భారత రాజ్యాంగంలో ఓటు హక్కు ప్రవేశపెట్టి మన తలరాతను మార్చిన దేవుడు. ప్రజల సామాజిక, ఆర్థిక, అసమానతలు లక్ష్యంగా చేసుకొని నేడు రాజకీయ పార్టీల అభ్యర్థులు ఓటర్లకు ఎరవేస్తూ సామాన్య ప్రజానీకం ఓటుఅనే ఆయుధాన్ని చిధిమేస్తున్నారు. ధన ప్రవాహం ద్వారా గెలిచినఅభ్యర్థులు అవినీతివైపు వెళుతూ సామాన్య ప్రజానీకం గొంతుకు తాళంవేసి అంధకారంలోకి నెడుతున్నారు. ప్రపంచంలో ప్రజాస్వామ్య రాజ్యాంగ దేశాలు వేగవంతమైన అభివృద్ధివైపు ప్రయాణిస్తుంటే, గడిచిన 75 వసం తాలు స్వతంత్ర భారతదేశం నేటికీ ఆశించిన స్థాయిలో అభివృద్ధికి నోచుకోక, కులం, మతం, వర్గం అనే తారతమ్యాలతో కొట్టుమిట్టా డడం జరుగుతుంది. అదేవిధంగా ధనబలం, అధికార బలంతో పరిపాలనను హస్తగతం చేసుకొని చట్టసభల్లో వెళ్లి ప్రగతిశీల చట్టాలకు పాతరేసి భారత రాజ్యాంగాన్ని సంక్షోభంలోకి నెట్టడం జరుగుతుంది. ●

# ప్రాణాలు తీస్తున్న నకిలీ మందులు

పూసాల సత్యనారాయణ

అసలే జీవితం చిన్నది. నేటి ప్రజల జీవనశైలి మరింత చిన్నదిగా చేస్తుంది. అందులో సగటు మనిషిజీవితం దుర్భరం. రుగ్మతల వలయంలో చిక్కుకొని హాస్పిటల్ చుట్టూ అప్పుచేసి తిరుగుతూ ఉంటే 'రామాయణంలో పిడకల వేట' లాగా మందుల మాయాజాలం ఒక్కటి. నాసిరకం మందులతో అమాయక ప్రజల ప్రాణాలను బలి తీసుకుంటుంది. డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్‌లో హద్దుపద్దూ లేకుండాపోయింది. ముడుపులు చెల్లిస్తే చాలు అన్నీ మాఫ్. పనులు సవ్యంగా సాగిపోతాయి. అవినీతి అధికారులు ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నారు. మెడికల్ షాప్‌లు, బ్లడ్ బ్యాంకులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినా చర్యలు తీసుకునే నాథుడు లేడు. ప్రతివారం పర్యవేక్షణ, శాంపిల్స్ సేకరణ, రెన్యువల్ ఫార్మాసిస్టుల నియామకాలు డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు చూసుకోవలసిన బాధ్యత. 'నగరంలో 15వేలకుపైగా మందుల దుకాణాలు ఉండగా, 20 మంది అధికారులు మాత్రమే ఉన్నారు. ప్రతి వంద మందుల దుకాణాలకు ఒక డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఉండాలి. అంటే నగరంలో సుమారు 150 మంది అవసరం ఉంటుంది. దీంతో ఎక్కువ మందుల దుకాణాలు ఉండడంతో వారు ఆడిందే ఆట పాడిందే పాటగా తయారైంది. కొందరు అధికారులపై ఆరోపణలు దండిగా వచ్చిన విచారణ లేదు. చర్యలు అంతకన్నాలేవు. పైకం చెల్లిస్తే చాలు మెడికల్ దుకాణాలు బ్లడ్ బ్యాంకుల నిర్వహణపై క్లీన్ సర్టిఫికెట్లు ముమ్మరంగా ఇస్తున్నారు. మెడికల్ దుకాణాలు బ్లడ్ బ్యాంకులు మందుల తయారీ సంస్థల్లో ఎన్ని అవకతవకలు చేసుకుంటున్నా కొందరు అధికారులు తమకేమీ పట్టనట్లుగా మంది సొమ్ము మంగళహారతిలా వ్యవహరిస్తున్నారు. మెడికల్ దుకాణాల లైసెన్స్ పరిశీలించడం ఏ మేరకు మందుల నిల్వ ఉంటుంది? అన్నది పరిశీలించాలి. మందుల గడువు అమ్మకపు బిల్లు తదితర అంశాలు అధికారులు పరీక్షించాలి. కానీ గ్రేటర్ పరిధిలో నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా వీటిని నడిపిస్తున్నారు. ఉత్పత్తి సంస్థల్లో నాణ్యత ప్రమాణాలపై అధికారులు తనిఖీ చేయాలి. ఎప్పటికప్పుడు గుర్తింపు పొందిన లేబరేటరీల్లో వాటిని పరీక్షించాలి. ఫార్మాసిస్టులకు మందులను నిలువ చేయడంపై శిక్షణ కూడా ఇవ్వాలి. అలాగే మందులు విక్రయించాలి. కానీ నగరంలో 50 శాతం మందుల దుకాణాల్లో ఫార్మసిస్టులు



లేరని అధికార వర్గాలే బహిరంగంగా ప్రకటిస్తున్నారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా షెడ్యూల్ హెచ్ హెచ్‌వన్ మందులను అమ్మడానికి వీలులేదు. ఆ మేరకు రికార్డులు కూడా నిర్వహించాలి. మందులను షాపుల్లో ఉంచరాదు. డ్రగ్ కంపెనీల ప్రతినిధులు ఇచ్చే శాంపిల్ మందులు ప్రభుత్వ ఆస్పత్రుల్లో సరఫరా చేసే మందులను అమ్మకూడదు. ప్రజారోగ్యాన్ని భద్రతను గాలికి వదిలేస్తున్నారు. మామూలు అందితే చాలు శాంపిల్స్ సేకరణ ధర నియంత్రణ మనకెందుకులే అన్న ధోరణిలో కొందరు అధికారులున్నారు. గ్రేటర్ పరిధిలో సుమారు 15వేల మెడికల్ దుకాణాలు ఉన్నాయి. ఉన్నవాటిలో కొన్ని రెన్యువల్ చేయకుండా మరికొన్ని లైసెన్స్ లేకుండా నిర్వహిస్తున్నారు. నిజానికి ప్రతి ఐదేళ్లకొకసారి నిబంధనల ప్రకారం మందుల షాపులు లైసెన్సులను రెన్యువల్ చేసుకోవాలి. రెన్యువల్ కొరకు డిసిఎకు దరఖాస్తు సుకోవాలి. కొంత మంది రెన్యువల్ కొరకు దరఖాస్తు చేస్తున్నప్పటికీ వాటికి అనుమతులు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నట్లు తెలుస్తుంది. వాస్తవానికి డ్రగ్ అండ్ కాస్మొటిక్స్ యాక్ట్ 1940 ప్రకారం లైసెన్స్ రెన్యువల్ జరిగేంతవరకు షాపులను తెరువకూడదు. కానీ దరఖాస్తు చేసుకున్నప్పుడు బిసిఏ వారు ఇచ్చే అక్నాలెడ్జ్‌మెంట్ రిసిప్ట్‌పైనే దాదాపు మెడికల్ దుకాణాలు చెలామణి అవుతున్నాయి. నిజానికి ఫార్మాసిస్టులే మెడికల్ షాపులలో మందులను అమ్మాలి. కొన్ని మందుల షాపుల్లో కేవలం 10వ తరగతి ఇంటర్ చదివిన వారితోనే మందులను విక్రయింపచేస్తున్నారని ఆరోపణలు చాలానే ఉన్నాయి. పర్యవేక్షణకు వచ్చిన అధికారులు ఈ విషయం ఎంతమాత్రం పట్టించుకోవడం లేదని ఫిర్యాదులు వస్తూనే ఉన్నాయి. నాసిరకం మందుల వలన అమాయకమైన ప్రజల ప్రాణాలు పోతున్నాయని దినపత్రికల్లో చదువుతూనే ఉన్నాం. మరొకచోట అనుమతులు లేకుండానే రోగనిర్ధారణ కేంద్రాలు నిర్వహిస్తున్నారు. కనీస జాగ్రత్తలు పాటించకుండానే నమూనాలను సేకరిస్తున్నారు. అధిక శాతం లేబరేటరీల్లో పరీక్షించేది సాంకేతిక సహాయకులు మాత్రమే. రాష్ట్రంలో అడ్డగోలుగా వ్యవహరిస్తున్న సంబంధిత ఉన్నతాధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుఉంటున్నారు. పేషంట్స్ నుండి ఎక్కువ మొత్తంలో డబ్బు లాగాలనే ఉద్దేశ్యంతో వైద్యులు టెక్నీషియన్స్ కలిసి ఎక్కువ ప్రమాదాన్ని సూచించురిపోర్ట్స్ ఇవ్వడం చాలా దారుణమైన విషయమని సోషల్ మీడియాకోడైకూస్తుంది. రోగుల బాధ వర్ణనాతీతంగా తయారైంది. డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌లు వారివిద్యుక్త ధర్మాన్ని సక్రమంగా నిర్వహించాలి. ప్రభుత్వం 'కీలెరిగి వాత పెట్టాలి' అప్పుడే నకిలీ మందుల నుండి ప్రజానీకాన్ని రక్షించవచ్చు. ●

# ఉత్తర తెలంగాణ జననేత జగపతిరావు



ప్రొ॥ దేవీ ప్రసాద్ జువ్వాడి

ఉత్తర తెలంగాణ రాజకీయ తార రాలిపోయింది. కరీంనగర్ ముద్దుబిడ్డ కనుమరుగయ్యారు. గత శతాబ్దం చివరిమూడు దశాబ్దాల్లో ఉత్తర తెలంగాణప్రాంతంలో నిత్యం పోలీసులు, నక్సలైట్లతో యుద్ధ వాతావరణం నెలకొన్న సమయంలో జిల్లాల్లో 'డైనమిక్ లీడర్'గా పేరు పొందాడు వెలిచాల జగపతి రావు. మూడు దశాబ్దాలకు పైగా కరీంనగర్ రాజకీయాల్లో ఆణిముత్యంలా మెరిసిన అతనిది ఒక స్టయిల్ ఒక విలక్షణమైన శైలి. వారికి ఆ స్థాయి గౌరవం, వారి పనితీరును బట్టి వచ్చింది. కరీంనగర్ జిల్లా గుండి గ్రామంలో జన్మించిన వెలిచాల జగపతిరావు ఇంటి పేరు కన్నా ఊరు పేరుతోనే జిల్లాలో సుపరిచితుడు. తండ్రి కేశవరావు కవి పండితుడు. తండ్రి నుంచి వచ్చిన వారసత్వంగా కవిగానే కాకుండా జగపతిరావు రచయితగా, తెలంగాణ ఉద్యమకారుడిగా, రాజకీయ దురంధుడిగా తెలంగాణలో తనదైన ముద్ర వేశారు. అగ్రజుడు కొండలరావు సాహితీవేత్త, ప్రజ్ఞాశాలి. తెలుగు అకాడమీ డైరెక్టర్‌గా పనిచేశారు. కరీంనగర్‌లో స్కూల్ విద్య పూర్తి కాగానే హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ నుండి ఇంగ్లీషులో ఎం.ఏ పూర్తి చేశారు. మొదట్లో కలెక్టర్ కావాలనే కోరికతో యుపియస్సి పరీక్షలకు ప్రయత్నంచేసి తర్వాత కాంట్రాక్టు రంగంలో స్థిరపడ్డారు. చిన్న వయసులోనే స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొనడంతో ఆ ఉద్వేగం, ఆవేశం ఆయన పనితీరులో, వ్యవహారాల్లో, వ్యాపారాల్లో ప్రస్ఫుటంగా కనిపిస్తాయి. అదే వారి రాజకీయ జీవితానికి ప్రత్యేక భూమికను ఏర్పరచింది. ఓటమి, గెలుపునకు పునాది అంటారు. 1967లో రాజకీయాల్లో ప్రవేశించి కరీంనగర్ జిల్లా పరిషత్ చైర్మన్‌గా, కాంగ్రెస్ పార్లమెంటు అభ్యర్థిగా ఓడిపోయినప్పటికీ 1972లో జగిత్యాల నుండి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొందారు. 1975లో కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గం నుండి ఎమ్మెల్సీగా, 1989లో కరీంనగర్ నుండి స్వతంత్ర్య అభ్యర్థిగా గెలుపొందారు. కరీంనగర్ గడ్డ తన అడ్డాగా భావించి అక్కడి ప్రజల్లో తన మీద ఉన్న అభిమానం తన ఓటు బ్యాంకు అని గర్వపడేవారు. ముక్కుసూటిగా వ్యవహరిస్తూ తనను గెలిపించిన ప్రజల రుణం తీర్చుకునేందుకు ప్రత్యేక శ్రద్ధతో జిల్లాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. పట్టణంలో మంచి నీరు ఎద్దడికి శాశ్వత పరిష్కారం చూపి కరీంనగర్ అభివృద్ధికి బాటలు వేశారు. కరీంనగర్‌జిల్లా సహకార బ్యాంక్ చైర్మన్‌గా కూడా కొంతకాలం పనిచేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్‌గా రెండుసార్లు ఆయన అందించిన సేవలు వారి ప్రతిభకు తార్కాణంగా చెప్పవచ్చు. మార్క్‌ఫెడ్‌లో ఎంతో మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడంతోపాటు అనేక ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలలో వేలాది మందికి జీవనోపాధి కల్పించారు. ఆనాడు వారు దూరదృష్టితో రైతుల మార్కెటింగ్ సదుపాయం కోసంరాష్ట్ర వ్యాప్తంగా చేకూర్చిన



వెలిచాల జగపతిరావు

స్థిరాస్తులు తెలుగు రాష్ట్రాలలో పలుజిల్లాల్లో ఈరోజు వేలకోట్లకు అభివృద్ధి చెందాయి. పలు యూనివర్సిటీల్లో సెనెట్ మెంబర్‌గా పనిచేసి, అగ్రికల్చర్ యూనివర్సిటీలో బోర్డు సభ్యుడిగా కూడా వ్యవసాయాభివృద్ధిలో తన పాత్ర పోషించారు. చట్టసభల్లో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని గొంతెత్తి తెలుపుతూప్రత్యేక రాష్ట్ర పోరాటంలో ముందుండి చట్టసభల్లో తెలంగాణఅఖిల పార్టీల ఫోరంను ఏర్పరచి కన్వీనర్‌గా ప్రభుత్వ పక్షపాతాన్ని వివక్ష తను ఎత్తిచూపారు. అంతేకాకుండా వారు దశాబ్దాలుగా విద్య, వైద్యం, విద్యుత్, నీరు, నిధులు, ఉద్యోగాలపై తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని, వివక్షతను చూపుతూ వివిధపత్రికలలో రాసిన వ్యాసాలు, సమర్పించిన పత్రాలు, చేసిన ఉప న్యాసాలు తెలంగాణ ఉద్యమ భావజాల వ్యాప్తికి, రాష్ట్ర విభజనకు తోడ్పడ్డాయి. తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాల్లో పాలుపంచు కున్న జగపతిరావు ప్రాంత అభివృద్ధికాంక్షపరులో ముందుండేవారు. మలిదశ ఉద్యమసమయంలో వారి ఇంట్లో ప్రతిరోజూ గంటలపాటు పత్రికా విలేఖరులతో, మేధావులతో చర్చలుజరుగుతుండేవి. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తరువాత కూడా రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడే అనేక అంశాలపై సూచ నలిస్తూ వ్యాసాలు రాయడమే కాకుండా పాలనలో తప్పులను కూడా నిర్మోహమాటంగా వ్యక్తపరిచేవారు. వారు కొంతకాలంపాటు కాంగ్రెస్ లెజిస్లేటివ్ ఫోరం కన్వీనర్‌గా, ఎపిసిసి ప్రధాన కార్యదర్శిగా కూడా పనిచేశారు. పదవి ఏదైనా బాధ్యతగా నిర్వర్తించి నలుగురికి సహాయపడటం అతని నైజం. ఆయనకు పదవులపై వ్యామోహం అంతగా లేదు. రాజకీయాలలో సంచలనాలు సృష్టించినా రాజకీయవాదిగా వారి ప్రయాణం ఎందరికో ఆదర్శం. ఎన్టీఆర్ 1983లో తెలుగుదేశం పార్టీలో చేరమని ఆహ్వానించి మొత్తంజిల్లాల్లో తనకు ఇష్టమున్న వారినే ఎమ్మెల్యేగా నిలబెట్టుకోమని పూర్తి స్వేచ్ఛఇచ్చినా, నమ్మిన సిద్ధాంతాల కొరకువచ్చిన అవకాశాలను తిరస్కరించారు. మొదట్లో జువ్వాడి చొక్కారావు అనుచరుడిగా గుర్తింపు తెచ్చుకున్నా తదనంతరం ఎన్నోవిషయాల్లో వారిని తీవ్రంగా ఎదురించిన సందర్భాలున్నాయి. తలుచుకున్నది చేసి తీరే మొండితనం, ఫలితం ఎలాంటిదైనా బాధ్యతవహించడం ఆయనలోని అరుదైన లక్షణాలు. ప్రత్యర్థి ఎంత బలవంతుడైనా లెక్కచేయక ఎదురించడం జగపతిరావుకే సాధ్యం. సుదీర్ఘ ప్రస్థానంలో తను నమ్మిన విలువలతో, తనదైన నిబద్ధతతో రాజకీయ రంగంలో విశిష్టంగా ఇమడలేక రాష్ట్రమంత్రివర్గంలో అవకాశం రానప్పటికీ అతనిది ముఖ్యమంత్రి స్థాయి అని జలగం వెంగళరావు అనేవారట. మాజీప్రధాని పివిగారికి కూడా జగపతిరావు సామర్థ్యం మీద గొప్ప నమ్మకం ఉండేది. జగపతిరావు విద్యా వంతుడు, మేధావి. వారు రచించిన పుస్తకాలు, వెలువరించిన కవితా సంకలనాలు వారి ప్రతిభాపాటవాలకు నిదర్శనాలు. ఎన్నో పుస్తకాలు చదివి వివిధఅంశాలపై పట్టుసాధించి అవసరం వచ్చినప్పుడు సందర్భానుసారంగా ఆ పుస్తకాల్లోని అంశాలను ప్రస్తావించి ఆకట్టుకోవడం ఆయన ప్రత్యేకత. అందుకే రాజకీయ సహచరులు ఆయనను వాకింగ్ ఎన్‌సైక్లోపీడియా అనేవారు. అతిథ్యంలో వారిది అందెవేసిన పేరు. ఇంటికివచ్చి అతిథులకు వివిధరకాల వంటలను కొసరికొసరి వడ్డిస్తూ తృప్తిపడేవారు. ఇంకా ఎన్నికలలో గెలిచేసత్తా ఉన్నా ప్రజాబలంఉన్నా స్వచ్ఛందంగా ఎన్నికల రాజకీయాల నుండి విరమించుకుని తనదైన రీతిలో విశ్రాంత జీవితాన్ని గడిపారు. కరీంనగర్‌లో తన ఇంటిలో రకరకాల మొక్క లను పెంచి బొటానిక్‌గార్డెన్‌గా తీర్చిదిద్ది ఆహ్లాదంగా గడుపుతుండే వారు. తన భార్య సరళాదేవి మరణానంతరం ఎక్కువసమయం కరీంనగర్‌లో గడిపారు. జగపతిరావు గారికి అపరిచితులు, సుపరిచితులు అందరూ ఆత్మీయులే. అదే వారిని ఎందరో అభిమానం చేలాచేసింది. అన్నివర్గాల మన్ననలు పొందిన జగపతిరావు మరణం ప్రజలకు, బంధువులకు, స్నేహితులకు తీరనిలోటు. వారు మరణించినా అందరి హృదయాల్లో చిరంజీవిలై ఉంటారు. వారి జీవితం, వారితో అనుభవాలు సమాజం మీద ఉత్తరాన వీచిన ఒక పరిమళమైన గాలిలా అనిపిస్తుంది. ●

# ప్రజావాక్కు



## జీవన విధానం మార్చుకోవాలి

అందివచ్చిన విలాసాలను విచ్చలవిడిగా వాడుతున్నాం. ముఖ్యంగా పట్టణాల్లో ఇటువంటి ధోరణి ఎక్కువగా కనిపిస్తోంది. ఎసిలు, కాస్మోటిక్స్, స్ప్రేల నుంచి ప్లాస్టిక్ వరకు ప్రతి వస్తువును పరిమితికి మించి వినియోగిస్తున్నాం. ఇదే ఓజోన్ పొరకు ప్రమాదం వాటిల్లే పరిస్థితి తీసుకువస్తోంది. సిఎఫ్‌సి తగ్గాలంటే తొలుత ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలి. అవసరం మేరకు స్ప్రేలు వాడాలి. ఎసిల వాడకం తగ్గించాలి. పాలిథిన్ వినియోగం తగ్గించాలి. బజారుకు వెళ్లేవారంతా గుడ్డ సంచులు తీసుకుని వెళ్లాలి. మానవ జీవనవిధానంమార్చుకోవాలి. ఓజోన్ పొరకుహాని కలిగించే వస్తువుల వాడకంపై ప్రజల్లో చైతన్యం రావాలి. భారతదేశంలో ఓజోన్ ప్రభావం పడిందనే నివేదికలు లేవుగానీ భవిష్యత్తును పరిగణనలోకి తీసుకుని జాగ్రత్తపడాలి.

-పిన్నింటి బాలాజీరావు, హన్మకొండ

## రెండేళ్లయినా మారని ధరణి

కేవలం పదినిమిషాల్లో క్రయవిక్రయాలు పూర్తి చేయాలన్న లక్ష్యంతో ప్రారంభించిన ధరణి పోర్టల్ రెండేళ్లు పూర్తి చేసుకున్నప్పటికీ ఆచరణలో మాత్రం అనుకున్న రీతిలో విజయవంతం కాలేకపోయింది. రోజురోజుకీ తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరిగే రైతులతోపాటు, అధికారుల్లో కూడా అవినీతి తారాస్థాయికి చేరుకుంది. ధరణి ఎప్పుడు పనిచేస్తుంది. ఏమాడ్యూల్ పనిచేయడం లేదో అన్న కనీస సమాచారం కలెక్టర్లవద్ద కూడా ఉండటంలేదు. భూముల్ని ప్రభుత్వం ఎన్నిసార్లు సర్వేలు, రీసర్వేలు చేసినా కూడా లోపాలు మాత్రం సరికావడం లేదు. డిజిటల్ సర్వే పేరిట ప్రభుత్వం ప్రకటనలకుమాత్రమే పరిమితమయింది. రెండేళ్ల పూర్తయినా కూడారైతులకు కనీస సేవలు అందించలేని ధరణి పోర్టల్‌ను ప్రభుత్వం వెంటనే రద్దు చేసి మునుపటి రీతిలోనే సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లోనే రిజిస్ట్రేషన్లు కొనసాగించడమే ఉత్తమం అనిపిస్తోంది.

-పసునూరి శ్రీనివాస్, మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

## కార్యాలయం తరలింపు పట్టదా?

రాష్ట్ర సచివాలయాన్ని చట్ట విరుద్ధంగా విశాఖకు తరలించాలని తహతహలాడుతున్న రాష్ట్ర పాలకులకు హైదరాబాద్‌లో కొనసాగుతున్న విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ కార్యాలయాన్ని రాష్ట్రానికి తరలించాలన్న స్పృహ లేకపోవడం పాలకుల చిత్తశుద్ధికి అద్దం పడుతున్నది. ఏవో కొన్ని కార్యాలయాలను తరలించి అదే అభివృద్ధి వికేంద్రీకరణ అని చెప్పుకుంటున్న పాలకుల నిర్లక్ష్యాన్ని ఎలా అర్థం చేసుకోవాలి?

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## రైతుల ఉసురు తగులుతుంది!

అమరావతి రైతులపై మంత్రులు, మాజీ మంత్రులు, ఇతర వైకాపా నేతలు నోరు పారేసుకోవడం పరమ దుర్మార్గం. ఆస్తుల కోసమే అమరావతి రైతుల ఆరాటం అని మాజీ మంత్రి కొడాలి నాని వ్యాఖ్యానించడం సరికాదు. వారు ఇచ్చిన భూములు తాతలు, ముత్తాతలు ఎండకు ఎండి, వానకు తడిచి కష్టించి పండించి కుటుంబాలను పోషించుకున్న భూములు. అవి ఇదుపులపాయ కబ్జా భూములుకాదు. వారితో ప్రభుత్వం ఒప్పందం చేసుకున్నప్పుడు వైకాపా అభ్యంతరం చెప్పలేదు. ఇప్పుడు వారితో ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం షరతులను అమలు చేయాలని న్యాయస్థానం చెప్పినాకోర్టు ఉల్లంఘనకు పాల్పడింది ప్రభుత్వం. ఇక్కడ దుర్మార్గులుఎవరు?రైతులా? ప్రభుత్వమా? రాష్ట్ర రైతాంగంమొత్తం ప్రభుత్వంవైఖరిని నిరసిస్తున్నది. రాష్ట్ర రైతుల ఉసురు పాలకులకు తప్పక తగులుతుంది.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## అటెండెన్స్ యాప్ నవీకరణ చేయాలి

ఎపిలో పాఠశాల విద్యాశాఖ ఉపాధ్యాయులకు ముఖ ఆధారిత హాజరును తప్పనిసరి చేసింది. ఇందుకొరకు స్కూల్ అటెండెన్స్ యాప్ తీసుకువచ్చింది. ఉపాధ్యాయులు ప్రతిరోజు ఉదయం9గంటల లోపు, సాయంత్రం పాఠశాలసమయం ముగిసిన తర్వాత ఈ ఫేషియల్ హాజరు యాప్ ద్వారా వేయాల్సి ఉంది. ఉపాధ్యాయులు ఏదేని కారణం చేత పాఠశాలకు సెలవు పెట్టాలన్నా యాప్‌లో సెలవు నమోదు చేసి అనుమతి తీసుకోవాలి. ఇందుకొరకు వివిధరకాల సెలవులను యాప్‌లో పొందుపరిచారు. అయితే సమైక్యాంధ్ర ఉద్యమంలో పాల్గొన్న ఉపాధ్యాయులకు 17రోజులు, కరోనాలాక్‌డౌన్ సమయంలో నాడు-నేడు పనులు నిర్వహించిన ఉపాధ్యాయులకు 15 రోజులు ప్రత్యేక సెలవులు మంజూరు చేసి ఉన్నారు. అటెండెన్స్ యాప్‌లో ఈ సెలవులను కూడా చేర్చి నవీకరణ చేయాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## నాయకులు భాషను మార్చుకోవాలి

ప్రస్తుతం కొంత మంది అధికార పార్టీ నాయకులు వాడుతున్న భాష చాలాదారుణంగా ఉంటుంది. ప్రతిపక్ష నాయకుల వ్యక్తిగతవిషయాలు, కుటుంబవ్యవహారాలను కూడా రాజకీయాలతో ముడిపెట్టి మాట్లాడడం అత్యంత అసహ్యకరం. ఏదైనా విధివిధానాలు మీద మాట్లాడుకోవాలి గానీ, ఈ విధమైన బూతులు మాట్లాడుకోవడం వల్ల నాయకులు ప్రజల్లో మరింత పలుచన అయ్యే అవకాశం ఉంది. కొంత మంది నాయకులు నోటికి అయితే అడ్డు, అదుపు ఉండడం లేదు.

-భావన నరేష్‌చంద్ర, కోనసీమ జిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# వర్సిటీ ఛాన్సలర్ నుంచి గవర్నర్‌కు విముక్తి?


## కేరళ సర్కార్ కొత్త యోచన



**తిరువనంతపురం, అక్టోబరు 27:** రాష్ట్రంలోని యూనివర్సిటీలకు ఛాన్సలర్‌గా గవర్నర్‌నియామకాన్ని రద్దుచేసేందుకు అవసరమైన న్యాయపరమైన అంశాలన్నింటినీ ఇపుడు కేరళలోని పినరయి విజయన్ సర్కారు కసరత్తులుచేస్తోంది. పశ్చిమబెంగాల్ ప్రభుత్వం గత జూన్‌లోనే ముఖ్యమంత్రిని రాష్ట్రంలోని అన్ని వర్సిటీలకు ఛాన్సలర్‌గా నియమించే బిల్లుపై ఇపుడు అధ్యయనంచేస్తోంది. కేరళలో గవర్నర్ మహ్మాద్ ఆరిఫ్‌ఖాన్, పినరయి విజయన్ సర్కారుమధ్య రేగిన చిచ్చు రానురాను పతాక స్థాయికి చేరుతోంది. ఆరిఫ్‌మహ్మాద్‌ఖాన్ రాష్ట్రంలోని 11 వర్సిటీలవైస్‌ఛాన్సలర్‌లకు లేఖలురాస్తూ వారి నియామకాలను ఎందుకు పున:పరిశీలన చేయరాదో వివరించాలనికోరారు. ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను పరిగణనలోనికి తీసుకుని డా.ఎంఎస్ రాజశ్రీని ఎపిజె అబ్దుల్‌కలామ్ టెక్నలాజికల్ వర్సిటీకి విసిగా చేసిన నియామకాన్ని ఉదహరించారు. గవర్నర్ చర్యలకు ఆగ్రహం వహిస్తున్న పినరయిసర్కారు రాష్ట్రంలోని అన్ని వర్సిటీలకు ముఖ్యమంత్రిని ఛాన్సలర్‌గా నియమించేవిధంగా ఆర్డినెన్స్‌ను తీసుకువచ్చేందుకు కృషిచేస్తోంది. అంతేకాకుండా న్యాయశాఖ ఇతర వివిధ రంగాల నిపుణులతో ఇందుకు సంబంధించి చర్చలు జరుపుతున్నది. దీనిపై బెంగాల్‌లోని ముఖ్య మంత్రి మమతా బెనర్జీ ప్రభుత్వం తెచ్చిన బిల్లును కూడా పరిశీలిస్తోంది. తమిళనాడు, మహారాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఇదే బాటలో వెళుతున్నాయి. ఆమ్ ఆద్మీ ప్రభుత్వం పంజాబ్‌లో కూడా ఇలాంటి బిల్లునే తెచ్చి గవర్నర్‌ను ఛాన్సలర్‌గా ఉంచాలన్న బిల్లును మారుస్తోంది. ఇందుకు సంబంధించి కేరళలోని న్యాయశాఖ ఎంఎంపుంచీ కమిషన్ రూపొందించిన కేంద్ర రాష్ట్ర సంబంధాల సిఫారసులను కూడా పరిశీలిస్తోంది. రాష్ట్రాల్లో గవర్నర్లు ఎంతమాత్రం ప్రభుత్వాలకు భారం కాకూడదని, అధికారాలు, హోదాతో ప్రభుత్వానికి సమస్యలు తీసుకురాకూడదని సూచించింది. కేరళ రాష్ట్ర వర్సిటీ లా రిఫామ్స్ కమిషన్ తన నివేదికను గత జూన్‌లోనే అందచేసింది. గవర్నర్‌ను ఎక్స్ ఆఫీషియో ఛాన్సలర్‌గా కొనసాగించవచ్చని నివే దికలో సూచించింది. అయితే ఇదేమీ తప్పనిసరిగా పాటించాల్సి న అవసరం లేదని కూడా సూచించింది. దీనిపైనే ఇపుడు పినరయి సర్కారు కసరత్తులుచేసి గవర్నర్‌ను ఛాన్సలర్‌గా మార్చి ముఖ్యమంత్రికి ఆబాధ్యతలు అప్పగించేందుకు యోచిస్తోంది.

## యుపి మంత్రి గులాబ్‌దేవి రాజీనామాకు డిమాండ్

**సంభాల్, అక్టోబరు 27:** సమాజ్‌వాదిపార్టీ ఎంపి షఫీక్ ఉర్ రెహమాన్ బార్క్ యుపి మాధ్యమిక విద్యాశాఖమంత్రి గులాబ్‌దేవి వెంటనే రాజీనామాచేయాలని డిమాండ్‌చేసారు. మంత్రి తన వ్యాఖ్యల్లో ప్రధానిమోడీని ఆదేవుడిప్రతి రూపంగా పోల్చడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసారు. తనకు రాజకీయంగా పదోన్నతికోసమే ఆమె ఈ వ్యాఖ్యలుచేసారని బార్క్ ఆరోపించారు. చందౌసి నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అయిన గులాబ్‌దేవి బుధవారం మాట్లాడుతూ ప్రధానిమోడీ ఆ దేవుడి ప్రతిరూపమని, ఆయన కోరుకున్నంతకాలం ఆ పదవిలో కొనసాగుతారని వ్యాఖ్యానించారు. మోడీజి ఒక అవతారపురుషుడని, ఆయనకు అత్యంత విశేషమైన ప్రతిభ ఉందని ఎవ్వరూ ఆయనకు పోటీ రారని, ఆయన కోరుకుంటే జీవితాంతం ఆయన ప్రధానిగా కొనసాగుతారని వ్యాఖ్యలుచేసారు. ఈ వ్యాఖ్యలపై స్పందించిన సంభల్ ఎంపి బార్క్ వెంటనే మంత్రి రాజీనామాచేయాలని డిమాండ్‌చేసారు. రాజీనామాచేసి ప్రధానమంత్రిని ఆరాధించుకోవచ్చని చెప్పారు. ఆమె హోదాను పెంచుకునేందుకు మాత్రమే ఇలాంటి వ్యాఖ్యలు ఉపకరిస్తాయన్నారు. బార్క్ పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలోనికే చందౌసి అసెంబ్లీ నియోజకవర్గం వస్తుంది. అలాగే ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కరెన్సీనోట్లపై లక్ష్మీదేవి, గణేశ చిత్రాలను ముద్రించాలన్న సూచనను కూడా తప్పుబట్టారు. దేవుళ్ల ఫోటోలను కరెన్సీనోట్లపై ప్రచురించడం కేవలం రాజకీయాలేనని అన్నారు. ఒక అవతారపురుషుండు రాజకీయాల్లోకి వచ్చి ఏంచేస్తారని ఆయన ప్రశ్నించారు. కేజ్రీవాల్‌ముందురోజు తన ప్రసంగాల్లో కరెన్సీనోట్లపై లక్ష్మీదేవి, గణేశునిచిత్రాలు ముద్రిస్తే ఆర్థిక పరంగా దేశం ఎంతో ప్రగతిపథంలోకి వెళుతుందని ప్రధానికి సూచించిన సంగతి తెలిసిందే.



## కేదార్‌నాథ్ మందిరానికి 230 కిలోల బంగారు తాపడం

**కేదార్‌నాథ్, అక్టోబరు 27:** కేదార్‌నాథ్ ఆలయం మొత్తం బంగారు తాపడాలతో నిండిపోతోంది. 11వ జ్యోతిర్లింగ ఆలయం గోడలు మొత్తం ఇపుడు బంగారం పూతపూసిన ప్లేట్లతో నిర్మితమవుతున్నాయి. ఇందుకోసం పురావస్తుశాఖ అధికారులు ఇద్దరు ఐఐటి రూర్కీ ఇంజనీర్ల బృందంతో కలిసి ఈ గోడలకు బంగారుతాపడం పనులను పర్యవేక్షిస్తున్నారు. వీటికోసం నిర్మించిన పసిడి షీట్లను ఢిల్లీనుంచి ప్రత్యేక వాహనంలో ఇప్పటికే రప్పించారు. గోడలతోపాటు ఆలయ జలేరి అంటే శివలింగానికి వెళ్లే చిన్న కారిడార్,సీలింగ్ మొత్తం పూత పూసేందుకు 550 లేయర్ల బంగారు షీట్లను తీసుకువచ్చారు. 230 కిలోల విలువైన బంగారుషీల్డులు అమర్చేందుకు ప్రారంభించిన తొలిదశ పనులు బుధవారంతో పూర్తి అయ్యాయి. ఈపనులన్నింటినీ బదరికేదార్ టెంపుల్‌కమిటీ అధికారుల సమక్షంలోనే జరిగాయి. కేంద్ర ప్రభుత్వం తరపున ఆరుగురుసభ్యులున్న బృందం ఎఎస్ఐ అదనపు డైరెక్టర్ జనరల్ జాన్విజ్‌శర్మ దేవాలయ ఆవరణను సమగ్రపరిశీలనచేసారని కమిటీ ఛైర్మన్ అజయేంద్ర అజయ్ వెల్లడించారు. ఒక లేయర్ బంగారు షీట్‌ను అమర్చే పనులు నిపుణుల నివేదిక తర్వాత పూర్తిచేస్తారన్నారు. కేంద్ర భవన పరిశోధక సంస్థ, పురావస్తుశాఖ నిపుణులు ఈ పవిత్ర మందిరాన్ని సమగ్రపరిశీలనచేసారని ఆలయ కమిటీఛైర్మన్ తెలిపారు. 19 మంది కార్మికులతో నిపుణుల సమక్షంలో మూడురోజులపాటు పనులుచేసారు. శీతాకాలంలో ఈ మందిరం మూసివేతకు ముందే ఈపనులు పూర్తిచేసినట్లు తెలిపారు. మహారాష్ట్రకు చెందిన ఒక దాత ఈ బంగారుషీట్లను దానం చేసారు. బంగారు తాపడానికి ముందు వెండి షీట్లు అమర్చారు. ఇపుడు వాటన్నింటినీ నిర్మూలించి దేవాలయ గోదాములో భద్రపరిచారు. ముందుగా రాగి షీట్లను ఏర్పాటుచేసి బంగారుషీట్ల అంచనాలను తీసుకున్నారు. మొత్తం 550 బంగారు షీట్లను దేవాలయ గోడలకు అమర్చారు. చివరిగా రాగి షీట్లను కూడా తొలగించి వాటిని కూడా మహారాష్ట్రకు తరలించారు. వారం క్రితమే బంగారుషీట్లను ఢిల్లీనుంచి తీసుకువచ్చారు. కేదార్‌నాథ్ మందిరాలను గురువారం ఉదయం 8.30 గంటలనుంచే మూసివేసారు. కకేదార్‌నాథ్ దేవుని పంచముః డోలీని ఉఃమఠ్‌లోని శ్రీ ఓంకారేశ్వర్ దేవాలయానికి తరలిస్తారు. ఎనిమిదవ శతాబ్దంలో ఆదిశంకరాచార్య ఈ దేవాలయాన్ని నిర్మించారని ప్రముఖులు చెపుతుంటారు. పాండవులు ప్రతిష్ఠించిన శివ మందిరం స్థానంలోనే శంకరాచార్య ఈ దేవాలయం నిర్మించారనిచెపుతారు. దేవాలయం సమీపంలోనే ఉన్న ఆదిశంకరాచార్య సమాధి ప్రాంతం కూడా కొండచరియలు విరిగిపడి దెబ్బతిన్నది. తర్వాత ఆ సమాధిని కూడా పునరుద్ధరించారు.

# భారత్‌పై పాకిస్థాన్ భారీ కుట్ర

## నివేదికలో షాకింగ్ విషయాలు

**ఇస్లామాబాద్, అక్టోబరు 27:** పాకిస్థాన్ తన వక్రబుద్ధిని మార్చుకోవడం లేదు. భారత్‌పై కుట్ర పన్నేందుకు ఎప్పుడూ ఏదో ఒక పంథాతో తెరపైకి వస్తూనే ఉంది. ఈ క్రమంలో భారత్ ధీటుగా సమాధానం ఇస్తున్నా, దాయాది దేశం ప్రవర్తనలో మాత్రం మార్పు రావడం లేదు. నిత్యం కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే ఉంది. అయితే ఈ చర్యలు ఆ దేశానికి చేటు కలిగిస్తున్నాయి. తాజాగా పాకిస్థాన్ టర్కీ దేశంలో చేతులు కలిపి భారత్, అమెరికా దేశాలపై చేసని కుట్ర వెలుగులోకి వచ్చింది.



దీనికి టర్కీ సహాయం చేసినట్లు నివేదికలో వెల్లడైంది. దీనికోసం పాకిస్థాన్, టర్కీ మధ్య ద్వైపాక్షిక ఒప్పందం కూడా కుదిరినట్లు వెల్లడించింది. ఇండియా, అమెరికా దేశాలపై దాడుల కోసం సైబర్ ఆర్మీని ఏర్పాటు చేసిందని తెలిపింది. పాకిస్థాన్ చేసిన కుట్రకు టర్కీ రహస్యంగా సాయం చేసిందని పేర్కొంది. ఆ దేశాలపై సైబర్ దాడులకు పాల్పడేందుకు ఉద్దేశించిన ఒప్పందం 2018లోనే కుదిరిందని నోర్డిక్ మానిటర్ నివేదికలో తెలిపింది. అలాగే ఆగ్నేయాసియా దేశాల్లోని ముస్లిములను ప్రభావితం చేసేందుకు ఈ ఆర్మీని వినియోగించుకోవాలని భారీ ఆపరేషన్ చేపట్టినట్లు తెలిపింది. ఈ ప్రణాళికను పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ ఆమోదించారని పేర్కొంది. ఇమ్రాన్ ఖాన్ ప్రభుత్వంలో ఉన్న క్రమంలో టర్కీ అంతర్గత వ్యవహారాల మంత్రి సులేమాన్ సోయ్లు 2018తో భేటీ అయ్యారని తెలిపింది. ఇమ్రాన్ ఖాన్‌తో భేటీ సందర్భంగా భారత్, అమెరికాను ఎదుర్కోవడానికి సైబర్ ఆర్మీ ఏర్పాటుకు ఒప్పందం కుదిరిందని తెలిపింది. పాకిస్థాన్‌ను 2018 డిసెంబర్ 17న సందర్శించిన టర్కీ అంతర్గత మంత్రి సులేమాన్ సోయ్లు అప్పటి అంతర్గత వ్యవహారాల మంత్రి షెహ్రాయర్ ఖాన్ ఆఫ్రిది మధ్య జరిగిన చర్చల్లో సైబర్ ఆర్మీని ఏర్పాటు చేయాలే ప్రతిపాదన మొదటిసారిగా చర్చకు వచ్చినట్లు తెలిపింది. దీనికి ఇమ్రాన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని పేర్కొంది. అయితే ఈ రెండు దేశాల మధ్య జరిగిన సమావేశాలను రహస్యంగా ఉంచారని, చివరకు ఇస్లామాబాద్‌లోని ఉన్నతస్థాయి అధికారుల్లో చాలామందికి తెలియదని నోర్డిక్ మానిటర్ తెలిపింది. తమ దేశాధ్యక్షుడు రిసెప్ తెయ్యిప్ ఎర్డోగాన్ తరపున టర్కీ మంత్రి సులేమాన్ సైబర్ స్పేస్‌లో బాట్ ఆర్మీని నిర్వహించాడని, ముఖ్యంగా ఇండియా, అమెరికా దేశాలను టార్గెట్ చేశాడని పేర్కొంది. సులేమాన్ మంత్రిగా బాధ్యతలు చేపట్టక ముందు ఎర్డోగాన్ నేతృత్వంలోని పాలక పార్టీని విమర్శించే పలువురు ప్రముఖ సామాజిక, రాజకీయ నేతలను అవమానపరచేందుకు ఏకంగా ఆరు వేల మందితో ఓ ట్విట్టర్ టీమ్‌నే ఏర్పాటు చేసినట్లు పేర్కొంది. 6వేల ట్రోల్ ఆర్మీ చేతిలో ప్రత్యర్థుల ఇ-మెయిల్స్, సోషల్ మీడియా ఖాతాలు, సెల్‌ఫోన్ డేటా ఉండేదని, వారిని బ్లాక్ మెయిల్ చేసేందుకు వీటిని వినియోగించుకునేవాడని పేర్కొంది.

## ప్రపంచదేశాల్లో 63.43కోట్లకు పెరిగిన కరోనా కేసులు

## 65.88 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, అక్టోబరు 27:** ప్రపంచదేశాల్లో కరోనా చాపకిందనీరులా వ్యాపిస్తోంది. గురువారం నాటిక ఇప్రపంచ వ్యాప్తంగా మొత్తం 63.43 కోట్లమందికి కరోనాసోకి వారిలో 65.88 లక్షలమంది చనిపోయారు. మరో 36,266 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 61.33 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.44 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.39 కోట్లమందికి కరోనాసోకి 19.39 లక్షలమందిచనిపోయారు. మరో 7777 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 22.63 కోట్లకుపైగా నమోదుకాగా మరో 56.14 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.76 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.50 లక్షలమంది చనిపోయారు. మరో 7850 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 11.30కోట్లవరకూ ఉన్నాయి. మరో 30.33 లక్షలమంది ఇప్పటికీ కరోనాతో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.32 కోట్లమందికి కరోనాసోకి వారిలో 14.86 లక్షలమంది చనిపోయారు. మరో 9497 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 18.69 కోట్లకుపైగా నమోదుకాగా మరో 48.05 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.44 కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.32 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 6.27 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,16,043 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా కరోనా కేసులుపెరిగాయి. వాటిలో 2,57,795 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,08,411 మంది ఇప్పటికీమృత్యువుతో పోరాడుతున్నట్లు తేలింది. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.25 కోట్లమందికి కరోనాసోకి వారిలో 21,492 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 1.23కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,18,291 మంది ఇప్పటికీ విషమపరిస్థితుల్లో కొనసాగుతున్నట్లు తేలింది.

# ఆస్ట్రాజెనెకా వ్యాక్సిన్‌కు 30శాతం ముప్పు



## అధ్యయనంలో తేలిన కీలక అంశాలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 27:** ఆస్ట్రాజెనెకా కొవిడ్ వ్యాక్సిన్ వినియోగంవల్ల 30శాతం తీవ్రస్థాయి రక్తం గడ్డకట్టే లక్షణాలు ఎదురవుతాయని ఫైజర్ వ్యాక్సిన్‌కంటే ఆస్ట్రాజెనెకాకే ఎక్కువ అవకాశాలున్నాయని అధ్యయనంలో తేలింది. అనేక దేశాలు ఇప్పటికే వారి వ్యాక్సిన్ సలహాలను మార్చుకున్నాయి. కొన్ని కేసుల్లో థ్రాంబోసిస్, థ్రోమ్ బోసైటోపేనియా సింద్రోమ్(టిటిఎస్) కూడా వచ్చే అవకాశాలున్నాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఆస్ట్రాజెనెకా, జాన్సన్ అండ్ జన్సన్ వ్యాక్సిన్‌లలో ఈప్రభావం ఎక్కువ ఉంటుందని కూడా తేలింది. ఈ టిటిఎస్ వల్ల ప్రాణాలకు ముప్పు కలిగించే రక్తం గడ్డకట్టే గుణాలను కలిగి ఉంటుందని, తక్కువస్థాయి రక్తం ప్లేట్లెట్లు,రక్తంలో చిన్న లేదా సూక్ష్మస్థాయి ప్రమాదకర రేణువులు వల్ల కొంతప్రమాదం ఉంటుందని తేల్చింది. బిఎంజె జర్నల్‌లో కొత్త అధ్యయన నివేదికను పొందుపరిచారు. ఫ్రాన్స్, జర్మనీ, నెదర్లాండ్స్, స్పెయిన్; యునైటెడ్ కింగ్‌డమ్, అమెరికాల్లో సుమారు పది మిలియన్ల వయోజనుల ఆరోగ్య గణాంకాలపై విశ్లేషణ లోతుగా నిర్వహించారు. 2020 నుంచి 2021 మధ్యస్థంలో కనీసం ఒక్క వ్యాక్సిన్‌డోసును అయినా వీరంతా తీసు కున్న వారే. జర్మన, యుకెల్లో 1.3 మిలియన్ జనాభాతో ఈ సమస్యలు మ్యాచ్ అయ్యాయి. మరో 2.1 మిలియన్ జనాభా ఫైజర్‌డోసును తీసుకున్నట్లు తేలింది. మొత్తం 862 థ్రోంబో సైటోపేనియా లక్షణాలు కనిపించాయి. ఆస్ట్రాజెనెకా వ్యాక్సిన్ తీసుకున్న 28 రోజులకు వెలుగులోకి వచ్చాయి. అదే ఫైజర్ వ్యాక్సిన్‌కు 520 మందిలో ఈ లక్షణాలు వెలుగులోకి వచ్చాయి. దీన్నిబట్టిచూస్తే ఫైజర్ వ్యాక్సిన్‌కంటే ఆస్ట్రాజెనెకా వ్యాక్సిన్‌కు రక్తం గడ్డకట్టే ముప్పు 30శాతం ఎక్కువ ఉందని పరిశోధనల్లో తేల్చారు. అయితే ఈ లక్షణాలు అత్యంత అరుదుగా కనిపించాయి. జర్మనీ, యుకెల్లో వేసిన వ్యాక్సినేషన్ డోసుల్లో కేవలం 0.04శాతం మాత్రమే ఈ లక్షణాలున్నట్లు గుర్తించి నట్లు నిపుణులు చెపుతున్నారు. ఎక్కువ కంపెనీలు వయోవృద్ధులకు ఈ అడనోవైరస్ కొవిడ్ వ్యాక్సిన్‌లను ఇవ్వడంలేదు. యూరోపియన్ దేశాల్లో ఎంఆర్ఎన్ఎ వ్యాక్సిన్‌లు మాత్రమే ఇస్తున్నారు. ఆస్ట్రాజెనెకా వ్యాక్సిన్‌ను ఎప్పుడూ యుఎస్‌లో ధృవీకరించలేదు. అలాగే జాన్‌స్సెన్ వ్యాక్సిన్ కూడా పరిమితంగానే వినియోగించాలని ఆదేశించింది. ఇపుడు ఆస్ట్రాజెనెకా, జాన్సన్ అండ్ జాన్సన్ వ్యాక్సిన్లు ప్రపంచ ఆరోగ్యసంస్థ ఆధ్వర్యంలోని కోవాక్స్ గ్లోబల్ వ్యాక్సిన్ పంపిణీ పథకంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. అల్పాదాయ దేశాలకు ఈ కంపెనీలు కోవాక్స్‌ద్వారా వ్యాక్సిన్‌ను అందిస్తున్నాయి.

## ఎన్నికల గుజరాత్‌లో 900 మంది అధికారుల బదలీ

## కేంద్ర ఎన్నికల సంఘం ఫైర్

**అహ్మదాబాద్, అక్టోబరు 27:** ఈ ఏడాదివివరిలో గుజరాత్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్న తరుణంలో సర్కారు పోలీస్ శాఖలో ఏకంగా 900 మంది అధికారులను బదలీలుచేసారు. మరో 51 మందిని కూడా బదలీచేయాలని నిర్ణయించారు. ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని గతవారమే కొందరి బదలీలపై నిలదీసింది. స్పందించి వెంటనే వివరణ ఇవ్వాలనికోరింది. గడువులోపు వివరణ ఇవ్వాలనికోరినా ఇప్పటికీ రాష్ట్రం ఇవ్వలేదు. మరోసారి ఈ బదలీలపై రిమైండర్ జారీచేసింది. బదలీచేసిన అధికారుల్లో ఆరుగురు సీనియర్ ఐపిఎస్ అధికారులు కూడా ఉన్నారు. ఎన్నికలసంఘం నియమనిబంధనలకు విరుద్ధంగా ఈ బదలీలుజరిగాయని ప్రభుత్వ వర్గాల్లోనే వినిపిస్తోంది. ఈ బదలీలకు సంబంధించి సమగ్రకారణాలతో నివేదికలు ఎందుకివ్వలేదని ఎన్నికల సంఘం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సంజాయిషీకోరింది. ఇతర అధికారులందరినీ వారి హెడ్‌క్వార్టర్లలోనే కొనసాగించాలని ఈ బదలీలపై తక్షణ నివేదిక గురువారం సాయంత్రం నాలుగుగంటల్లోపు అందచేయాలని ఆదేశించింది. ఆరుగురు ఐపిఎస్ అధికారులతోపాటు మరో 51 మంది అధికారులను కూడా బదలీచేసేందుకు నిర్ణయించారు. వీరిలో అదనపు కమిషనర్ ప్రేమ్‌వీర్‌సింగ్, ఎజి చౌహాన్ ట్రాఫిక్, డిసిపిలు హార్షద్‌పటేల్, ముఖేష్ పటేల్, అహ్మదాబాద్ ట్రాఫిక్ డిసిపి భక్తి ఠక్కర్;సూరత్ క్రైమ్ డిసిపి రూపాల్ సోలంకిలు ఉన్నారు.




## ఆజంఖాన్‌కు మూడేళ్ల జైలు వెంటనే బెయిలు

### విద్వేష ప్రసంగం కేసు

**లక్నో, అక్టోబరు27:** విద్వేషపూరిత ప్రసంగం కేసులో సమాజ్‌వాదీ పార్టీ నేత ఆజంఖాన్‌కు భారీ షాక్ తగిలింది. ఖాన్‌ను దోషిగా తేలుస్తూ రాంపూర్‌లోని ప్రత్యేక కోర్టు మూడేళ్ల జైలుశిక్ష విధించింది. 2019లో ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, అప్పటి కలెక్టర్ ఆంజనేయకుమార్‌సింగ్‌పై ఖాన్ విద్వేషపూరిత వ్యాఖ్యలు చేశారు. దానికి సంబంధించి ఖాన్‌పై పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. దానిపై విచారించిన కోర్టు ఆజంఖాన్‌ను దోషిగా తేల్చి, శిక్ష ఖరారు చేసింది. మూడేళ్ల జైలుశిక్ష పడటంతో ఖాన్ శాసన సభ్యత్వాన్ని కోల్పోక తప్పదు.

## నంబర్10 డౌనింగ్‌స్ట్రీట్ నివాసానికి

## రిషిసునాక్ కుటుంబం



**లండన్, అక్టోబరు 27:** బ్రిటన్‌లోని బిలియనీర్ కొత్తప్రధానమంత్రి రిషి సునక్ తన కుటుంబంతోసహా ఒక చిన్నపాటి ఆదునీకరించిన డౌనింగ్ స్ట్రీట్ ఫ్లాట్‌లోకి మారుతున్నారు. ప్రస్తుతం బ్రిటన్‌లో ప్రధానమంత్రులు నివసించే 10డౌనింగ్‌స్ట్రీట్ ఫ్లాట్ అత్యంత కీలకమైన ప్రాంతం. అయితే ప్రస్తుతంప్రధాని ఎంచుకున్న ఫ్లాట్ గత ప్రధానుల నివాసంతోపోలిస్తే చిన్నది కావడం విశేషం. లండన్‌తోపాటు వివిధ ప్రాంతాల్లో లగ్జరీ నివాసాలు ఆస్తులు ఉన్నప్పటికీ ప్రధాని బాధ్యతలు చేపట్టిన రిషిసునక్ ఆధునీకరించిన చిన్నఫ్లాట్‌కే వెళ్లాలని నిర్ణయించుకున్నారు. కాలిఫోర్నియాలో పెంట్‌హౌస్, లండన్‌లోని కెన్సింగ్టన్ జిల్లాలో ఒక అపార్టుమెంటు, యార్క్‌షైర్ నియోజకవర్గంలో ఒక భవంతి కూడా ఉంది. అయితే ప్రధాని కార్యదర్శి మాత్రం ఆయన డౌనింగ్ స్ట్రీట్‌లోకి వెళుతున్నారని చెప్పారు. రిషిసునక్ కుటుంబం నంబర్10 ఫ్లాట్‌లోకి వెళుతున్నట్లు అదికార మహిళా ప్రతినిధి తెలిపారు. అయితే మళ్లీ ఆధునీకరించేందుకు వారికేమయినా ఆలోచన ఉందా లేదా అనేది తనకు తెలియదన్నారు. పదోనంబర్‌ఫ్లాట్ డౌనింగ్ స్ట్రీట్‌లో అత్యంత కీలకమైన ప్రాంతం అయితే ప్రధాని నివాసం పరంగా కొంత చిన్నది. సాంప్రదాయంగా చూస్తే బ్రిటన్ నాయకులందరూ కూడా 10 డౌనింగ్‌స్ట్రీట్ ఎగువ ఫ్లాట్‌లలోనివసించారు. ప్రధాన భవనం ప్రధాని నివాసం కార్యాలయంగా వినియోగించేవారు. ఫ్లాట్‌నెంబర్ 11లో ఆర్థికమంత్రులు నివసించేవారు. టోనీ బ్లెయిర్, గార్డన్‌బ్రౌన్‌లు ప్రధాని, ఛాన్సలర్లుగా ఉన్న కాలంలో బ్లెయిర్ కుటుంబం పెరుగుతున్నందున వారికి కేటాయించారు. వాస్తవానికి నంబర్10 ఫ్లాట్‌లో రిషిసునక్ కొద్దికాలమే ఉన్నారు. జాన్సన్ హయాంలో ఆయన ఆర్థిక మంత్రిగా పనిచేసిన సంగతి తెలిసిందే.

## భారత్‌లో రెండురోజులపాటు భద్రతామండలి సిటిసి సమావేశాలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 27:** ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి కౌంటర్ టెర్రిజమ్‌కమిటీ సమావేశానికి భారత్ ఆతిథ్యమిస్తోంది. ఈనెల 28,29 తేదీల్లో ముంబయి, ఢిల్లీల్లో ఈ సమావేశంజరుగుతుంది. భద్రతా మండలి సిటిసి సమావేశం భారత్‌లోజరగడం 2001 తర్వాత ఇదే ప్రథమం. ఈ కౌంటర్ టెర్రిజమ్ కమిటీకి 2022లో సమితిలో భారత శాశ్వత రాయభారి అధ్యక్షునిగా వ్యవహరిస్తారు. క్రిప్టోకరెన్సీ మార్గాల్లో ఉగ్రసంస్థలు నిధుల సమీకరణ చేయడం, కొత్త తరం ఉగ్రవాదానికి డ్రోన్ల వినియోగం వంటి వాటిపై ఈ సదస్సులో చర్చలుజరుపుతారు.



పశ్చిమదేశాల విదేశాంగ కార్యదర్శి సంజయ్‌వర్మ మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సిటిసి సమావేశం భారత్‌లో రెండురోజులపాటు జరుగుతుందని, ఉగ్రవాద సంస్థలు,ఉగ్రవాదులు అనుసరిస్తున్న కొత్త టెక్నాలజీ విధానాలను కట్టడిచేయడంపై ఈ సమావేశంలో చర్చలు జరుగుతాయన్నారు. విదేశాంగమంత్రి జైశంకర్‌తో పాటు భద్రతా మండలి సభ్యదేశాలు ప్రస్తుతం 15 మందితోపాటు మరో ఐదుగురు కూడా ఈ సమావేశంలోపాల్గొంటారు. ముందు ముంబయిలోని తాజ్‌మహల్ హోటల్‌లో జరిగే సమావేశంలో ఉగ్రదాడుల్లో మృతిచెందిన వారికి సంతాప సూచకంగా నివాళి అర్పిస్తారు. ఆ తర్వాత 29వ తేదీ సమగ్ర సమావేశం ఢిల్లీలో జరుగుతుంది. బ్రిటన్ విదేశాంగమంత్రి జేమ్స్ క్లవర్సీ, గాబన్, ఘనా విదేశాంగమంత్రులు కూడా వస్తారు. యుఎఇ, అల్బేనియా జూనియర్ విదేశాంగ మంత్రులు సిటిసి విభాగానికి సమితిలో అండర్ సెక్రటరీజనరల్ వ్లాదిమిర్ వోరోన్‌కోవ్ అధ్యక్షతన ప్రతినిధిబృందం ఈ సమావేశాలకు హాజరవుతున్నారు. భద్రతా మండలికి గాబన్ విదేశాంగ మంత్రి ఈసారి అధ్యక్షుడుగా ఉన్నారు. ఉగ్రవాదులు ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ విధానాలను ఎలా వినియోగిస్తున్నదీ, వాటిని ఎలా కట్టడచేయాలి, ఆన్‌లైన్ ఫైనాన్స్ విధానాలతో ఉగ్ర నిధుల సమీకరణ అంశాలను కట్టడిచేయడం, మానవరహిత డ్రోన్ల సాయంతో ఉగ్రదాడుల కట్టడి వంటి అంశాలపై చర్చలుజరుగుతాయని విదేశాంగ శాఖ ప్రకటించింది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 1108, మృతులు ఇద్దరు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,46,880

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్27:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1108 కేసులు నమోదయ్యాయి. ఇద్దరు మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,46,880కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,97,072 మంది కోలుకోగా 22,549మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,987కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.77 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,29,894కి చేరగా,79,79,019మంది వరకు కోలుకున్నారు.1,48,379మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,20,596కి చేరింది.అందులో 67,45,609మంది కోలుకున్నారు.71,361మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,68,193కి చేరింది.అందులో 40,25,944మంది కోలుకున్నారు.40,296మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,91,226కి చేరింది.అందులో 35,50,645మంది కోలుకున్నారు.38,048మంది మరణించారు.

## పిఒకెలో పాకిస్థాన్ హింసపై రాజ్‌నాథ్ ఆగ్రహం

## శౌర్యదివస్‌లో పాల్గొన్న రక్షణ మంత్రి



**న్యూఢిల్లీ, అక్టోబరు27:** పాక్ ఆక్రమిత కాశ్మీర్(పిఒకె) విషయంలో రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ చేసిన వ్యాఖ్యలు దాయాది దేశానికి పరోక్ష హెచ్చరికలు పంపినట్టయింది. గురువారం శ్రీనగర్‌లో నిర్వ హించిన శౌర్య దివస్ష్ ఉత్సవాల్లో రాజ్‌నాథ్ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ మాట్లాడ్తూ.. జమ్మూకాశ్మీర్, లడఖ్‌లలో అభివృద్ధి ప్రస్థానం మొదలైందని, ఆ ప్రక్రియ గిల్గిట్, బాల్టిస్థాన్‌ను చేరు కున్నపుడే మన లక్ష్యం నెరవేరుతుందన్నారు. పిఒకెలోని ప్రజలపై పాకిస్థాన్ సాగిస్తున్న దాడుల గురించి రాజ్‌నాథ్ ప్రస్తావించారు. అందుకు తగిన పర్యవసానాలను ఆ దేశం అనుభవించక తప్పదని రాజ్‌నాథ్ హెచ్చరించారు. ఉగ్రవాదులకు మతం లేదని, వారు భారత్‌ను ఏకైక లక్ష్యంగా చేసుకొని దాడులకు పాల్పడుతున్నారని రాజ్‌నాథ్ అన్నారు. జమ్మూకాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే అధికరణం 370ని రద్దు చేసిన 2019 ఆగస్టు 5న ఆ ప్రాంత ప్రజల పట్ల అప్పటివరకూ కొనసాగిన వివక్ష తొలగిపోయిందని రాజ్‌నాథ్ అన్నారు. అది ప్రధాని మోడీ నాయకత్వంలోనే సాధ్యమైందని రాజ్‌నాథ్ కొనియాడారు. 1947 అక్టోబర్ 27న భారత వాయుసేన శ్రీనగర్‌లో దిగి, పాకిస్థాన్ ముష్కరులపై దాడులు ప్రారంభించిన సందర్భాన్ని పురస్కరించుకొని ప్రతిఏటా శౌర్య దివస్‌ను జరుపుకోవడం ఆనవాయితీ.

## భారత్‌కు వీరాభిమానిని

### చైనా విదేశాంగ శాఖ ఉన్నతాధికారి లి జిమింగ్

**ఢాకా, అక్టోబరు 27:** భారత్‌తో ఉద్రికత్తలు కొనసాగుతున్న తరుణంలో చైనా ఉన్నతాధికారి ఒకరు విచిత్రమైన వ్యాఖ్యలు చేశారు.అంటూ చైనా విదేశాంగ శాఖ ఉన్నతాధికారి లి జిమింగ్ బంగ్లాదేశ్‌లో చైనా దౌత్యవేత్తగా ఉన్న లి జిమింగ్ వెల్లడించారు. అలాగే తమకు భారత్‌తో ఎటువంటి వ్యూహాత్మక శత్రుత్వం లేదని ఆయన తెలిపారు. భారత్‌ను చైనాకు వ్యూహాత్మక శత్రువుగా లేక పోటీదారుగా మేము ఎన్నడూ చూడలేదు. వ్యక్తిగతంగా నేను భారత్‌కు పెద్ద అభిమానిని. ఇరు దేశాల మధ్య నెలకొన్న విభేదాల పరిష్కారానికి మేం మరింత సన్నిహితంగా పనిచేస్తాం. అలాగే బంగాళాఖాతం వద్ద భారీగా ఆయుధ మోహరింపులను చైనా కోరుకోవడం లేదు' అంటూ నర్మగర్భ వ్యాఖ్యలు చేశారు. అలాగే రష్యా-ఉక్రెయిన్ యుద్ధం గురించి పరోక్షంగా స్పందించారు. దక్షిణాసియా దేశాలు ఐరోపాలోని దేశాల వలే వ్యవహరించకూడదని చైనా కోరుకుంటోందన్నారు. ప్రాంతీయంగా నెలకొన్న సమస్యలను ఆసియా విధానంలో పరిష్కరించుకోవాలని విశ్వసిస్తున్నాం. ఐరోపా, దక్షిణ అమెరికా విధానాల్లో కాదు అని చైనా వైఖరిని వెల్లడించారు. భారత్ విదేశాంగ మంత్రి ఎస్ జై శంకర్, ఢిల్లీలోని చైనా దౌత్యవేత్త సన్ విడాంగ్ మధ్య జరిగిన సంభాషణ నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు వచ్చాయి. భారత్, చైనా మధ్య సాధారన సంబంధాలు ఏర్పడాలంటే సరిహద్దు వద్ద ప్రశాంత వాతావరణం అవసరమని జై శంకర్ స్పష్టం చేసిన విషయం విదితమే. 2020 జూన్‌లో తూర్పు లడఖ్ సరిహద్దుల్లోని గల్వాన్ లోయలో భారత్, చైనా జవాన్ల మధ్య తీవ్ర ఉద్రికత్తలు చోటు చేసుకున్న విషయం విదితమే.

# మునుగోడు గడ్డపై బిజెపి పాచికలు పారవు



బహిరంగ సభలో మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

- రూ. 400 కోట్లతో ఎమ్మెల్యేల కొనుగోలుకు కమలదళం ఆడుతున్న నాటకం
- రాజగోపాల్‌రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**మునుగోడు, అక్టోబరు 27, ప్రభాతవార్త:** మతోన్మాద బిజెపిని భారతదేశం నుండి తరిమికొట్టాలని, రూ.400 కోట్లతో టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు కొత్త నాటకానికి తెరలేపిన ఈ రాక్షసులను, మునుగోడు ప్రజలను మోసం చేసిన రాజగోపాల్‌రెడ్డిని ప్రజలు తగిన బుద్ది చెప్పాలని, మునుగోడు గడ్డపై బిజెపి పాచికలు పారవని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్లా వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. గురువారం మండల కేంద్రంలో సిపిఐ, సిపిఎం పార్టీలు బలపర్చిన టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ యావత్ భారతదేశం మునుగోడు ఉప ఎన్నిక వైపు చూస్తుందన్నారు. అసలు మునుగోడు ఉప ఎన్నిక ఎలా వచ్చిందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. తన స్వార్థం, వ్యక్తిగత ప్రయోజనాల కోసం బిజెపికి అమ్ముడుపోయి బిజెపి నుండి పోటీ చేస్తున్న రాజగోపాల్‌రెడ్డికి ధర్మయుద్ధం ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. ధర్మయుద్ధం అంటే తిరిగి పార్టీ నుండి లేదా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలన్నారు.
బిజెపి వేల కోట్ల రూపాయల ధనబలంతో మునుగోడులో గెలవాలని చూస్తుందని అది సాధ్యం కాదన్నారు. మునుగోడు ప్రజలు చైతన్యవంతులన్నారు. మునుగోడు గడ్డ కమ్యూనిస్టుల గడ్డ అని ఎరుపెక్కిన గడ్డ అని, ఇలాంటి మునుగోడు గడ్డపై బిజెపి పాచికలు పారవన్నారు. బిజెపిది రాక్షస పాలన అని, రాక్షస రాజకీయాలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశానికి పట్టిన శనిగ్రహాన్ని వదిలించుకోవాలంటే మునుగోడులో బిజెపికి డిపాజిట్ రాకుండా చేయాలన్నారు. మునుగోడులో టిఆర్ఎస్ గెలిస్తే కమ్యూనిస్టులు గెలిచినట్లేనన్నారు.
మునుగోడులో బిజెపిని ఓడించడమే కమ్యూనిస్టుల లక్ష్యమన్నారు. కమ్యూనిస్టు నాయకులు, కార్యకర్తలు టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. కమ్యూనిస్టుల బలంతో మునుగోడు గడ్డపై గులాబి జెండా నూరు శాతం ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. మునుగోడులో బిజెపికి మూడవ స్థానమేనన్నారు.
చండూరు పట్టణంలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించి ఓటర్లను కలుస్తూ కారు గుర్తును గెలిపించుకుంటే మునుగోడు అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండలాల, గ్రామాల కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

## నేటితో ముగియనున్న దోస్త్ స్పెషల్‌డ్రైవ్ ఫేజ్ గడువు

### 29న సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2022 భాగంగా దోస్త్ స్పెషల్ డ్రైవ్ ఫేజ్ కౌన్సెలింగ్ నేటి (శుక్రవారం)తో ముగియనుంది. ఈ నెల 25 నుంచి రూ. 400తో రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అవకాశం కల్పించిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు దోస్త్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోని వారికి మాత్రమే స్పెషల్ డ్రైవ్‌లో అవకాశమిచ్చారు. 26 నుంచి 28 వరకు వెబ్‌ఆప్షన్లకు అవకాశం కల్పించారు. నేడు స్పెషల్ కేటగిరీ అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహిస్తారు. రేపు(29న) సీట్ల కేటాయింపు చేస్తారు. సీట్లు పొందినవారు ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడానికి ఈ నెల 29 నుంచి 31 వరకు అవకాశం కల్పించారు. సెల్ఫ్ రిపోర్ట్ చేసినవారు 31న నేరుగా కాలేజీలో చేరాల్సి ఉంటుంది.

## నేడు అందుబాటులోకి పికెట్ నాలా బ్రిడ్జి

### ప్రారంభించనున్న మంత్రి తలసాని

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** హైదరాబాద్ మహానగర పాలక సంస్థ(జిహెచ్ఎంసి) ఆధ్వర్యంలో అమలుచేస్తున్న స్ట్రాటజిక్ నాలా అభివృద్ధి పథకం (ఎస్ఎన్‌డిపి) ద్వారా వరద ముంపు నివారణకు చేపట్టిన పనులలో మొట్టమొదటిగా చేపట్టిన పికెట్ నాలా బ్రిడ్జి అందుబాటులోకి వచ్చింది. ఎస్ఎన్‌డిపి ద్వారా రూ.10కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన పికెట్ నాలాపై చేపట్టిన బ్రిడ్జి ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. ఈ బ్రిడ్జి పనులను మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ శుక్రవారం ప్రారంభించనున్నారు. పికెట్ నాలాపై బ్రిడ్జి పునర్నిర్మాణం వల్ల సికిందరాబాద్ కంటోన్మెంట్ బోర్డు వరద పీడిత ప్రాంతాలలో ఉపశమనాన్ని అందించడానికి, ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించడానికి దోహదపడుతుంది. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డులోని దాదాపు 100 కాలనీలు ప్రయోజనం పొందతాయి. దాదాపు 8000 కుటుంబాలు ఉపశమనం పొందనున్నాయి. ముంపు సమస్యను పరిష్కరించేందుకు పనులను వేగవంతంగా పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మేయర్ గద్వాల విజయలక్ష్మి తెలిపారు.

### బిజెపి రాష్ట్ర కార్యాలయం ముందు

## కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర కార్యాలయం ముందు సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్దం చేశారు. బిజెపి మైనార్టీ మోర్చా ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. సిఎం కెసిఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బిజెపి మైనార్టీ మోర్చా అధ్యక్షులు అఫ్సర్ పాషా మాట్లాడుతూ కెసిఆర్ డైరెక్టన్‌లో నిర్మాత సంతోష్‌రావు, హరీశ్‌రావుల ఆధ్వర్యంలో వచ్చిన మెగా సినిమా అట్టర్ ఫ్లాప్ అయిందన్నారు. మునుగోడులో ఓడిపోతామని కెసిఆర్ పెద్ద డ్రామాకు తెర తీశారన్నారు. ఎన్నికల్లో మళ్లీ గెలవలేని గువ్వల బాలరాజుకు రూ.100 కోట్లు ఇస్తామా? అంటూ ప్రశ్నించారు. జైలుకు వెళ్లే వారి లిస్టులో నలుగురి పేర్లు ఉన్నాయని అన్నారు. స్టీఫెన్ రవీంద్ర గురించి అందరికి తెలుసునని అన్నారు.

## వచ్చే నెల 2 వరకు రాజీవ్ స్వగృహ ఫ్లాట్లకు డిడిలు చెల్లించవచ్చు: హెచ్ఎండిఏ

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** రాజీవ్ స్వగృహ బండ్లగూడ, పోచారంలలో ఫ్లాటును దక్కించుకున్న వారు డిడిలు చెల్లించేందుకు హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ(హెచ్ఎండిఎ) గడువును పొడగించింది. జూన్ నెలలో లాటరీ నిర్వహించి ఫ్లాట్‌లను అలాట్‌మెంట్ చేసింది. అయితే లాటరీలో ఫ్లాట్లు దక్కించుకున్న వారు ఈ నెల 26వ తేదీలోగా టోకన్ మొత్తానికి డిడిలు చెల్లించాల్సి ఉంది. ప్రజల నుంచి విజ్ఞప్తుల మేరకు అలాట్‌మెంట్ డిడిలకు సంబంధించి తేదీ ఈనెల 26వ తేదీ నుంచి నవంబర్ 2వ తేదీ వరకు పొడగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా ట్రిబుల్ బెడ్ ఇళ్లకు రూ.3 లక్షలు, డబుల్‌బెడ్ ఇళ్లకు రూ.2లక్షలు, సింగిల్‌బెడ్ ఇళ్లకు రూ.1లక్ష, సీనియర్ సిటిజన్‌లకు రూ.1లక్ష చొప్పున డిడిని హిమాయత్‌నగర్‌లోని కార్యాలయంలో అందించాలని సూచించింది.

## విద్యుత్ సర్వీస్ బదలాయింపు సులభతరం

### టిఎస్ ఎస్పీడిసిఎల్ సిఎండి రఘుమారెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** విద్యుత్ సర్వీసును వేరొకరి పేరు మీద బదలాయించే విషయంలో ఈ ప్రక్రియను మరింత సులభతరం చేసినట్లు దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టిఎస్ ఎస్పీడీసీఎల్) సిఎండి జి రఘుమారెడ్డి తెలిపారు. ఈ మేరకు దీనికి సంబంధించిన వివరాలను గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. గృహ (కేటగిరి-1), గృహేతర (కేటగిరి-2) విద్యుత్ సర్వీస్ కనెక్షన్ల యాజమాన్య హక్కుల బదలాయింపు (పేరు మార్పు) ప్రక్రియను సులభ పద్ధతిలో మార్పు చేయనున్నట్లు తెలిపారు. గుర్తింపు కార్డు, 100 రూపాయల నాన్ జ్యుడీషియల్ స్టాంప్ పేపర్ మీద ఇండెమ్నిటీ బాండ్, ప్రస్తుత దరఖాస్తుదారుని పేరు మీద గల స్వీయ ధృవీకరణ చేసిన రిజిస్టర్డ్ సేల్ డీడ్, పర్టనర్‌షిప్, విల్ డీడ్, ఏదైనా యాజమాన్య హక్కు ధృవీకరించే ఏదేని పత్రం కాని వీటిలో ఏదో ఒకటి ఉండాలని వివరించారు. అలాగే ఏదైనా సంస్థ పేరు మీద కాని, అవగాహన ఒప్పందం, భాగస్వామ్య ఒప్పందం ఉంటే సంబంధిత కంపెనీ ఇచ్చే అదజకార పత్రం పొందుపరచాల్సి ఉంటుంది. ఉమ్మడి యాజమాని చనిపోయిన సందర్భంలో చట్ట పరమైన వారసుల లీగల్ హెయిర్ సర్టిఫికెట్ స్వీయ ధృవీకరణ చేసి సమర్పించాలని చెప్పారు. వీటితోపాటు, 25 రూపాయలు మరియు జిఎస్టీని దరఖాస్తు రుసుంగా చెల్లించాలన్నారు. యాజమాన్య బదలాయింపునకు సంబంధించి సంస్థ జారీ చేసిన నిబంధనలు అమలయ్యేలా చూడాలని ఆయన క్షేత్ర స్థాయి అధికారులను ఆదేశించారు. పేరు మార్పు, యాజమాన్య మార్పు కొరకు నమోదైన దరఖాస్తులు, వాటి తిరస్కరణ, జాప్యానికి గల కారణాలను సమీక్షించాలని, పౌర సేవల పత్రం ప్రకారం దరఖాస్తు అందిన 7 రోజుల్లోగా వాటిని పూర్తి చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు.

## ఎన్ఎంఎంఎస్‌కు దరఖాస్తు గడువు నవంబర్ 7 వరకు పెంపు

### ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ కృష్ణారావు

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూల్స్‌లో ఈ విద్యా సంవత్సరంలో 8వ తరగతి చదివే విద్యార్థులకు నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ ఎగ్జామినేషన్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి గడువును పెంచినట్టు ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ ఎ కృష్ణారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. స్కాలర్‌షిప్ కోసం ఈ నెల 28 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించగా.. విద్యార్థులకు కుల, ఆదాయ ధృవీకరణ పత్రాల మంజూరులో జాప్యం జరుగుతున్నందున గడువును కాస్త నవంబర్ 7 వరకు పొడిగిస్తున్నట్టు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. పూర్తి వివరాలు బీఎస్ఈ డాట్ తెలంగాణ డాట్ జీవోవి డాన్ ఇన్‌లో ఉన్నట్టు తెలిపారు.
రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలు పొందడంలో ఆలస్యం అవుతోందని.. కాబట్టి ఎన్ఎంఎంఎస్‌కు దరఖాస్తు చేసుకోవడానికి విద్యార్థులకు గడువును నవంబర్ 15 వరకు పొడిగించేలా చూడాలని తెలంగాణ స్టేట్ గెజిటెడ్ హెడ్మాస్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాజభాను చంద్ర ప్రకాష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజ గంగారెడ్డి, కోశాధికారి బి తుకారాం గురువారం ప్రభుత్వ పరీక్షల డైరక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.

## టిఆర్ఎస్, బిజెపిలవి దొంగ నాటకాలు

### కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో టిఆర్ఎస్, బిజెపిలు దొంగ నాటకాలు ఆడుతున్నాయిన కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మండిపడ్డారు. గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ ఇప్పటి వరకు స్థానిక నాయకుల కొనుగోలే జరిగిందన్నారు. ఇప్పుడు ఏకంగా ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తున్నాన్నారు. ఇది రాజకీయ వికృతక్రీడకు పరాకాష్ట అన్నారు. టిఆర్ఎస్ పాలనలో శాసనసభ్యుల కొనుగోలు జరిగిందని, ఇప్పుడు అదే బాటలో బిజెపి నడుస్తుం దన్నారు. బిజెపికి చెందిన స్వామీజీలు రాయబారం నడిపారని తెలుస్తుందన్నారు. బిజెపి ఎంచుకున్న నలుగురు ఎమ్మెల్యేలలో ముగ్గురు కాంగ్రెస్ నుంచి టిఆర్ఎస్‌కు వెళ్లినవారే అన్నారు. ఫిరాయించిన ఎమ్మెల్యేలను లొంగదీసుకోవడం ఈజీ అని ఆ ముగ్గురు ఎమ్మెల్యేలను ఎంచుకున్నారన్నారు. తలసాని, మల్లారెడ్డి లాంటి వారిని టిఆర్ఎస్‌లో చేర్చుకున్న విషయాన్ని కెసిఆర్ మరిచిపోయారా అంటూ ప్రశ్నించారు. ప్రతిపక్షాలను నిర్వీర్యం చేయడంలో భాగంగానే కెసిఆర్ కుట్ర చేస్తున్నాన్నారు. ఇది దుర్మార్గపు చర్య, ఎప్పుడు ఊహించలేదన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల కిందకు వస్తుందన్నారు. ఎన్నికల కమిషన్ విచారణ చేయాలన్నారు. టిఆర్ఎస్, బిజెపి అభ్యర్థులను అనర్హులను చేయాలన్నారు. సుప్రీంకోర్టు చీఫ్‌జస్టిస్‌తో విచారణ చేయిస్తా అంటూ కిషన్‌రెడ్డి అనడం సంతోషం అన్నారు. దీనిపై అమిత్‌షాకు లేఖ రాయాలన్నారు. దేవుడి మీద ప్రమాణాలు అయ్యేవి, పోయేవి కాదన్నారు. మునుగోడులో మద్యం ఏరులై పారుతుందని, దేశంలో అత్యంత ఖరీదైన ఎన్నిక మునుగోడు అన్నారు.




సదస్సులో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు వి.పి.సాను

### కేంద్ర ప్రభుత్వ నూతన విద్యావిధానంతో

## మహిళల విద్యాభివృద్ధికి నష్టం

### ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు వి.పి.సాను

**హైదరాబాద్ (సైఫాబాద్), అక్టోబరు 27, ప్రభాతవార్త :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకువస్తున్న నూతన విద్యావిధానంతో మహిళల విద్యాభివృద్ధికి నష్టం కలగడంతోపాటు అసమానతలు పెరిగే అవకాశం ఉందని ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు వి.పి.సాను ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం నిజాం కళాశాలలో 'నూతన విద్యావిధానం-ఒక పరిశీలన' అనే అంశంపై జరిగిన సదస్సులో ఆయన ప్రసం గించారు. దేశంలో ఇప్పటికే అసమానతలు పెరిగాయని ఈ విద్యావిధానం అమలుతో పాఠశాలలు విలీనమై మహిళల విద్యాభివృద్ధి కుంటుపడుతుందన్నారు. ఇప్పటికే దేశంలో మహిళల అక్షరాస్యత 40 శాతం ఉంటే నూతన విద్యావిధానం అమలులో మరింతగా వెనక్కి వెళ్లే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో మహిళలకు భద్రత కరువైందన్నారు. దేశంలో అసమానతలు, వివక్షతకు వ్యతిరేకంగా మహిళలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎల్.మూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళల విద్యా సంస్థలకు నిధులు కేటా యించి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సులో జిల్లా అధ్యక్షుడు లెనిన్ గువేరా, ఉపాధ్యక్షుడు శ్రీమాన్, శ్రావణి, అభిమన్యు, సునీల్, స్టాలిన్, సంధ్య, చరణ్‌శ్రీకవితా తదితరులు పాల్గొన్నారు.

## ఆలు సాగుపై రైతుల్లో సందిగ్ధం

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో బంగాళాదుంపలు (ఆలు) సాగుపై రైతుల్లో సందిగ్ధత నెలకొంది. తెలంగాణలోని సిద్దిపేట్, మెదక్, సంగారెడ్డి తదితర జిల్లాల్లో ఆలు పంటను రైతులు పండిస్తున్నారు. ప్రధానంగా ఆలు విత్తనాల ధరల భారీగా 50 శాతం మేర పెరగడంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. దీనికి తగినట్లుగా ప్రధానంగా బంగాళాదుంప విత్తనాలు కోసం ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఆగ్రాకు వెళ్లి విత్తనాలు తీసుకురావడం ఆర్థిక భారంతోపాటు, ఎన్నో వ్యయ ప్రయాసలకు ఒనర్చాల్సిన పరిస్థితి ఎదురవుతోందని పలువురు ముఖ్యంగా సన్న, చిన్నకారు రైతులు వాపోతున్నారు. దీంతో కొందరు రైతులు దళారులను ఆశ్రయిస్తున్నారు. ఫలితంగా వాటి రేట్లు మరింత పెంచి దళారులు సొమ్ము చేసుకుంటున్నారు. క్వింటాల్ విత్తనాలు గతంలో 2 వేల రూపాయలు లోపు ఉండగా, ఈ సారి 3 వేల రూపాయలకు పైగా పెరిగాయని, అయితే దళారులు మాత్రం క్వింటాల్‌కు 4,600 రూపాయల వరకూ వసూలు చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. కాగా ఎకరం పొలం సాగుకు దాదాపు 80 వేల రూపాయల వరకూ ఖర్చు చేయాల్సి వస్తోంది. ఎకరానికి ఏడు క్వింటాళ్ల విత్తనాలు అవసరం కాగా వీటికే 25 వేల రూపాయలకు పైగా ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇక దుక్కి దున్నడం, విత్తనాలు నాటడం, ఎరువుల కోసం మరో 25 వేల రూపాయలు, కూలీలు, రవాణా ఖర్చులు, పురుగు మందులు, వాటి పిచికారీ వంటి వాటికి సుమారు 35 వేల రూపాయల వరకూ ఖర్చు చేయాల్సి వస్తోందని చెబుతున్నారు.

## మునుగోడు ఉపఎన్నికల్లో టిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్‌లను బహిష్కరించాలి

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు షర్మిల

**నిర్మల్, ప్రభాతవార్త :** మునుగోడు ఉపఎన్నికల్లో టీఆర్ఎస్, బీజేపి, కాంగ్రెస్ పార్టీలను బహిష్కరించాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల డిమాండ్ చేశారు. గురువారం నిర్మల్ జిల్లా కడెం మండలంలో ప్రజా ప్రస్థానం పాదయాత్ర నిర్వ హించారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మునుగోడు ఎన్నికలు చూస్తుంటే టీఆర్ఎస్, బీజేపి, కాంగ్రెస్‌లు వచ్చిల విడిగా డబ్బులు, మద్యం పంచుతున్నారని పేర్కొన్నారు. మునుగోడు నల్లా తప్పితే లిక్కర్ వస్తుందట



ప్రజాప్రస్థాన యాత్రలో మాట్లాడుతున్న వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు షర్మిల

అని ఎద్దేవ చేశారు. ప్రజా స్వామ్యం తల దించుకునే పరిస్థితి ఉందన్నారు. ఆత్మ గౌరవం ఎడమ కాలి చెప్పుకింద నలిపి వేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఖూనీ చేశారని, ఒక పార్టీ అధికార మదం మరోపార్టీ అహంకారంతో వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు.
అభివృద్ధి చేశాం అని ఎన్నికలకు వెళ్లే దమ్ము లేదని, తెరాను గెలిపిస్తే 100 కోట్లతో ఐటి హబ్ చేస్తారట, 200 కోట్లు పెట్టి రోడ్లు వేస్తారని అన్నారు. బీజేపిని గెలిపిస్తే 100ల కోట్లు పెట్టి ఆసుపత్రులు కడతారట అని , పార్టీలకు ముందు అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఏం తక్కువ తినలేదని, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే రాజీనామా చేస్తేనే కదా ఎన్నికలు వచ్చిందన్నారు. ఈ మూడు పార్టీలకు ఓట్లు వేయొద్దని మునుగోడు ప్రజలను ఆమె కోరారు.

## టిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు బిజెపి గాలంపై ప్రధాని నోరు విప్పాలి

### జెడిఎస్ అధినేత కుమారస్వామి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 27:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కూల్చేందుకు బిజెపి చేపట్టిన ఆపరేషన్ లోటస్ గురించి ప్రధాని నరేంద్రమోడీ, ఈడీలు బదులివ్వాలని కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, జెడిఎస్ అధినేత హెచ్‌డీ కుమారస్వామి డిమాండ్ చేశారు. తెలంగాణలో బిజెపి, టిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు గాలం వేయడం తనకు ఎలాంటి ఆశ్చర్యం కలగలేదని ఆయన చెప్పారు. పాపపు సొమ్ముతో కర్ణాటకలో ప్రభుత్వాన్ని కూల్చారని, అదే పాపపు సొమ్ముతో వివిధ రాష్ట్రాల్లో ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలను కూలదోశారని, ఇప్పుడు తెలంగాణలో వారి ప్రయత్నం బెడిసి కొట్టిందని పేర్కొన్నారు. దాంతో బిజెపి అసలు రంగు మరోసారి బహిర్గతమైందని కుమారస్వామి వ్యాఖ్యానించారు. తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని అక్రమార్జనతో కుప్పకూల్చటం అసాధ్యమన్నారు. తెలంగాణలో బిజెపి కుట్రపై ప్రధాని మోదీ ఎందుకు మౌనం వహించారని ప్రశ్నించారు. దీనిపై ప్రధాని, ఈడీ బదులిచ్చి తీరాలని తప్పించుకోవటం కుదరదని పేర్కొన్నారు. బిజెపి తీరు ప్రజాస్వామ్యానికి మంచిది కాదని, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని మండిపడ్డారు. తప్పు దారిలో పయనిస్తున్న బిజెపి ఎప్పటికైనా ఎదురుదెబ్బ తప్పదని కుమారస్వామి హెచ్చరించారు.

## ప్రసవ సమయంలోనే రెయిన్‌బో వైద్య బృందం వినూత్న ఆపరేషన్

### ఏక్సిట్ ప్రొసీజర్‌తో శిశువు ప్రాణాలు కాపాడిన వైద్యులు

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** ప్రసవం జరుగుతుండగానే వినూత్న శస్త్రచికిత్సను చేసి శిశువు ప్రాణాలను కాపాడారు రెయిన్‌బో ఆసుపత్రి వైద్యబృందం. రెండు తెలుగు రాష్ట్రాల్లో మొట్టమొదటిసారిగా ఎక్స్ యూటెరో ఇంట్రాపార్టమ్ ట్రీట్‌మెంట్(ఏక్సిట్ ప్రొసీజర్)తో శిశువు ప్రాణాలను వైద్యులు కాపాడగలిగారు. బంజారాహిల్స్‌లోని రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్‌లోని వైద్యుల బృందం ఈ అరుదైన ఆపరేషన్‌ను చేసి శిశువును కాపాడారు. కేసుకు సంబంధించిన వివరాలను ఫీటల్ మెడిసన్ స్పెషలిస్టు డాక్టర్ గాయత్రి చెప్పారు. శిశువు మెడమీద ఉన్న భారీ కణితి శిశువు శ్వాసనాళం మరియు ఆహారనాళంకు అవరోధంగా నిలిచిందన్నారు. శిశువు జీవించేందుకు ఏదైనా అవకాశం ఉందా అంటే అత్యంత అరుదైన ఏక్సిట్ ప్రొసీజర్‌ను డెలివరీ సమయంలో చేయడం ఒక్కటే అన్నారు. శిశువు ఇంకా తల్లిగర్భంలోనే ఉండటం వల్ల ఆ శిశువుకు ఆక్సిజన్ సరఫరా మావి(ప్లాసెంటా) ద్వారా ప్రవహించే తల్లిరక్తంతో జరుగుతుందన్నారు. డెలివరీ తరువాత శిశువులు తమంతట తాముగా శ్వాసించాల్సి ఉంటుందన్నారు. కానీ మెడమీద భారీ కణతి రావడం వల్ల శ్వాసనాళంలో అవరోధం వల్ల బ్రెయిన్ డ్యామేజ్ అయ్యే అవకాశాలు కూడా ఉన్నాయన్నారు. ఇలాంటి సందర్భాల్లో ఏక్సిట్ ప్రక్రియ అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తుందన్నారు. దీని లక్ష్యమేమిటంటే శిశువును పాక్షికంగా డెలివరీ చేస్తుంది.. తద్వారా రక్తం, ఆక్సిజన్ ప్రవాహం ప్లాసెంటా నుంచి యధావిధిగా జరుగుతుందని డాక్టర్ గాయత్రి తెలిపారు. దీనివల్ల నిపుణులు శిశువు శ్వాసించేందుకు తగిన అవకాశాలను ప్రత్యేక గొట్టం ద్వారా కల్పించడం వీలవుతుందన్నారు. ఆ తరువాత డెలివరీ పూర్తి చేస్తారని తెలిపారు. శిశువు తల్లిదండ్రులు ఏక్సిట్ ప్రక్రియ చేసేందుకు తమ సమ్మతి తెలియజేశారని.. తద్వారా తమకు ఇంకా జన్మించని శిశువుకు జీవించేందుకు ఉన్న అవకాశాలను మెరుగుపరిచారని డాక్టర్ చెప్పారు. గర్భం దాల్చిన 37 వారాల తరువాత తల్లికి సిజేరియన్ ఆపరేషన్ చేయడంతోపాటుగా ఏక్సిట్ సైతం చేసి అన్ని స్పెషాలిటీస్‌కు చెందిన 25 మంది డాక్టర్లు డెలివరీ సమయంలో పనిచేశారని డాక్టర్ గాయత్రీ తెలిపారు. డెలివరీకి కొద్ది క్షణాల ముందు ఫీటల్ మెడిసన్ బృందం సిస్ట్ రిడక్షన్ చికిత్సనందించడం ద్వారా కణితి పరిమాణం తగ్గించి శిశువు డెలివరీ సులభంగా జరిగేలా చూశారని డాక్టర్ చెప్పారు. వినూత్న ఆపరేషన్ కార్యక్రమంలో డాక్టర్ గాయత్రి, డాక్టర్ స్రవంతి, ప్రసూతి వైద్యురాలు డాక్టర్ శృతి, చీఫ్ అనస్తీషియస్ట్ డాక్టర్ సుబ్రమణ్యం, డాక్టర్ గీత, ఈఎన్‌టీ సర్జన్ డాక్టర్ పీవీఎల్ఎన్ మూర్తి, పీడియాట్రిక్ సర్జన్ డాక్టర్ హరీష్ జయరామ్, ఎన్ఐసీయూ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ దినేష్ కుమార్ చిర్ల, నియోనాటాలజిస్టు డాక్టర్ విజయానంద్ పాల్గొన్నారు.



# ఒకేఒక్క పరుగు తేడాతో జింబాబ్వే చేతిలో పాక్ ఓటమి



**పెర్త్, అక్టోబరు 17 :** టి20 ప్రపంచకప్‌లో వరుస సంచలనాలు నమోదవుతున్నాయి. ఏమాత్రం గెలుపు అంచనాలులేని కొత్తజట్లు ఈ మెగా టోర్నీలో బలమైన జట్లను ఓడిస్తున్నాయి. ఈదిశగా వెస్టిండీస్ సిరీస్‌నుంచి ఔట్ అయితే అదే ప్రమాదం మరికొన్ని కీలక జట్లకు పొంచి ఉంది. గురువారం రాత్రి ముగిసిన లీగ్‌మ్యాచ్‌లో పాకిస్థాన్ జట్టుకు ఘోరపరాభవం ఎదురైంది. అంతగా మంచి లైనప్‌లేని జింబాబ్వేచేతిలో పాకిస్థాన్ ఓటమి చవిచూసింది. అదికూడా ఒకే ఒక్కపరుగు తేడాతో పాక్ ఓటమి పాలవడం ఆశ్చర్యం కలిగించింది. ఆస్ట్రేలి యాలోని పెర్త్‌నగరంలో జరిగిన ఈ మ్యాచ్‌లో పాక్‌ను చిత్తుచేసి జింబాబ్వే మరో సంచలనం నమోదుచేసింది. టాస్ గెలిచిన జింబాబ్వేజట్టు బ్యాటింగ్ చేసింది. పదునైన బంతులను సంధించిన పాక్ బౌలర్లు జింబాబ్వేను భారీ స్కోరు చేయకుండా కట్టడిచేసారు. పాక్ బౌలర్లధాటికి జిబాంబ్వే బాటర్లు తంటాలుపడ్డారు. 20 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి కేవలం 130 పరుగులు మాత్రమే చేసారు. జింబాబ్వే బ్యాటర్లలో టాప్‌స్కోరర్‌గా నిలిచిన సియాన్ విలియమ్స్ 31 పరుగులు మాత్రమే చేసాడు. క్రమంగా వికెట్లు పడుతున్న నేపథ్యంలో జింబాబ్వే బ్యాటర్లు వికెట్లు కాపాడుకోడానికే ఎక్కువ మొగ్గుచూపించారు. ఇక 131 పరుగుల విజయ లక్ష్యంతో ఇన్నింగ్స్ ప్రారంబించిన పాక్‌ను కెప్టెన్ బాబర్ అజామ్ నాలుగు పరుగులతో మరోసారి నిరాశపరిచాడు. నాలుగో ఓవర్‌లోనే బాబర్ వికెట్‌ను పాక్ కోల్పోయింది. ఐదో ఓవర్‌లో ఓపెనర్ మహ్మద్‌రిజ్వాన్ 14 పరుగులకే ఔట్ అయ్యాడు. ఫస్ట్‌డౌన్‌లో వచ్చిన సాన్ మసూద్ 44పరుగులుచేసి జట్టును ఆదుకున్నాడు. భారీ షాట్లు ఆడేందుకు ఇబ్బందిపడిన మసూద్ 38 బంతుల్లో మూడు ఫోర్లతో 44 పరుగులుచేసాడు. ఇక చివరివరకూ పోరాడిన పాక్ తన ఇన్నింగ్స్‌లో చివరి బంతికి ఒక్కపరుగు చేయలేక ఓడిపోయింది. 20వ ఓవర్ చివరి బంతికి మూడు పరుగులు తీస్తే పాక్ గెలిచేది. అలాకాకుండా రెండుపరుగులు తీసినా మ్యాచ్ సూపర్ ఓవర్‌దిశగా సాగుతుంది. అయితే పాక్‌బౌలర్ షాహీద్ అఫ్రీది బంతిని కొట్టి ఓ పరుగుతీసాడు. రెండోపరుగు తీయలేక రనౌట్ అయ్యాడు. ఫలితంగా 20 ఓవర్లలో పాక్ ఎనిమిది వికెట్ల నష్టానికి కేవలం 129 పరుగులుమాత్రమే చేయగలిగింది. అంటే ఒకే ఒక్కపరుగుతో జింబాబ్వేచేతిలో పాకిస్థాన్ మట్టికరిచింది. గత ఆదివారం భారత్‌తోజరిగిన మ్యాచ్‌లో కూడా పాక్ చివరి బంతికి ఓటమి చవిచూసిన సంగతి తెలిసిందే.



హైదరాబాద్ నగరంలో కోలాహలంగా కొనసాగిన సదర్ ఉత్సవం

## పక్షుల దాడితో మధ్యలో ఉన్న చోటనే లాండ్ అయిన ఢిల్లీ విమానం

**న్యూఢిల్లీ, అక్టోబరు 27:** ఢిల్లీ నుండి అహ్మదాబాద్‌కు వస్తున్న విమానం ఒకటి పక్షుల దాడితో తిరిగి ఢిల్లీలోనే లాండ్ కావలసి వచ్చింది. విమానం సురక్షితంగానే లాండ్ అయిందని, తనిఖీలు చేపడుతున్నట్లు ఢిల్లీ ఎయిర్‌పోర్టు అధికారులు వెల్లడించారు. పక్షుల తాకిడికి గురైన 737 బోయింగ్ విమానం జాగ్రత్తగానే లాండ్ అయిందని, ప్రయాణికులంతా విమానం నుండి దిగిపోయారని చెప్పారు. కొన్ని సెకండ్లలోనే జరిగిన ఈ మార్పు పక్షుల వల్ల జరిగిందన్నారు. అక్టోబరు 15న బెంగళూరు నుండి ముంబయికి తిరిగి వస్తున్న ఆకాశ విమానం కేబిన్‌లో కాలిన వాసన రాగా పరిశీంచగా అది కూడా పక్షులు దాడి చేయడం వల్లే జరిగిందని పేర్కొన్నారు. గురువారం ఒక సీనియర్ అధికారి ఏవియేషన్ రెగ్యులేటర్ డిజిసివి మాట్లాడుతూ విటి, వైఎఫ్ విమానం ఒకటి 1,900 మీటర్ల ఎత్తులో ప్రయాణిస్తుండగా పక్షులు దాడి చేశాయని తెలిపారు. ఆకాశ క్యుపి 1333 విమానం అహ్మదాబాద్ నుండి ఢిల్లీకి వెళుతుండగా పక్షులదాడితో తిరిగి ఉన్నచోటనే లాండ్ అవాల్సి వచ్చిందని, ప్రయాణికులంతా సురక్షితంగా ఉన్నారని ఒక నివేదికలో స్పష్టం చేశారు. అయితే విమానంలో ప్రయాణికులు ఎంతమంది ఉన్నారో చెప్పలేదని నివేదిక వెల్లడించింది. ప్రయాణానికి ముందుగానే లాండ్ అయిన విమానంలో తనిఖీలు చేశారని, విమానానికి కొంత నష్టం జరిగిందన్నారు. ప్రయాణికులను గమ్యం చేర్చేందుకు కస్టమర్ సర్వీస్ చర్యలు చేపట్టిందని అకాశ ఎయిర్ సర్వీస్ వివరించింది.

## సైబర్ ఆర్మీ తయారీకి పాకిస్థాన్‌కు టర్కీ సాయం

### వెల్లడించిన ఐరోపా పత్రిక నార్డిక్ మానిటర్

**న్యూఢిల్లీ, అక్టోబరు 27:** భారత్‌కు వ్యతిరేకంగా సైబర్ ఆర్మీని తయారుచేసేందుకు పాకిస్థాన్‌కు తుర్కియే (టర్కీ) రహస్యంగా సాయం చేసింది. ఈ విషయాన్ని నార్డిక్ మానిటర్ అనే ఐరోపా పత్రిక పేర్కొంది. సైబర నేరాలకు వ్యతిరేకంగా పోరాటానికి అవసరమైన ఒప్పందం ముసుగులో ఈ సాయం అందించినట్లు వెల్లడించింది. దక్షిణాసియాలోని మైనార్టీల అభిప్రాయాలు, ఆలోచనలను ప్రభావితం చేసి భారత్, అమెరికాపై ప్రతికూల ప్రభావం చూపేలా చేయడం, పాకిస్థాన్ పాలకులపై వచ్చే విమర్శలను అణచివేసేందుకు దీనిని ఏర్పాటు చేశారు.


**PUBLIC NOTICE**

The General Public is hereby informed that our client Shriram City Union Finance Limited Vanasthali puram Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business **Smt. SHABANA, W/o. SHAIK GALEEBH, D/o. MD.ABDUL KHADAR & SRI. SHAIK GALEEBH, S/o. BABU,** approached our client for finance and accepted to deposit their title deeds in respect of their property i.e. All that the piece and parcel of plot no.111/2 East Part, admeasuring area 139 Sq.yards or 116.20Sq.mtrs, in Survey No.23, Situated at Malkapur Village and Gram panchayat, Choutuppal Revenue Mandal, Yadadri Bhuva nagiri Dist and Bounded as follows:- **NORTH:** 200' Wide National High Way No.9 Old, New No.65. **SOUTH:** Plot No.112 &114. **EAST:** 40' Wide Road. **WEST**: Plot No.111/2 Middle Part. towards security for the loan availed by them. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will porceed with the transaction.

**Sd/- S.SRINIVAS RAO, A.SUPRIYA,**
Advocates
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hyderabad- 500 039
**Cell: 9948104019.**

**PUBLIC NOTICE**

The General Public is hereby informed that our client Shriram City Union Finance Limited Vanasthali puram Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business **Sri.KATEPALLY MANOJ KUMAR, S/o. KATEPALLY VENKATESHAM,** approached our client for finance and accepted to deposit his title deeds in respect of his property i.e. All that the Residential House bearing No.1-51/1, (Assessment No.67), Constructed with Brick Walls and R.C.C. Roof built up area 360 Sq.feets, admeasuring 140 Sq.yards or equivlent to 117.04 Sq.mtrs, Situated at Sunkishala Village, Valigonda Revenue Mandal, Yadadri Bhuvanagiri District, under Sunkishala Grampanchayath and Bounded as follows:-**NORTH:** 12 Feet C.C.Road. **SOUTH:** House of Manga Narsimha. **EAST:** House of Katepally Upender. **WEST**: Plot of Ethapa Nagesh, towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will porceed with the transaction.

**Sd/- S.SRINIVAS RAO, A.SUPRIYA,**
Advocates
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hyderabad- 500 039
**Cell: 9948104019.**


### ఎమ్మెల్యేల కొనుగోలుపై ఇసి జోక్యం చేసుకుని

# విచారణ జరిపించాలి

### బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి తరుణ్‌చుగ్

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** టిఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంపై బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్‌చుగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మునుగోడు ఉప ఎన్నికలో ఓటమి భయంతోనే బిజెపికి వ్యతిరేకంగా టిఆర్ఎస్ బూటకపు కథనాలు ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. ఈ అంశంపై కేంద్ర ఎన్నికల సంఘం జోక్యం చేసుకుని విచారణ జరపాలని డిమాండ్ చేశారు. మునుగోడు ఉప ఎన్నిక నుంచి ప్రజల దృష్టికి మరల్చడానికే బిజెపిపి దుష్ప్రచారం చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మొత్తం ఎపిసోడ్ ఆ యనకు తీవ్ర నిరాశకు నిదర్శనం అన్నారు. మొత్తం ఎపిసోడ్‌పై ఎన్నికల కమిషన్‌తో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కుట్రలో రాష్ట్ర పోలీసుల భాగస్వామ్యాన్ని బహిర్గతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ వ్యవహారంలో ఎమ్మెల్యేల స్టేట్‌మెంట్ రికార్డు చేసేందుకు పోలీసు స్టేషన్‌కు ఎందుకు తీసుకుని వెళ్లలేదన్నారు. ఏడిజి ర్యాంకు పోలీసు అధికారి నేరం జరిగినట్టు ఆరోపించిన ప్రదేశంలో ఉండాల్సిన పరిస్థితులు ఏమిటన్నారు. డబ్బు ఎక్కడ పట్టుబడింది? ఈ మధ్యవర్తులు ఎవరు? టిఆర్ఎస్ ఎమ్మెల్యేలతో బేరసారాలు సాగించేందుకు బిజెపి నుంచి ఎవరు వచ్చారు? మునుగోడు ఎన్నికపై ప్రభావం చూపేందుకు అధికార పార్టీ ఈ ఘటనకు సూత్రదారిగా ఉన్నట్లు సంఘటనలు స్పష్టమవుతున్నాయన్నారు.

# ఎంసిఎలో 100 శాతం సీట్ల కేటాయింపు

### ఎంబిఎలో 90 శాతం సీట్లు కేటాయింపు పూర్తి
### 83 కాలేజీలకు 100 శాతం సీట్లు భర్తీ
### సాంకేతిక విద్య శాఖ కమిషనర్ నవీన్‌మిట్టల్

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించిన ఐసెట్-2022 ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్ పూర్తియింది. ఇందుకు సంబంధించిన వివరాలను సాంకేతిక విద్య శాఖ కమిషనర్ నవీన్ మిత్తల్ గురువారం విడుదల చేశారు. ఎంబీఏలో 90 శాతం సీట్లు కేటాయించగా.. ఎంసీఏలో 100 శాతం సీట్ల కేటాయింపు పూర్తయినట్టు తెలిపారు. ఐసెట్‌లో 61,613 మంది అర్హత సాధించారని.. వారిలో 35,212 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయిందన్నారు. ఫైనల్ ఫేజ్‌లో 19,666 మంది సీట్ల కోసం వెబ్ ఆప్షన్లు ఇచ్చారని తెలిపారు. రాష్ట్రంలో 254 కాలేజీల్లో ఎంబీఏ సీట్లు 24,278 ఉండగా.. ఎంసీఏ సీట్లు 2865 ఉన్నట్ట చెప్పారు. వాటిలో ఇప్పటి వరకు 21,983 ఎంబీఏ సీట్లు.. 2865 ఎంసీఏ సీట్లు భర్తీ అయినట్టు తెలిపారు. మొత్తం సీట్లలో 24,848 సీట్లు భర్తీ అయినట్టు చెప్పారు. 2295 ఎంబీఏ సీట్లు ఖాళీగా ఉన్నట్టు నవీన్ మిత్తల్ తెలిపారు. 15 యూనివర్సిటీ కాలేజీలతోపాటు మరో 68 ప్రైవేటు కాలేజీల్లో 100 శాతం సీట్లు భర్తీ అయినట్టు చెప్పారు. వెబ్‌ఆప్షన్లు ఇచ్చిన వారిలో 6841 మందికి సీట్ల కేటాయింపు చేయలేదన్నారు. అలాగే 971 మంది ఈడబ్ల్యూఎస్ కోటాలో సీట్లు పొందినట్టు చెప్పారు. ఫైనల్ ఫేజ్‌లో సీటు పొందిన వారు ఈ నెల 30లోపు ట్యూషన్ ఫీజు చెల్లించి సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలన్నారు. ఇప్పటి వరకు సీట్లు పొందిన విద్యార్థులందరూ కూడా ఈ నెల 31 వరకు ఆయా కాలేజీల్లో ప్రత్యక్షంగా చేరాలని సూచించారు. చేరకపోతే సీట్లు రద్దు అవుతాయని నవీన్ మిత్తల్ స్పష్టం చేశారు.

# చావనైనా చస్తాంగానీ మళ్లీ ఇండియాకు రాం!

### ఉక్రెయిన్‌కు తిరిగి వెళ్లిన 1,500 భారతీయ వైద్య విద్యార్థులు

**మాస్కో, అక్టోబరు 27:** ఉక్రెయిన్‌పై రష్యా వరుస దాడుల నేపథ్యంలో ఈ యేడాది ఫిబ్రవరి నెలలో సుమారు 1500ల మంది భారతీయ వైద్య విద్యార్థులు ఇండియాకు తిరిగి వచ్చిన విషయం విదితమే. అయితే యుద్ధ పరిస్థితులు ఇంకా సర్దుమనగనప్పటికీ, ఈ విద్యార్థులంతా తమ చదువుల నిమిత్తం తిరిగి ఉక్రెయిన్‌కు తిరిగి వెళ్లారు. నెలల తరబడి నిరీక్షిస్తున్నప్పటికీ, భారత్ ఎటువంటి పరిష్కార మార్గం చూపకపోవడంతో విసుగు చెందిన వైద్య విద్యార్థులు తమ చదువులను కొనసాగించేందుకు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని తిరిగి ఉక్రెయిన్‌కు పయనమయ్యారు. వీరంతా ఉక్రెయిన్‌లో వివిధ మెడికల్ కాలేజీల్లో చదువుతున్న భారతీయ విద్యార్థులు. ఇండియాకు వస్తే వైద్య పట్టాతోనే వస్తాం...లేదంటే



చావైనా..రేవైనా ఉక్రెయిన్‌లోనే అని తెగేసి చెప్పారు. కాగా ఉక్రెయిన్‌లో నెలకొన్న యుద్ధ పరిస్థితులు దృష్ట్యా, అక్కడ మిగిలి ఉన్న భారతీయులందరినీ దేశం విడిచి వెంటనే వెళ్లిపోవాలని చెప్పారు. కాగా ఉక్రెయిన్‌లో నెలకొన్న యుద్ధ పరిస్థితులు దృష్ట్యా అక్కడ మిగిలి ఉన్న భారతీయులందరినీ దేశం విడిచి వెంటనే వెళ్లిపోవాలని అక్టోబరు 19న ఇండియన్ ఎంబసీ ప్రకటించింది. తర్వాత భారతీయ వైద్య విద్యార్థులందరూ అక్కడికి వెళ్లడం ప్రస్తుతం సర్వత్రా చర్చనీయాంశమైంది. నేషనల్ మెడికల్ కమిషన్ యాక్ట్ (ఎన్ఎంసిఎ) 2019 ప్రకారం ఉక్రెయిన్ నుంచి తిరిగి వచ్చిన వైద్య విద్యార్థులకు భారతీయ యూనివర్సిటీల్లో ప్రవేశాలు కల్పించలేమని సెప్టెంబర్‌లో కేంద్రం సుప్రీంకోర్టుకు తెలిపింది. ఇటువంటి సడలింపులు ఇవ్వడం వల్ల దేశంలో వైద్య విద్య ప్రమాణాలకు తీవ్ర విఘాతం కలుగుతుందని ప్రభుత్వం తన నిర్ణయాన్ని సమర్థించుకుంది. దీంతో స్వదేశానికి తిరిగి వచ్చిన వైద్య విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. ఉక్రెయిన్ నుంచి తిరిగి వచ్చిన వైద్య విద్యార్థులు సుప్రీంకోర్టులో వేసిన పిటీషన్‌పై కేంద్రం చేతులెత్తేయడంతో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## అణ్వాయుధ ప్రయోగం తీవ్ర తప్పిదమే

### రష్యాను హెచ్చరించిన అమెరికా అధ్యక్షుడు జో బైడెన్



**వాషింగ్టన్, అక్టోబరు 27:** ఉక్రెయిన్‌పై భీకర యుద్ధం కొనసాగిస్తోన్న రష్యా అణ్వాయుధాలను ప్రయోగించవచ్చనే ఆందోళనలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో ఐరోపాలోని అతిపెద్ద అణు విద్యుత్తు కర్మాగారంలో రష్యా బలగాలు రహస్యంగా పనిచేస్తున్నాయని, ఆ కసరత్తు అంతా డర్టీ బాంబును ప్రయోగించడానికేనని ఉక్రెయిన్ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో ఒకవేళ ఉక్రెయిన్‌పై రష్యా అణ్వాయుధాలను ప్రయోగిస్తే అది తీవ్ర తప్పిదమే అవుతుందని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ హెచ్చరించారు. దాన్ని తప్పుదోవ పట్టించే ఆపరేషన్ అని చెప్పలేను. కానీ, ఉక్రెయిన్‌పై వ్యూహాత్మక అణ్వాయుధం ఉపయోగిస్తే రష్యా తీవ్రమైన తప్పు చేసినట్లే అని రష్యా డర్టీ బాంబు ప్రయోగంపై వైట్‌హౌస్‌లో విలేకరులు అడిగిన ప్రశ్నలకు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఈ విధంగా బదులిచ్చారు. దీనిపై మరింత స్పష్టతనిచ్చిన వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరైన్ జీన్ పెర్రీ ఉక్రెయిన్‌పై అణ్వాయుధాలను ఉపయోగించడం తీవ్ర తప్పిదమే కాకుండా అది తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందన్నారు. ఈ విషయంలో ఉక్రెయన్‌పై రష్యా చేస్తోన్న ఆరోపణలన్నీ అవాస్తవాలేనన్న ఆమె సాకుగా చూపడానికే పుతిన్ ప్రభుత్వం ఇలాంటి ఆరోపణలు చేస్తుందని ఉద్ఘాటించారు. ఏదేమైనా అణ్వాయుధాలను ప్రయోగించేందుకు రష్యా సిద్ధమవుతుందని అనుకోవడం లేదని, అయినప్పటికీ పరిస్థితులను అత్యంత క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని జీన్ పెర్రీ పేర్కొన్నారు. ఇక రష్యా, ఉక్రెయిన్ మధ్య శాంతి చర్చలపై స్పందించిన ఆమె వాటిపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీదే తుది నిర్ణయమన్నారు.

## ఫ్యాన్‌కు ఉరేసుకుంటున్న భార్యను విడియో తీసిన భర్త

### నిందితుడి అరెస్ట్

**కాన్పూర్, అక్టోబరు 27 :** ఉత్తర్‌ప్రదేశ్‌లోని కాన్పూర్‌లో అమానవీయ ఘటన జరిగింది. కళ్ల ముందే భార్య ఉరేసుకుంటుంటే అడ్డుకోకుండా ఫోన్లో వీడియో తీశాడు ఆమె భర్త. ఆ తర్వాత ఆ వీడియోను భార్య తరఫువాళ్లకు చూపాడు. దాంతో, ఈ సంఘటన వెలుగు చూసింది. మృతురాలి తల్లిదండ్రుల ఫిర్యాదుతో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. కాన్పూర్‌కు చెందిన సంజీవ్‌గుప్తా, శోభితాగుప్తాలకు నాలుగేళ్ల క్రితం వివాహం జరిగింది. వారికి మూడేళ్ల కూతురు కూడా ఉంది. ఇటీవల భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే మంగళవారం ఉదయం భార్యాభర్తలిరువురూ కాసేపు వాదులాడుకున్నారు. ఆ తర్వాత శోభిత బెడ్ రూంలోని ఫ్యాన్‌కు ఉరేసుకుంటానని బెదిరించింది. భర్త సంజీవ్ చలించలేదు. ఆమె నిజంగానే ఉరేసుకుంటున్నా అడ్డుకోకుండా తాపీగా వీడియో తీస్తూ కూర్చున్నాడు. చీరను మెడకు తగిలించుకొని చివరిసారి తనవైపు చూసిన శోభితతో..ఇదేనా నీ మనస్తత్వం..చాలా దరిద్రపు మనస్తత్వం. అంటూ సంజీవ్ కామెంట్ కూడా చేయడం గమనార్హం.



సంఘటన గురించి తెలియగానే శోభిత తల్లిదండ్రులు కూతురు ఉంటున్న ఇంటికి ఉరుకులుపరుగులమీద చేరుకున్నారు. అప్పటికే ఆమె చలనంలేకుండా పడిపోయింది. ఆస్పత్రికి తీసుకెళ్లగా..అప్పటికే చనిపోయిందని డాక్టర్లు వెల్లడించారు. ఏం జరిగిందని సంజీవ్‌ని నిలదీయగా..ఆమె తనతో వాదులాడుతూ ఆత్మహత్యకు పాల్పడ్డ వీడియోను చూపించాడు. ఉరేసుకుంటుంటే అడ్డుకోకుండా వీడియో ఎలా తీశావని అల్లుడిని వాళ్లు నిలదీశారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సంజీవ్‌ని అరెస్ట్ చేశారు. సోషల్ మీడియాలో ఇప్పుడీ వీడియో వైరల్‌గా మారింది. వీడియోసహా జరిగిన మొత్తం ఘటనపై దర్యాప్తు చేస్తామని ఎసిపి అనూప్‌సింగ్ తెలిపారు.

## పాశ్చాత్య దేశాల ఉపగ్రహాలను ధ్వంసం చేయగలం: రష్యా హెచ్చరిక



**మాస్కో, అక్టోబరు 27 :** యుద్ధంలో ఉక్రెయిన్‌కు అండగా నిలుస్తున్న పాశ్చాత్య దేశాలను రష్యా మరోసారి ఘాటుగా హెచ్చరించింది. ఉక్రెయిన్ దళాలకు సమాచార మందిస్తున్న పాశ్చాత్య దేశాల వాణిజ్య ఉపగ్రహాలను తాము ధ్వంసం చేయగలమని రష్యా సీనియర్ దౌత్యవేత్త ఒకరు హెచ్చరించారు. ఉక్రెయిన్ సైన్యానికి సమాచారం అందించేందుకు పాశ్చాత్య దేశాలు తమ ఉపగ్రహాలను వినియోగించడం అత్యంత ప్రమాదకర చర్య అని రష్యా విదేశాంగశాఖ డిప్యూటీ డైరెక్టర్ కాన్‌స్టాంటిన్ వొరోన్‌త్సోవ్ అన్నారు. అమెరికా, దాని మిత్ర దేశాలకు చెందిన వాణిజ్య ఉపగ్రహాలను వినియోగించినపుడు, తమ ప్రతీకార దాడులకు వాటిని చట్టబద్ధ లక్ష్యాలుగా ఎంచుకునే అవకాశం లేకపోలేదని వొరోన్‌త్సోవ్ తెలిపారు. అమెరికా, ఇతర దేశాలు తమ ఉపగ్రహాల సాయంతో రష్యా సేనల కదలికలను నమోదు చేయడం, ఛాయాచిత్రాలు తీయడం, రియల్‌టైంలో సమాచారాన్ని చేరవేయడంలాంటివి చేస్తున్నాయని రష్యా ఆరోపించింది. స్టార్‌లింక్ సాయంతో శత్రువుల కదలికలను కనిపెట్టి దాడులు చేయగలిగామని ఉక్రెయిన్ సైన్యం ఇప్పటికే ప్రకటించింది.


**PUBLIC NOTICE**

The General public are hereby informed that **SRI.SAMALA NARSIMHA REDDY** S/o. **SRI. SAMALA VEERA REDDY** aged about 40 years, Occ: Business, R/o.H.No.4-9-64, Plot No.57, Vijay Nagar Colony, Hayathnagar, Ranga Reddy District, Telangana State, has approached the Maradpally Branch, Shriram City Union Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person/s having any objection, right, claim, title, interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **SRI. SAMALA NARSIMHA REDDY** and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the piece of the House Bearing No.1-1/33, (Assessment No.33), consisting of One Room and Open Yard, admeasuring 210 Sq.yds. or 175.56 Sq.mts., A.C.C.Sheet Roof area 100 Sft., Situated at Kanumukkula Village and Grampan chayath, Bhoodan Pochampally Mandal, Yadadri Bhuvanagiri District, Regn. Sub-Dist: Bibingar, Regn.Dist: Nalgonda. Telangana State and bounded by: **NORTH:** C.C.Road, **SOUTH:** House of Gajji Ettaiah, **EAST:** C.C.Road, **WEST:** House of Mantipalli Ilaiah.

**Sd/- P.SRINIVASA RAO**
Advocate
Flat No.A-14, Ground Floor, Srinivasa Heights Apts, Uppal, Hyderabad-39,
**Cell: 9346666438.**

**PUBLIC NOTICE**

The General Public is hereby informed that our client Shriram City Union Finance Limited Shivam Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business **SRI. GANGAPURAM LINGASWAMI, S/O. GANGAPURAM RAMULU,** approached our client for finance and accepted to deposit his title deeds in respect of his property i.e. All that the piece and parcel of Open Plot no.255, in Survey Nos.687, 688, 691 & 692, admeasuring 300 Sq.Yards or equivalent to 250.8Sq.mtrs, (Vide L.P.No.140/2008/HRO), Situated at "Zonah's Pearl Valley" Malkapur Village, Choutuppal Revenue Mandal, Yadadri Bhongir District, G.P.Malkapur and Bounded as follows:- **NORTH:** Plot No.254. **SOUTH:** Plot No.256. **EAST:** 33'Wide Road. **WEST**: Plot No.248. towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will porceed with the transaction.

**Sd/- S.SRINIVAS RAO, A.SUPRIYA,**
Advocates
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hyderabad- 500 039
**Cell: 9948104019.**

**PUBLIC NOTICE**

The General Public is hereby informed that our client Shriram City Union Finance Limited Santosh Nagar Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business **SMT. PARVATHAM LAKSHMAMMA, W/O. PARVATHAM YADAGIRI,** approached our client for finance and accepted to deposit her title deeds in respect of his property i.e. All that the House bearing No.5-30, (Assessment No.589), Consisting of One Room and Open Place, admeasuring 163 Sq.Yards or equivalent to 136.26 Sq.mtrs, Situated at Pillaipally Village, Bhoodan Pochampally Mandal, Yadadri Bhuvanagiri Dist, under G.P.Pillaipally and Bounded as follows:-**NORTH:** C.C.Road. **SOUTH:** House of parvatham Ramulu. **EAST:** House of Eppa Lingaiah. **WEST:** House of Parvatham Mallaiah, towards security for the loan availed by her. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will porceed withthe transaction.

**Sd/- S.SRINIVAS RAO, A.SUPRIYA,**
Advocates
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hyderabad- 500 039
**Cell: 9948104019.**

**PUBLIC NOTICE**

The General public are hereby informed that **Smt. PANNEERU NAGAMANI W/o Sri. PANNEERU YADAIAH** aged about 38 years, Occ: Business, R/o. H.No.3-89, Chillapuram Village, Narayanapur Mandal, Yadadri-Bhuvanagiri District, Telangana State., has approached the Maredpally Branch, Shriram City Union Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person/s having any objection, right, claim, title. interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **Smt. PANNEERU NAGAMANI** and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the Open Land admeasuring 1573 Sq.yds. or 1315.03 Sq.mts.. in Survey No.230/ఆ/2, & Land admeasuring, 1573 Sq.yds., or 1315.03 Sq.mts., in Survey No.230/ఆ3, in total admeasuring 3146 Sq.Yds., or equivalent to 2630.05 Sq.mts., Situated at Chillapuram, Nayrayanapur Mandal, Yadadri Bhuvanagiri, Under Regn. Sub-Dist: Choutuppal, Regn. Dist: Nalgonda, Telangana State and bounded by North: Land of Panneru Yadaiah, South: Land of Arramanda Narayana Reddy, East: Land of Kummari Padmavathi pertains to West: Narayanapur to Shivannagudem Road.

**Sd/- P. SRINIVASA RAO**
**Advocate**
Flat No.A-14, Ground Floor, Srinivasa Heights Apts, Adarshnagar, Uppal, Hyderabad-39. Cell: **9346666438**

**PUBLIC NOTICE**

The General public is hereby informed that our client Shriram City Union Finance Limited Ibrahimpatnam Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business **Sri. Pallapu Anil, S/o. Pallapu Venkataiah,** approached our client for finance and accepted to deposit his title deeds in respect of his property i.e. All that the house bearing No.2-3, admeasuring 296 Sq.yards or equivalent to 247.49 Sq.Mtrs, having its plinth area 611.8 Sq.feet, with R.C.C. Roof, Situated at Anthampeta Village, Marriguda Mandal, Nalgonda District, under Anthampeta Grampanchayath and Bounded as follows:- NORTH: Eedamma Temple, SOUTH: House of Pallapu Yadagiri, EAST: Anthampeta to Narayanapur Road, WEST: Road, towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will proceed with the transaction.

**Sd/- S. SRINIVAS RAO A. SUPRIYA Advocates**
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hyderabad-500 039.
Cell: **9948104019**

**PUBLIC NOTICE**

The General public is hereby informed that our client Shriram City Union Finance Limited Shivam Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business **Smt. Neelakantam Vijaya W/o Lingaswamy,** approached our client for finance and accepted to deposit her title deeds in respect of her property i.e. All that the Part and Parcel of the Plot Bearing No.132, admeasuring 150 Sq.yards or equivalent to 125.40 Sq.Mtrs, in Survey No.124/ , 130/ , 131/ , 132/ , 133, 133/ and 134/ , Situated at Dwarakamaye, Phase-I, Yellagiri Village, Choutuppal Revenue Mandal under Yellagiri Gram Panchayat, Yadadri Bhongir District, under Yellagiri Gram Panchayat and Bounded as follows:- North: Plot No.131, South: Plot No.133, East: Plot No.113, West: 33' Wide Road, towards security for the loan availed by her. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will proceed with the transaction.

**Sd/- S. SRINIVAS RAO A. SUPRIYA Advocates**
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hyderabad-500 039.
Cell: **9948104019**

తెలంగాణ ప్రభుత్వం
**రోడ్లు మరియు భవనముల శాఖ**
**వామపక్ష ఉద్యమ ప్రభావిత ప్రాంతాలకు (RCPLWEA) రోడ్డు అనుసంధాన ప్రాజెక్టు 2022-23**
**టెండరును ఆహ్వానిస్తూ ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన**
**నేషనల్ కాంపిటేటివ్ బిడ్డింగ్**

1) దిగువ పనులకుగాను CE (R&B) D&P, LWE, RSW,QC, Admn.& RR NIT NO.2050/11/CE(D&P, LWE, RSW, QC, Admn.&RR)/LWE/EE/DEE/AEE2/2022-23 తేదీ: 26.10.2022 ద్వారా ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాం క్రింద RCPLWEA పథకానికి 2022-23 సం॥లో ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి. (ఎ) కుమరం భీం ఆసిఫాబాద్ (07 నం.లు) మరియు ములుగు (06 నం.లు) జిల్లాల్లో రోడ్డు పనులు. రోడ్డు పనులకు టెండర్ల స్వీకరణకు చివరి తేదీ: 07.11.2022న సా.4.00గం.లు లేదా అంతకంటే ముందు (బి) వంతెన పనులు (2.00 కోట్లకు పైబడినవి) భద్రాద్రి కొత్తగూడెం (1నెం) ములుగు (03 నం.లు) మరియు కుమరం భీం ఆసిఫాబాద్ (1 నం.) వంతెన పనులకు టెండర్ల స్వీకరణకు చివరి తేదీ మరియు సమయం 14.11.2022న సా.4.00గం.లు లేదా అంతకన్నా ముందు. (2) టెండరుదారులు టెండరు షెడ్యూళ్ళను ఇ-మార్కెట్ ప్లేస్ నుండి https://tender.telangana.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.

సం/-. చీఫ్ ఇంజనీరు (R&B) తరపున, D&P, LWE, RSW,QC, Admn.&RR
DIPR.No.2036-DP/CL/Advt/1/2022-23 తేదీ: 27.10.2022

## సూపర్‌స్టార్ గొప్పమనసు: బుర్రిపాలెంలో డిజిటల్ క్లాసులు



సూపర్‌స్టార్ మహేష్‌బాబు ప్రస్తుతం వరుస హిట్స్ తో కెరీర్‌లోస్టార్‌గా దూసుకుపోతున్న సంగతి తెలిసిందే..ప్రస్తుతం ఆయన త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో చేస్తున్న ఎస్ఎస్ఎంబి 28 మూవీ సెట్స్‌పై ఉంది.. ఈ మూవీని వచ్చేఏడాద ఏప్రిల్ 28న విడుదల చేయటానికి మేకర్స్ సన్నాహాలుచేస్తున్నారు. ఇదిలా ఉంటే సూపర్‌స్టార్ మహేష్‌బాబుకు గొప్పమనసు ఉందనే విషయం తెలిసిందే . ఎందరో చిన్నారులకు అవసరమైన గుండె చికిత్సలను ఆయన చేయిస్తూ తన మానవతాదృక్పధాన్ని ఎప్పటికపుడు చాటుకూంటూనే ఉన్నారు.తండ్రి కృష్ణ మాదిరిగానే తన సంపాదనలో కొంత భాగాన్ని సేవాకార్యక్రమాలను వినియోగి స్తున్నారు.. ఇప్పటికే నెలకొల్పిన మహేష్‌బాబు ఫౌండేషన్ ద్వారా అనేక మంది చిన్నారులకు గుండె శస్త్రచికిత్సలు చేయిస్తున్నారు. తాజాగా ఆయన దత్తత తీసుకున్న తండ్రి స్వగ్రామం గుంటూరు జిల్లా తెనాలికి సమీపంలోని బుర్రిపా లెంలోని పాఠశాలలో డిజిటల్ శిక్షణా తరగతులు ప్రారంభించారు.. ఇందుకు సహకరించిన స్కూల్ ప్రిన్సిపాల్, టీచర్లు, యాజమాన్యంకు మహేష్ ఫౌండేషన్ ప్రత్యే కంగా సోషల్ మీడియా ద్వారా కృతజ్ఞతలు తెలిపింది..





## గ్రాండ్‌గా 'యశోద' ప్రమోషన్స్



సమంత ప్రధాన పాత్రలో నటించిన యాక్షన్ థ్రిల్లర్ 'యశోద' . ఇటీవల విడుదలైన టీజర్‌కు అనూహ్య స్పందన వచ్చిన సంగతి తెలిసిందే.. దీంతో సినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ట్రైలర్ కోసం ఆడియెన్స్ వెయిట్ చేస్తున్నారు. కాగా వారి ఆసక్తి పెంచేలా పాన్ ఇండియా హీరోలతో ట్రైలర్ విడుదలకు ప్లాన్‌చేస్తున్నారు. నవంబర్ 14న ఈసినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. యశోద ట్రైలర్‌ను ఆక్టోబర్ 27న విడుదల చేశారు.. తెలుగులో హీరో విజయ్ దేవరకొండ, తమిళంలో సూర్య, కన్నడలో రక్షిత్‌శెట్టి, మలయాళంలో దుల్కర్ సల్మాన్, హిందీలో వరుణ్ ధావన్ విడుదల చేశారు.. శ్రీదేవి మూవీస్ పతాకంపై నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మించారు.. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో యశోద విడుదల కానుంది.. చిత్ర నిర్మాణంలో ఖర్చుకు వెనుకాడనట్టి ప్రమోషన్స్ కూడ రొటీన్‌కు భిన్నంగా పాన్‌ఇండియా ఇమేజ్‌కు ఏమాత్రం తగ్గకుండా వినూత్నంగా దర్శకులు హరి, హరీష్ నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్వహిస్తున్నారు.. సమంత, వరలక్ష్మి శరత్‌కుమార్, ఉన్ని ముకుందనన, రావురమేష్ , మురళీ శర్మ, సంపత్‌రాజ్, శత్రు, మధురిమ, కల్పికా గణేష్, దివ్య శ్రీపాద , ప్రియాంకా శర్మ తదితరులు నటిస్తున్నారు. మణిశర్మ సంగీతం అందిస్తున్నారు.

## ఎన్టీఆర్ పురస్కారానికి ఎల్.విజయలక్ష్మి ఎంపిక





బాలనటిగా 'సిపాయి కూతురు'చిత్రంలో తెలుగు ఇండస్ట్రీకి పరిచయమై ఆ తర్వాత జగదేకవీరుని కథ , ఆరాధన, గుండమ్మకథ, నర్తనశాల, పూజాఫలం, బొబ్బిలియుద్ధం, రాముడు-భీముడు, భక్తప్రహ్లాద వంటి సినిమాల్లో నటించి ప్రేక్షకులను ఉర్రూతలూగించి ఎన్నో అద్భుతాలు సృష్టించిన అలనాటి అందాల తార ఎల్.విజయలక్ష్మి.. 50ఏళ్ల క్రితం పెళ్లిచేసుకుని సినిమా ఇండస్ట్రీకి దూరంగా ఉన్నారు. అప్పట్లో సీనియర్ ఎన్టీఆర్‌తో సుమారు 15 సినిమాలకు పైగా నటించారు.. అప్పట్లో ఆమె సినిమాల్లో ఆమె నాట్యం ఇప్పటికీ పలువురి ఆదరణ పొందుతూనే ఉంటుంది.. 50 ఏళ్ల తర్వాత మళ్లీ తొలిసారిగా ఆంధ్రాప్యారిస్, కళలకు కాణాచి తెనాలిలో జరుగుతున్న నటుడు ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో ఆమె హాజరుకావటానికి రావటం విశేషం. తెనాలిలో జరిగే ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా రోజుకొక సినిమా చొప్పు ఎన్టీఆర్ నటించిన అన్నిసినిమాలు ఏడాది పాటు ఇక్కడి పెమ్మసాని థియేటర్ (రామకృష్ణా)లో ప్రదర్శిస్తున్న సంగతి తెలిసిందే.. ఇక్కడ జరిగే కార్యక్రమానికి ప్రతి నెలా ఎన్టీఆర్ కుటుంబం నుంచి ఒకరు పాలొంటారు. ప్రతి నెలా ఎన్టీఆర్‌తో పనిచేసిన ఒక లెజెండరీ పర్సన్కుఉ ఈ అవార్డు, గోల్డ్‌మెడల్ ప్రదానం చేస్తున్నారు.. ఈనెల ఎన్టీఆర్ పురస్కారానికి అలనాటి తార, ఎల్.విజయలక్ష్మి ఎంపికయ్యారు.. ఈసందర్భంగా అమెరికాలో స్థిరపడిన ఎల్.విజయలక్ష్మి ప్రత్యేకంగా ఈ అవార్డు స్వీకరించేందుకు ఇన్నేళ్ల తర్వాత అందునా తెనాలికి రావటం కొసమెరుపు.. అయితే ఎల్.విజయలక్ష్మి తెనాలి రావటం పట్ల ప్రేక్షకాభిమానులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు. ఆ మరుసటి రోజు అక్కడి థియేటర్‌లో జగదేకవీరుని కథ, రాముడు-భీముడు సినిమాల్లో తనకు నచ్చిన ఒక సినిమాను ప్రేక్షకాభిమానులతో కలిస చూడబోతున్నారు. ఇదిలా ఉండగా ఈకార్యక్రమానికి గౌరవాధ్యక్షునిగా నందమూరి బాలకృష్ణ, అధ్యక్షునిగా ఆలపాటి రాజేంద్రప్రసాద్, కార్యనిర్వాహక అధ్యక్షునిగా బుర్రా సాయిమాధవ్ వ్యవహరిస్తున్నారు.

## మైసూర్‌లో కీలక షెడ్యూల్ కంప్లీట్




అక్కినేని నాగచైతన్య, వెంకట్ ప్రభు క్రేజీ కాంబినేషన్‌లో ఎన్‌సి 22గా తెరకెక్కుతున్న చిత్రం ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటోంది.. తాజాగా ఈచిత్రం తారాగణాన్ని మేకర్స్ ప్రకటించారు కూడ..ప్రతిభ కలిగిన సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంపై అభిమానుల్లో అంచనాలు పెరిగాయి.. తాజా సమాచారం ప్రకారం రీసెంట్‌గా సెట్స్ పైకి వెళ్లిన ఈచిత్రం మైసూరులో కీలక షెడ్యూల్‌ను కంప్లీట్ చేసుకుంది.. ఈ షెడ్యూల్‌లో నాగచైతన్యకు సంబంధించిన కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. మైసూరులోని అందమైన లొకేషన్లలో ఈ షెడ్యూల్‌ను పూర్తిచేశారు. ఈచిత్రంలోనాగచైతన్య పూర్తిగా భిన్నమైన గెటప్‌లో కన్పించనున్నారు. నాగచైతన్య కెరీర్‌లో అత్యంత భారీ చిత్రంగా ఎన్‌సి22 తెరకెక్కుతోంది.. శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ పతాకంపై శ్రీనివాసచిట్టూరి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఇళయరాజా, యువన్ శంకర్ రాజా సంగీతం అందించటం విశేషం..అబ్బూరి మాటలు అందిస్తున్నారు.. పవన్‌కుమార్ ఈప్రతిష్టాత్మక ప్రాజెక్టును సమర్పిస్తున్నారు.

## డిసెంబర్ 23న '18 పేజీస్'



ఇటీవలే కార్తికేయ-2 సినిమాతో హిట్ అందుకున్న నిఖిల్ సిద్దార్థ , అనుపమ పరమేశ్వరన్ మరోసారి '18 పేజీస్' సినిమాకు జతకట్టారు. ఈ నాస్టాలిజక్ రొమాన్స్‌ను పుష్ప దర్శకుడు సుకుమార్ రాశారు. ఇదేకాకుండా గతంలోకుమారి 21 ఎఫ్ చిత్రానికి కూడ కథను అందించారు.. ఆయన శిష్యుడు పల్నాటి సూర్య ప్రతాప్ దర్శకత్వం వహించారు.. ఈ 18పేజీస్‌ను సుకుమార్ రైటింగ్స్‌తో కలిసి జీఎ2 పిక్చర్స్‌పై బన్నీవాసు నిర్మించారు.. ప్రస్తుతం ఈసినిమా తుది దశకు చేరుకుంది. కొంచెం విరామం తర్వాత నిఖల్ 18 పేజీస్ సెట్‌కి తిరిగి వచ్చారు.. మరియు 18 పేజీస్ చివరి షెడ్యూల్ ఇటీవల ప్రారంభమైంది.. చిత్రీకరణ అద్భుతంగా సాగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా ఈసినిమాను డిసెంబర్ 23న విడుదల చేయటానికి ప్లాన్ చేస్తున్నారు. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పిస్తున్నారు.

## 'రుద్రవీణ' ప్రీరిలీజ్ ఈవెంట్



రాగుల గౌరమ్మ సమర్పణలో సాయి విల సినిమాస్ పతాకంపై శ్రీరామ్, ఎల్సా, శుభశ్రీ హీరోహీరోయిన్లుగా మధుసూదన్‌రెడ్డి దర్శకత్వంలో రాగుల లక్ష్మణ్, రాగుల శ్రీను సంయుక్తంగా నిర్మించిన చిత్రం రుద్రవీణ.. ఈచిత్రం నుంచి వచ్చిన ట్రైలర్, టీజర్, పాటలకు మంచి స్పందన వచ్చింది.. అన్ని కార్యక్రమాలుపూర్తిచేసుకుని ఈనెల 28న ఈచిత్రం ప్రేక్షకులముందుకు రాబోతోంది. ఈసందర్భంగా హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. నిర్మాత రాగుల లక్ష్మణ్ మాట్లాడుతూ, ఇందులో ముగ్గురు అమ్మాయిలు చాలా కష్టపడి చేశారన్నారు. రఘు కుంచె అద్భుతమైన నటన కనబర్చారన్నారు. హీరోకు ఈసినిమాతో మంచి పేరొస్తుందని అన్నారు. కొత్తగా మనం ఎపుడూ చూడని కథ ఇందులో ఉంటుందని, సినిమా చాలా బాగా వచ్చిందన్నారు.. ఈనెల 28న ప్రేక్షకులముందుకు వస్తోందని అందరూ ఆదరించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో మరో నిర్మాత రాగుల శ్రీను, నటుడు, సంగీత దర్శకుడు రఘు కుంచె, చిత్ర దర్శకుడు మధుసూదన్‌రెడ్డి, హీరో శ్రీరామ్ నిమ్మల, హీరోయిన్స ఎల్సా, శుభశ్రీ, జగదీష్, గెటప్ శ్రీను, శ్రీని ఇన్ఫ్రా శ్రీను, తదితరులు మాట్లాడారు.




## 'రామ్ సేతు'లో నటించానంటే .. నమ్మలేకపోతున్నా: జయశ్రీ రాచకొండ





నేను వారం రోజులు షూటింగ్ చేసినా.. నేను చేసిన సీన్స్ అన్నీ కథు అత్యంత కీలమైనవేనని తెలిసినా..ఎడిటింగ్‌లో ఎగిరిపోతాయేమోననే శంక వెంటాడుతూ ఉండేది.. ట్రైలర్‌లో మెరిసినపుడు తెగ మురిసిపోయినా..నా అదృష్టం మీద నాకు అనుమానం కలుగుతూనే ఉండేది.. కానీ ఇపుడు సినిమా చూసినవాళ్లు పంపిస్తున్న స్క్రీన్‌షాట్స్, కాంప్లిమెంట్స్‌తో ఉక్కిరి బిక్కిరి అయిపోతున్నాను.. అని చెబుతున్నారు లాయర్ టర్న్‌డ్ లీడింగ్ యాక్ట్రెస్ జయశ్రీ రాచకొండ... హిందీలో అసాధారణ విజయం సాధించిన కార్తికేయ-2 లో నటించి మెప్పించిన జయశ్రీ.. అక్షయ్‌కుమార్ తాజా చిత్రం రామ్‌సేతు లోజడ్జి పాత్రలో నటించారు.. ఆ పాత్రను షేర్ చేసుకో వటం ఇప్పటికీ ఓ కలగానే ఉందని చెప్పారామె.. ఈచిత్రం దీపావళికి తనకు లభించిన అత్యంత విలువైన కానుకగా పేర్కొన్నారు. జయశ్రీ నటిస్తున్న లీగల్లీ వీర్, మిస్టర్ వర్క్‌ఫ్రమ్ హోం' మనసున ఉన్నది చెప్పాలని ఉంది.. బ్రేకింగ్ న్యూస్ సల్మాన్‌ఖాన్ బావమరిది ఆయుష్ శర్మ దర్శకత్వం వహిస్తున్న డాక్టర్ రెహానా తదితరల చిత్రాలు వివిధ దశల్లో ఉన్నాయి. అంతేకాదు ఈమె పలు యాడ్స్ ఫిల్మ్‌లలో కూడా నటిస్తూ సాగుతున్నారు.

## ఇది శాంపిల్ మాత్రమే...'వీరసింహారెడ్డి'పై థమన్ కామెంట్






టాలీవుడ్ స్టార్ హీరో నందమూరి బాలకృష్ణ హీరోగా శ్రుతిహాసన్ హీరోయిన్‌గా తెరకెక్కుతున్న తాజా చిత్రం వీరసింహారెడ్డి.. గోపీచంద్ మలినేని తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీని ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. ఎస్‌థమన్ సంగీతం అందిస్తు న్నారు. ప్రారంభం నుంచి అందరిలో మంచి అంచనాలు ఏర్పరచిన ఈ మూవీ 2023 సంక్రాంతి కానుకగా విడుదల కానున్న సంగతి తెలిసిందే. ఇటీవల రిలీజ్ చేసిన ఫస్ట్‌లుక్ పోస్టర్, టీజర్ మూవీపై ఇప్పటివరకు ఉన్న అంచనాలను అమాంతం పెంచేశాయని చెప్పాలి.. ఈ మూవీ టీజర్ బ్యాగ్రౌండ్ స్కోర్‌ను కట్‌చేసి మ్యూజిక్ డైరెక్టర్ థమన్ బీజీఎం అదిరిపోయిందని ఆయన్ని ట్యాగ్ చేస్తూ బాలకృష్ణ ఫ్యాన్ ఒకరు ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. అనంతరం ఆ పోస్ట్‌పై స్వయంగా థమన్ స్పందించారు. ఇది జస్ట్ శాంపిల్ మాత్రమే అని, రేపుథియేటర్లు మూవీ దెబ్బకు షేక్ అవ్వటం ఖాయం అని, కొన్ని సీన్స్ చూశాను. వామ్మో అంటూ పోస్ట్‌చేశారు.. ఎదురుచూస్తున్నారు.

## నెవ్వర్ బిఫోర్ లుక్‌లో.. కొత్త చిత్రం



యంగ్ హీరో నైట్రో స్టార్ సుధీర్‌బాబు హీరోగా పలు ఆసక్తికరమైన ప్రాజెక్టులు చేసుకుంటూ కెరీర్‌లో దూసుకుపోతున్నారు. ఇపుడు తన కెరీర్‌లో 18వ సినిమానుమేకర్స్ తాజాగా అనౌన్స్ చేశారు. ఈచిత్రానికి జ్ఞానసాగర్ దర్శకత్వం వహిస్తున్నారు.. ఈ చిత్రంలో సుధీర్‌బాబు మంచి నెవర్ బిఫోర్ లుక్‌లో కన్పించనున్నట్టు ఆసక్తికరమైన అప్‌డేట్ ఇచ్చారు.. అక్టోబర్ 31న నుంచి మాస్ సంభవం అంటూ మరో ఇంట్రెస్టింగ్ అంశం రివీల్ చేశారు. ఈ అనౌన్స్‌మెంట్‌పై రిలీజ్ చేసిన పోస్టర్ కూడ ఆసక్తిగా ఉందని చెప్పాలి.. ఒక పోస్ట్ కార్డుపై కొన్ని డిటెయిల్స్ పక్కన గన్స్ పాతకాలపునోటు ఇవన్నీచూస్తుంటే ఈచిత్రం ఒక పీరియాడిక్ డ్రామాగా అన్పిస్తోంది. ఇక ఈచిత్రానికి సుమంత్ జి.నాయుడు నిర్మాణం వహిస్తున్నారు. ఈచిత్రంపై మరిన్ని అప్‌డేట్స్ త్వరలో ఇవ్వనున్నామని మేకర్స్ తెలిపారు.




## ఎస్వీ కృష్ణారెడ్డి కమ్‌బ్యాక్ అని గట్టిగా చెప్పవచ్చు: శేఖర్ కమ్ముల

స్టార్ డైరెక్టర్ ఎస్వీకృష్ణారెడ్డి తాజాగా తెరకెక్కిస్తున్న చిత్రం 'ఆర్గానిక్ మామ-హైబ్రిడ్ అల్లుడు'.. నటకిరిటీ డాక్టర్ రాజేంద్రప్రసాద్, మీనా ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు. కె.అచ్చిరెడ్డి సమర్పిస్తున్నారు. అమ్ము క్రియేషన్స్ , ప్రఖ్యాత బ్యానర్ కల్పన చిత్ర పతాకంపై శ్రీమతి కోనేరు కల్పన నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో బిగ్‌బాస్ ఫేం సోహెల్, మృణాళిని జంటగా నటిస్తున్నారు. ఇతర ముఖ్యపాత్రల్లో సినీ పరిశ్రమలోని ప్రముఖ నటులు అందరూ నటిస్తున్నారు.. ఎపుడూ తన చిత్రాలకు కథ, స్క్రీన్‌ప్లే, సంగీతం, దర్శకత్వం వహించే ఎస్వీకృష్ణారెడ్డి ఈచిత్రానికి మాటలు రాయటం విశేషం.. షూటింగ్ శరవేగంగా పూర్తిచేసుకుంది.. ఈచిత్రం ట్రైలర్, టీజర్ లాంచ్ ను హైదరాబాద్‌లో ప్రసాద్ ల్యాబ్స్‌లో నిర్వహించారు. ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ముల ట్రైలర్, టీజర్లను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కృష్ణారెడ్డిగారి సినిమాలంటే ఒక రిలీఫ్ అన్నారు. అన్నివర్గాలప్రేక్షకులకు కావాల్సిన అంశాలన్నీ ఉంటాయన్నారు.. చాలా సంతోషంగా ఉందన్నారు. ట్రైలర్ చూసిన తర్వాత కృష్ణారెడ్డిగారు కమ్‌బ్యాక్ అని గట్టిగా చెప్పవచ్చు అన్నారు. ఆయన మరిన్ని సినిమాలు చేయాలని కోరుకుంటున్నానని అన్నారు. ప్రముఖ నిర్మాత



సి.కల్యాణ్ మాట్లాడుతూ, ఈసినిమా అందరికీ హిట్ ఇస్తుందని ఆశిస్తున్నానని అన్నారు. ఎస్వీకృష్ణారెడ్డి మాట్లాడుతూ, ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రావటానికి రెడీ అయ్యిందన్నారు. ఇప్పటిదాకా 40 సినిమాలు చేశానని, ఈసినిమా నిర్మాత కల్పనగారి డెడికేషన్, ప్లానింగ్ చూసిన తర్వాత ఈప్రొడక్షన్ హౌస్ నా కెరీర్‌లో ది బెస్ట్ అని చెబుతున్నానని అన్నారు. ఈసినిమా విషయంలో అచ్చిరెడ్డిగారికి, నిర్మాత కల్పనగారికి థాంక్స్ చెప్పాలన్నారు. ఇంత మంది మనుషులు నాచుట్టూ ఉంటే నా నుంచి ఒక పెద్దహిట్ ఎందుకు రాకుండా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో చ్రిర సమర్పకుడు, ప్రముఖ నిర్మాత కె.అచ్చిరెడ్డి, హీరో సోహెల్, నటుడు ఆలీ, తుమ్మలపల్లి రామసత్యనారాయణ, దర్శకుడు, పంపిణీదారుడు ముత్యాల రాందాస్, నటి హేమ, నిర్మాతల మండలి కార్యదర్శి ప్రసన్నకుమార్ మాట్లాడారు. ఈచిత్రంలోసునీల్, కృష్ణభగవాన్, సన, ప్రవీణ్, సప్తగిరి, అజయ్‌ఘోష్, రాజా రవీంద్ర, సురేఖవాణి, పృధ్వీ, చలాకీ చంటి, సూర్య, తదితరుల నటిస్తున్నారు.

# సేవచేయడం బాధ్యతగా భావిస్తా..



డబ్బులేక చదువులు ఆగిపోతున్నాయంటే తక్షణమే ఆర్థిక సాయం చేస్తారు. స్వయం ఉపాధితో కుటుంబానికి ఆసరాగా నిలవాలనుకునే ఏ ఇల్లాలికైనా చేయూతనిస్తారు. సుదూరాల నుంచి చికిత్స కోసం నగరానికి వచ్చే చిన్నారుల ఆకలి బాధల్నీ తీరుస్తారు. అనారోగ్యం, ఆపద, అత్యవసరం.. కష్టం ఏదైనా తనను సంప్రదించేవాళ్లని ఖాళీ చేతులతో పంపరు నెల్లూరుకు చెందిన షేక్ పర్వీన్. ఓ సాధారణ ఇల్లాలు ఇవన్నీ ఎలా చేయగలుగుతున్నారంటే..

పిల్లల జీవితంలో స్థిరపడ్డారు.. ప్రభుత్వోద్యోగిగా భర్త షౌకత్ హుస్సేన్ పదవీ విరమణ తర్వాత సొంతూరు నెల్లూరు చేరుకున్నారు. మక్కాకూ వెళ్లొచ్చారు. కానీ తన జీవితం అక్కడితో ఆగిపోకూడదనుకున్నారు.

పరోపకారంలోనే సంతృప్తి.

స్వచ్ఛమైన ప్రేమ దొరుకుతాయని భావించి.. భర్తతో, పిల్లలతో ఆ మాటే చెప్పారు. అద్దెలూ, భర్త పెన్షన్‌లో కొంత భాగం ఇస్తేసేవ చేస్తాననడంతో వారూ సరేనన్నారు. 'ప్యూర్ స్మైల్' పేరుతో తన సేవా కార్యక్రమాల్ని 2017లో ప్రారంభించారు పర్వీన్. ప్రచార ఆర్భాటం లేకుండా అవసరం ఉన్నవారికి సాయం చేసుకోవడం మొదలుపెట్టారు. అందుకు మొదట నగరంలోని మురికివాడల్ని ఎంచుకున్నారు. టైలరింగ్ నేర్చుకున్నా కుట్టు మిషన్ కొనుక్కోలేకపోతున్నామని చాలామంది చెప్పడంతో వారికి మిషన్లు కొనిచ్చారు. 'జీవనజ్యోతి' పేరుతో ఇప్పటి వరకూ రూ.14 లక్షలతో 200 మందికి కుట్టుమిషన్లు ఇచ్చారు. త్వరలో కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తానంటారు పర్వీన్. టిఫిన్ దుకాణం పెట్టుకునేవారికి గ్రైండర్లు కూరగాయలూ, పండ్ల దుకాణాలు నడపాలనుకునేవాళ్లకి తోపుడు బండ్లు అందించారు. అక్కడ చాలామంది అర్ధాకలితో రోజులు గడుపుతుంటారని తెలుసుకున్నారు. అందుకే కుటుంబ సభ్యుల, బంధువుల పుట్టినరోజులూ, పెళ్లిరోజుల సందర్భంగా బస్తీల్లోనే అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటుచేస్తుంటారు. వారంలో మూడు రోజులు.. రోజూ కనీసం 100 మంది ఆకలి తీరుస్తున్నారు. లాక్‌డౌన్ సమయంలో 50 రోజుల పాటు వందల మందికి అన్నదానం చేశారు. గతేడాది నెల్లూరులో వరదలు వచ్చినప్పుడు ఆహార పొట్లాలు వంట సామగ్రి, దుస్తులు అందించి ఉదారతను చాటుకున్నారు. నెల్లూరు రెడ్‌క్రాస్‌లో తలసీమియా విభాగానికి కో కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు సర్వీన్. దాదాపు 100 మంది చిన్నారులకు నెలలో రెండుసార్లు రక్తమార్పిడి సదుపాయాన్నీ, చికిత్సనీ అందిస్తోంది రెడ్‌క్రాస్. విడతలుగా వారంలో మూడు రోజులు రక్తం ఎక్కించుకునేందుకు చిన్నారులు వస్తారు. వారితోపాటు తల్లిదండ్రులూ. వీరందరూ మధ్యాహ్న భోజనానికి ఇబ్బంది పడటం చూసి.. సొంత ఖర్చులతో అందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. నెలలో ఒకరోజు చెన్నైకు చెందిన డాక్టర్ రమ్య అక్కడకు వచ్చి పిల్లల్ని పరీక్షిస్తారు. ఆ ఒక్కరోజే దాదాపు 50 మంది పిల్లలు వస్తారు. ఆ రోజు ఆహారంతోపాటు నిరుపేద కుటుంబాల చిన్నారులకు మందుల్నీ అందిస్తారు. వీటికి నెలకు రూ.30వేల ఖర్చవుతుంది. గత రెండేళ్లుగా ఈ సేవల్ని అందిస్తున్నారు పర్వీన్. స్వర్ణదీపం, కారుణ్య, విశ్వవెలుగు..లాంటి దివ్యాంగుల ఆశ్రమాలకు వాషింగ్ మెషీన్లు, ఫ్రిజ్‌లూ, ఫ్యాన్లూ, సిసి కెమెరాల్లాంటివి అందించారు. తల్లిదండ్రులు చనిపోవడంతోనో, మరో కారణంతోనో చదువులు ఆగిపోతున్నాయంటే వెంటనే ఆదుకుంటారు. ఉన్నత చదువులు చదివే పేద విద్యార్థులకు ల్యాప్‌టాప్‌ల్లాంటివి కొనిస్తారు. ఇలా సాయం కోరి వచ్చే ప్రతి ఒక్కరికీ కాదనకుండా అండగా నిలుస్తారామె.

**బాధ్యతగా భావిస్తా...** 'మావారి రిటైర్మెంట్ తర్వాత.. లేనివారికి సాయపడే కొత్త బాధ్యతని దేవుడు అప్పగించాడని భావిస్తా. సేవాకార్యక్రమాలకు కుటుంబ సభ్యులూ, బంధుమిత్రుల నుంచి తప్ప ఇతరుల నుంచి విరాళాలు తీసుకోను. రంజాన్ మాసంలో జకాత్ రూపంలో రూ.లక్షలు సాయం అందిస్తాం. సుకన్య సమృద్ధి యోజన కింద పొదుపు చేసేందుకు 30 మంది పేదింటి ఆడపిల్లలకు ఏటా రూ.వెయ్యి చొప్పున అందిస్తున్నా. ముందుందు నా సేవల్ని విస్తృతం చేస్తా. సాయం అందుకున్నవారి పెదాలపైన ఒక స్వచ్ఛమైన నవ్వు కనిపిస్తుంది. అదే మరింత మందికి సాయపడేందుకు ప్రేరణ కలిగిస్తుంది. అందుకే మా సేవా కార్యక్రమాలకు ప్యూర్‌స్మైల్ అని పేరు పెట్టా.' ❑



# వారానికోసారైనా ఇలా చేయాలట !

రోజూ అందం, ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టే సమయం ఉండకపోవచ్చు. కానీ వారానికి ఒక్కసారైనా ఈ విషయాలపై కొంత సమయం కేటాయించాలంటున్నారు నిపుణులు.

- వారానికి ఒక్కసారైనా హెర్బల్ నూనెలతో శరీరానికి మర్దన చేసుకోండి. దీనివల్ల ఒత్తిడి తగ్గుతుంది. చర్మం కాంతివంతంగా మారుతుంది.
- తీరిక దొరికనప్పుడల్లా ముఖంలో పేరుకున్న మృతకణాలను తొలగించుకునేందుకు స్క్రబ్ చేసుకుంటాం. అలానే వారానికోసారైనా శరీరం మొత్తానికి అంటే.. వీపు, మెడ, కాళ్లకు కూడా స్క్రబ్ అవసరం. డీప్ క్లెన్సింగ్ మిల్క్‌ని అందుకోసం ఉపయోగించవచ్చు. పాలు పంచదార వంటి సహజసిద్ధమైన పదార్థాలనూ వాడచ్చు.
- చర్మంపై మృతకణాలు పోయి నిగారింపు రావాలంటే కనీసం అప్పుడప్పుడు ముఖానికి ఫేషియల్ అవసరం. అలాగని పార్లర్‌కే వెళ్లాలని లేదు. ఇంట్లో పండ్ల గుజ్జుతో కూడా ప్యాక్‌లు వేసుకోవచ్చు. తద్వారా ట్యాన్ పోయి ముఖం తాజాగా కనిపిస్తుంది. ❑

# కంటికింద వలయాలకు కాఫీ సీరం..

ముఖవర్చస్సును తగ్గించే కంటికింద వలయాలు, వాపు, నలపుదనం వంటివాటిని వీలైనంత త్వరగా దూరం చేయాలి. లేదంటే ఇవి శాశ్వత మచ్చలుగా మారే ప్రమాదం ఉంద. ఇంట్లోని పదార్థాలతోనే వీటిని మటుమాయం చేయొచ్చు అంటున్నారు నిపుణులు.



పావుకప్పు కాఫీగింజలకు పావుకప్పు బాదంనూనె, రెండు చెంచాల గ్రేప్‌సీడ్ ఆయిల్ లేదా ఆలివ్ నూనె కలపాలి. ఈ మిశ్రమాన్ని పొడి గాజుసీసాలో వేసి మూత పెట్టి, చల్లని ప్రదేశంలో ఉంచాలి. మధ్యలో రెండు మూడు రోజులకొకసారి నూనెలో కాఫీ గింజలు కరిగేలా బాగా షేక్ చేస్తుండాలి. రెండు వారాల తర్వాత మెత్తని వస్త్రంతో ఈ నూనెను వేరే పొడిగా ఉండే సీసాలోకి వడకట్టి చల్లని ప్రదేశంలో భద్రపరిస్తే నాలుగైదు వారాలు నిల్వ ఉంచుకోవచ్చు. ఈ సీరంను రాత్రి నిద్రపోయే ముందు కంటి కింద రాసి, మృదువుగా రుద్ది ఆరనివ్వాలి. కాఫీ గింజల్లో కెఫీన్ కంటి కింది వలయాలను వాపును పోగొట్టడానికి దోహదపడుతుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్ ముఖచర్మంలో పేరుకొనే ఫ్రీరాడికల్స్‌తో పోరాడి, చర్మాన్ని తాజాగా, మచ్చల్లేకుండా ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇందులో పుష్కలంగా ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు చర్మాన్ని బిగుతుగా చేస్తాయి. దీంతో కంటికింద వాపు మాయమవుతుంది. ఈ మిశ్రమంలో కలిపిన బాదంనూనె కంటికింద చర్మాన్ని కాంతింతంగా, మృదువుగా మార్చి నలుపుదనాన్ని దూరం చేస్తుంది. కంటి చుట్టుపక్కల ఏర్పడే సన్నని గీతలను తగ్గించి వృద్ధాప్య ఛాయలనుంచి సంరక్షిస్తుంది.

**కాఫీ పొడితో...** రెండు చెంచాల కాఫీపొడికి ఆరు చెంచాల బాదం నూనెతోపాటు రెండు విటమిన్ ఈ నూనెను కలపాలి. ఈ మిశ్రమాన్ని ఒక పొడి గాజుసీసాలో నింపి చల్లని ప్రదేశంలో ఉంచి రెండు రోజులకొకసారి బాగా కలపాలి. వారం రోజుల తర్వాత ఈ మిశ్రమాన్ని వడకట్టి పొడిసీసాలో భద్రపరచాలి. ఈ సీరంను రెండు వారాలు నిల్వ ఉంచుకోవచ్చు. రెండు చుక్కల సీరంను కంటికింద వలయాకారంలో మృదువుగా మర్దనా చేసి ఆరనివ్వాలి. ఇందులోని విటమిన్ ఈ కంటికింద చర్మ కణాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. వృద్ధాప్యఛాయలను త్వరగా రానివ్వదు. కంటి చుట్టూ ఉండే గీతలను మాయం చేసి చర్మాన్ని మృదువుగా చేస్తుంది. ❑

## చెలి చిట్కా



సూపు సిద్ధం చేస్తున్నప్పుడు అందులో కాస్త వెన్న లేదా పాలు జోడిస్తే భలే రుచిగా ఉంటుంది.

# వాల్‌నట్ హాల్వా

**కావాలసిన పదార్థాలు :**

వాల్‌నట్స్ – ఒక కప్పు, పంచదార– అరకప్పు, పాలు – అరకప్పు, నెయ్యి–4 టేబుల్ స్పూన్లు, కుంకుమ పువ్వు–చిటికెడు గార్నిషింగ్ కోసం సిల్వర్ ఫాయిల్



**వాల్‌నట్ హాల్వా తయారీ :** వాల్‌నట్స్‌ను బరకగా దంచుకోవాలి. పొడిచేసొకని పక్కనపెట్టుకోవాలి. ఒక గిన్నెలో పంచదార, పాలు, కుంకుమ పువ్వు వేయాలి. పంచదార కరిగి పొంగు వచ్చే వరకు వేడి చేసి, దించి పక్కన పెట్టాలి. ఆ తర్వాత మూకుడులో మూడు టేబుల్ స్పూన్ల నెయ్యి వేడి చేయాలి. అందులో వాల్‌నట్స్ పొడి వేసి, సన్నని మంట మీద బంగారు వర్ణంలోకి వచే ్చంత వరకు వేయించాలి. వేగిన తర్వాత దీనిలో పాల మిశ్రమం పోయాలి. రెండు నిమిషాలు బాగా కలపాలి. ఆ తర్తా మరో టేబుల్ స్పూన్ నెయ్యి కూడా వేసి కొద్దిసేపు బాగా కలుపుకోవాలి. అంచులు విడిచే వరకు ఉడికించుకోవాలి. నెయ్యి రాసిన పళ్ళెంలో ఈ మిశ్రమాన్ని పోసి చల్లారనివ్వాలి. దీనిపైన సిల్వర్ ఫాయిల్ అద్ది, ముక్కలుగా కట్ చేసుకుంటే వాట్‌నట్ హాల్వా రెడీ. ❑

# దీపారాధనకు వత్తులు ఎలా వెలిగించాలి?

'దీపం జ్యోతి పరబ్రహ్మ.. దీపం జో యతి మహేశ్వర.. దీపేన సాధ్యతే సర్వం, సంధ్యాదీపం నమోస్తుతే.. అంటూ దీపారాధన చేసి సకల దేవతలను పూజించడం మనందరికీ ఎలిసిన విధానమే దీపారాధన ఎతో శ్రేష్టమైనది. ఇది సకల శుభాలను కలిగిస్తుంది. జీవితంలోవెలుగులు నింపుతుంది. అందుకే ప్రతి ఒక్కరికీ దీపారాధన ఎలా చేయాలో తెలిసి ఉండాలి. మరి, దీపావళి సందర్భంగా దీపం ప్రాముఖ్యం గురించి, దీపారాధన గురించి కొన్ని విశేషాలు తెలుసుకుంది.



**దుర్గుణాలు దూరం..** దీపంలో ఉన్న నూనె మనలో దాగున్న అనేక దుర్గుణాలకి సంకేతం అంటారు పెద్దలు. అందులోని వత్తి మనలోని అజ్ఞానానికి ప్రతీక. ఎప్పుడైతే మనం భక్తి భావనతో మనలోని దీపాని ్న వెలిగిస్తామో.. ఎమ్మదిగా మనలోని అజ్ఞానం దహిస్తుంది. దుర్గుణాలన్నీ మాయమవుతాయి. అని నిగూఢంగా చెబుతుంది దీపం. అందుకే వెలిగే దీపాన్ని అజ్ఞాన తిమిరాలను తరిమే శక్తికి, కాంతికి సంకేతంగా భావిస్తారు.

**వత్తి..** ఎన్నో రకాలు దీపం వెలిగించడంలో వత్తిది ముఖ్యమైన పాత్ర. దీపంలోని వత్తుల్లో చాలా రకాలే ఉన్నాయి. అయితే ప్రధానంగా దూది, తామరపువ్వు కాండం, అరటి కాండంతో చేసిన ఒత్తులు మాత్రమే ఉపయోగిస్తారు. మనం దేవుడికి ఏ రకమైన వత్తితో దీపారాధన చేస్తున్నాం. అనే అంశం మీద మనకు అందే ఫలం ఆధారపడి ఉంటుందని పండితులు చెబుతారు. ▸ సాధారణంగా దీపారాధనకి ఎక్కువమంది ఉపయోగించేవి దూదితో చేసిన వత్తులు. దూదిని పేని ఈ వత్తులను తయారు చేస్తారు. వీటితో దీపారాధన చేయడం వల్ల అదృష్టం కలిసి వస్తుందం టారు. ▸ తామరపువ్వు కాండంతో చేసే వత్తిని వాడితే.. సిరి సంపదలకు, విద్యా జ్ఞానానికి రూపాలైన దేవతా మూర్తులు లక్ష్మి, సరస్వతుల కటాక్షాలు సిద్ధిస్తాయని పెద్దల నమ్మకం. ▸ జిల్లేడు పూలు ఎండిపోయాక వాటి గింజలతో పాటు ఉండే దూది లాంటి పదార్థంతో కూడా వత్తులు చేసుకోవచ్చు. దీంతో వత్తి వెలిగిస్తే వినాయకుడి ఆశీస్సులతో పాటు సంపూర్ణ ఆరోగ్యం సొంతమవుతుందట. ▸ పార్వతీ దేవిని ప్రసన్నం చేసుకోవాలంటే.. పసుపు వస్త్రంతో చేసిన వత్తులు మంచివి. వివాహ జీవితం సాఫీగా సాగాలని, పిల్లల సంక్షేమం కోసం ప్రార్థించే వాళ్లు ఎర్రని వస్త్రంతో దీపారాధన చేయాలి. దీనివల్ల దంపతుల మధ్య అవగాహన పెరిగి వివాహ జీవితం ఆప్యాయత, అనురాగాలతో కొనసాగుతుంది అంటారు పెద్దలు.

**ఒత్తులు సంఖ్య కూడా ముఖ్యమే..** దీపం వెలిగించడం మాత్రమే ముఖ్యం కాదు. ఎన్ని వత్తులతో వెలిగిస్తున్నామనే విషయాన్ని కూడా పరిశీలించుకోవాలి. ఎందుకంటే వీటి ద్వారానూ మనం పొందే ఫలితం మారుతుందని చెబుతారు పండితులు.

- ▸ ఒక ఒత్తితో దీపం వెలిగించిన వారికి విజయం సిద్ధిస్తుంది.
- ▸ రెండు ఒత్తుల దీపం ఇంట్లో, కుటుంబంలో సారస్యాన్ని పెంపొందించి శాంతి నెలకొనేలా చేస్తుంది. ▸ సంతాన ప్రాప్తి కలగాలంటే.. మూడు ఒత్తుల దీపంతోదైవాన్ని ఆరాధించాలి. ▸ నాలుగు ఒత్తులుతో చేసే దీపారాధన వల్ల పేదరికం దూరమవుతుంది.
- ▸ సంపద సిద్ధించాలంటే, ఐదు వత్తులతో దీపారాధన చేయడం శ్రేష్ఠం
- ▸ ఆరు ఒత్తులతో చేసే దీపారాధన వల్ల విజ్ఞానం ప్రాప్తిస్తుంది.

అయితే దీపారాధన ఎలాంటిదైనా సరే.. స్వచ్ఛమైన మనసుతో, సంపూర్ణ భక్తితో దేవుడికి మిమ్మల్ని మీరు అర్పించుకొని చేస్తే తప్పనిసరిగా ఫలితం ఉంటుంది. ❑

# కూర్చొనే పొట్ట తగ్గించేయండి !

తిన్నదంతా పొట్ట దగ్గరికే చేరుతోందని ఎన్నిసార్లు అనుకునుంటాం! గంటలకొద్దీ కుర్చీకే పరిమితమయ్యే ఉద్యోగినులకు ఈ సమస్య మరీ ఎక్కువ. పరిష్కారమూ కూర్చొనే సాధించేయండిలా..



- కుర్చీలో రెండు పాదాలూ నేలను తాకేలా కాస్త ముందుకు కూర్చోండి. వెనక్కి తిరిగి మాట్లాడుతుంటాం చూడండి. అలా శరీరాన్ని తిప్పాలి. అయితే తల, భుజాలు, నడుము మాత్రమే తిరగాలి. కాళ్లు నిటారుగానే ఉండాలి. ఒక్కోవైపు పది సెకన్ల చొప్పున ఉండాలి. రోజుకు పది సెట్లు చొప్పున చేస్తే చాలు.
- కుర్చీలో ముందుకు కూర్చొని మడమలు మాత్రమే నేలమీద తాకేలా కాళ్లు చాపాలి. కుర్చీని రెండు చేతులతో పట్టుకొని ముందుకు వీలైనంత వంగాలి. 20 సెకన్లపాటు అలాగే ఉండి. తిరిగి సాధారణంగా కూర్చోవాలి. ఇలా 15 సార్లు చేస్తే సరి. ❑



# రెండుపండ్లు.. మూడు కూరలతో..

రోజూ ఆహారంలో కనీసం అయిదు భిన్న రకాల కూరగాయలూ/ ఆకుకూరలూ, పండ్లూ తీసుకునేవారిలో అనారోగ్య సమస్యలు తగ్గ ఆయుష్షు పెరుగుతోందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి.



- ▸ రోజూ అయిదు విడతల్లో రెండే రకాల పండ్లూ, కూరగాయలు తీసుకునేవాళ్లతో పోల్చితే రెండు పండ్లూ, మూడు కూరగాయలు/ఆకుకూరలు తీసుకునేవాళ్లలో.. గుండె జబ్బుల ముప్పు 12 శాతం, క్యాన్సర్ ముప్పు 10 శాతం, శ్వాసకు సంబంధించిన సమస్యలు 35 శాతం తక్కువని పలు అధ్యయనాల్లో తేలింది.
- ▸ ఒక విడతలో 125 గ్రాముల కూరగాయలూ/పండ్లూ, లేదా 250 గ్రాముల ఆకుకూరల్ని సలాడ్‌లుగా ఎలా తీసుకున్నా.. రెండింటి నుంచీ సమాన మోతాదులో విటమిన్లు, ఖనిజాలూ, ఫైబర్ అందుతాయి. కానీ కూరగాయలూ, ఆకుకూరల్లో క్యాలరీలూ, చక్కెర నిల్వలు తక్కువ. అందుకే వీటికే ఎక్కువగా తీసుకోమంటున్నారు. ముఖ్యంగా టైప్–2 మధుమేహం ఉన్నవాళ్లు పండ్లకంటే కూడా వీటికే ప్రాధాన్యమివ్వాలం టున్నారు.
- ▸ పండ్లూ, కూరగాయల్లో నిత్యం భిన్నమైనవి తీసుకోవడం చాలా ముఖ్యమని చెబుతున్నారు. అలాంటప్పుడే శరీరానికి భిన్నమైన పోషకాలూ, యాంటీ ఆక్సిడెంట్లు అందుతాయి. దాదాపు అన్ని రకాల పండ్లూ, కూరగాయలూ ఆరోగ్యానికి మేలు చేసేవే. అయితే మొక్కజొన్న, బంగాళాదుంప, బఠానీ లాంటివాటిలో ఉండే అధిక గ్లైసమిక్ వల్ల శరీరంలో చక్కెర స్థాయులు పెరిగే ప్రమాదం ఉంది. కాబట్టి వీటికి తక్కువగా తీసుకోవాలి.
- ▸ తాజావీ, ఫ్రిజ్‌లో ఉంచినవీ, సాధారణ లేదా సేంద్రియ విధానంలో పండించినవి.. వేటినైనా తీసుకోవాలి. స్థానికంగా అందుబాటులో ఉండే వాటిలో ఏవి తీసుకున్నా మేలే.
- ▸ సలాడ్లగానే కాకుండా స్మూథీలూ చేసుకోవచ్చు. ఉడికించి తినొచ్చు. కూరలూ వండుకోవచ్చు. ఇలా ఏ రూపంలో తీసుకున్నా వాటితో ప్రయోజనాలుంటాయట. కొద్దిగా నూనెలో కలవడంవల్ల శరీరం విటమిన్లనీ, యాంటీ కాక్సిడంఎట్లనూ బాగా శోషించుకుంటుందనీ చెబుతున్నారు నిపుణులు. మరెందుకు ఆలస్యం 'రెండు, మూడు.. నూరు'ని మీ ఇంట్లోనూ అవలంబించేయండి. ❑

## ఆధ్యాత్మికం

# శుభాలందించే 'కార్తీకమాసం'

శివునికి ఎంతో ప్రీతికరమైన మాసం కార్తీకమాసం! ఈ మాసం ఆకాశదీపంతో ప్రారంభమవుతుంది. దేవాలయాలలో ద్వజస్తంభానికి తాడు కట్టి చిన్న పాత్రలో దీపం వెలిగించి పైకెత్తుతారు. దీపం ద్వజస్తంభంపై వెలుగులీనుతూ ఉంటుంది. కార్తీకమాసంలో వచ్చే ప్రతి రోజు శక్తివంతమైన రోజే. అయితే సోమవారాలకు అత్యంత ప్రాధాన్యత ఉంది. సోమవారం అంటే అభిషేక ప్రియుడికి పీతికరమైన రోజు కాబట్టి, ఆ రోజు చేసే అభిషేకాలకు పరమేశ్వరుడు ఎక్కువగా ఇష్టపడతాడట. అదే విధంగా ఈ మాసంలో వచ్చే ఏకాదశి, పున్నమి పరమ పవిత్ర దినాలు చెబుతారు. తెలుగు మాసాలలో కార్తీకమాసం ఎంతో పవిత్రమైనది. ఈ మాసంలో శివునికిచేసే పూజకి కొండంత ఫలం లభిస్తుంది.శక్తుల నమ్మకం, దీపారాధనలు, దానధర్మాలు, అన్నదానం అన్నీ కూడా అనంతమైన పుణ్యఫలాలను అందిస్తాయని చెబుతారు. కార్తీకమాసం శివాలయాలలో దీపారాధన చేయడం వలన ముక్కోటి దేవతలను పూజించిన పుణ్యం కలుగుతుందని భక్తుల విశ్వాసం. ఈ మసమంతా ఉపవాసాలు, అభిషేకాలు, వ్రతాలు, రపత్యేక పూజలు, దీపారాధనలతో గృహాలు, దేవాలయాలు కళకళ లాడుతూ ఉంటాయి. కార్తీకమాసంలో 'దీపం' ప్రత్యేకత అందరికీ తెలిసిందే! మహిళలు సమీప నదులలో దీపాలను వెలిగించి వదిలే దృశ్యం, దీపాల వరుస చూస్తుంటే, ఎంతో రమ్యంగా, నేత్రపర్వంగా, హృదయానందకరంగా ఉంటుంది. శివకేశవుల అనుగ్రహాన్ని పొందడానికి అవకాశం కలిగించే పవిత్రమైన మాసం కార్తీకమాసం. ఈ మాసంలో ఒకోంగ్కరోజు ఒక్కో విశేషాన్ని సంతరించుకుని కనిపిస్తుంది. కార్తీకమాసంలో మన పాటించే నియమాలే మనకు భగవంతుని అనుగ్రహం దక్కేలా చేస్తూ ఉంటాయి. కార్త్కీమాసంలో శివుడికి అభిషేకములు, మారేడు దళాలు సమర్పిం చినా శివ కటాక్షం లభిస్తుందంటారు. ఈ మాసంలో కార్తీక స్నానం, తులసి పూజ, శివకేశవుల స్తోత్ర పారాయణం, పూర్ణిమ ఏకాదశులలో చేసే శ్రీ సత్యనారాయణ వ్రతం అత్యంత శుభఫలాలు ఇస్తాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. శివునికి సోమవారం, రుద్రాక్షాలు, అభిషేకం, బిల్వపత్రం అంటే చాలా ఇష్టం. ఈ మాసంలో పంక్షాక్షరి నామాన్ని పఠిస్తే పాపాలన్నీ తొలగిపోతాయని, విబూధిని ధరిస్తే అనంత ఐశ్వర్యం కలుగుతుందని, రుద్రాక్షరాలను స్పర్శిస్తే శివుని అనుగ్రహం లభిస్తుందని భక్తుల విశ్వాసం. శివుడిని, శివతత్వాన్ని అర్థం చేసుకోవడం చాలా కష్టం. అయితే ఆయన అనుగ్రహం పొందడం మాత్రం చాలా సులభం.


**- కాయల నాగేంద్ర.**




# ఇకపై బిసిసిఐ పే ఈక్విటీ పాలసీ

## పురుష క్రికెటర్లతో సమానంగా మహిళా క్రికెటర్లకు చెల్లింపు

**న్యూఢిల్లీ:** క్రికెట్‌లో ఇక పురుష క్రికెటర్లతో సమానంగా మహిళా క్రికెటర్లకు మ్యాచ్‌ఫీజులు చెల్లించాలని క్రికెట్ అత్యున్నత నిర్ణాయక మండలి బిసిసిఐ నిర్ణయించింది. బిసిసిఐ గౌరవ కార్యదర్శి జైషా మాట్లాడుతూ కాంట్రాక్టులో ఉన్న భారత మహిళా క్రికెటర్లకు పే ఈక్విటీ పాలసీని అమలుచేస్తున్నట్లు చెప్పారు. దీనితో ఇపుడు పురుషులు, మహిళా క్రికెటర్లకు మ్యాచ్‌ఫీజు ఒకేవిధంగా ఉంటుంది. బిసిసిఐ వివక్షను రూపుమాపడంతో మొదటి అడుగు వేసినట్లు జైషా ప్రకటించారు. బిసిసిఐ మహిళాక్రికెటర్లకు పురుషులతోసమానంగా మ్యాచ్‌ఫీజు ఇకనుంచి చెల్లిస్తామని తెలిపారు. టెస్ట్‌క్రికెట్‌మ్యాచ్‌కోసం రుసుములు వరుసగా రూ.15 లక్షలు, వన్డే ఇంటర్నేషనల్ మ్యాచ్‌కి రూ.ఆరు లక్షలు, టి20 మ్యాచ్‌కి రూ.3 లక్షలుచెల్లిస్తామని తెలిపారు. బిసిసిఐ నిర్ణయాన్ని భారత మాజీ క్రికెటర్ హర్భజన్‌సింగ్‌ప్రశంసించారు. బిసిసిఐ ఇతర క్రీడాసంస్థలకు ఒక ప్రమాణం నిర్దేశించిందని, ఇది ఆటలో మహిళల భాగస్వామ్యం పెంచేందుకు దోహదంచేస్తుందనినిజంగా ఇదొక చరిత్రాత్మక మైలురాయి అని అన్నారు. మాజీ కెప్టెన్ మిథాలిరాజ్ బిసిసిఐ నిర్ణయంపై హర్సం ప్రకటించారు. ఇదొక మంచి రోజని దేశంలో మహిళల క్రికెట్ ప్రోత్సాహానికి ఇదొక చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. వచ్చే ఏడాది మహిళల ఐపిఎల్‌తోపాటు పే ఈక్విటీపాలసీ భారత్‌లోమహిళా క్రికెట్ కొత్తశకానికి నాందిపలికినట్లయిందని అన్నారు. 2020లో ప్రపంచకప్‌లో ఫైనల్‌కు చేరిన భారత మహిళా టీమ్ బర్మింగ్‌హామ్ వేదికగా జరిగిన కామన్వెల్త్‌క్రీడల్లో రజతపతకంతో మెరిసారు. ఇక ఆసియాకప్ టోర్నీని కైవసంచేసుకున్నారు.



## మ్యాచ్ మధ్యలో స్టాండ్స్‌లో గర్ల్‌ఫ్రెండ్‌కు

# ప్రపోజ్ చేసిన యువకుడు

### ఐసిసి ఇన్‌స్టాలో వైరల్

**పెర్త్:** పార్కులోనో ఎవ్వరూ లేకుండాచూసి రహస్యప్రదేశాల్లోనూ అబ్బాయిలు అమ్మాయిలకు ప్రపోజ్‌చేసే రోజులుపోయాయి. ఇపుడు క్రికెట్ స్టేడియంలు వేదిక అయ్యాయి. నెదర్లాండ్స్ భారత్ మ్యాచ్‌జరుగుతుండగా ఒక వ్యక్తి స్టాండ్‌లో తన గర్ల్‌ఫ్రెండ్‌కు ప్రపోజ్‌చేసాడు. ఆ యువకుడి ప్రపోజ్‌కు అమ్మాయికూడా ఓకే చెప్పేసింది. ఈ విడియోను ఐసిసి ఇన్‌స్టాగ్రామ్‌లో అప్‌లోడ్‌చేసింది. నెదర్లాండ్స్ బ్యాటింగ్‌లో ఇన్నింగ్స్ ఏడవ ఓవర్‌లో ఈఘటన జరిగింది. నెదర్లాండ్స్ 28/2 స్కోరుతో ఉన్నపుడే ఆ యువకుడు అమ్మాయికి ప్రపోజ్‌చేసాడు. ఐపిఎల్ 2021లో చెన్నై సూపర్‌కింగ్స్ పేసర్ దీపక్ చాహర్ కూడా తన స్నేహితురాలికి క్రికెట్ గ్యాలరీ స్టాండ్స్‌లోనే ప్రపోజ్‌చేసిన సంగతి తెలిసిందే. అప్పట్లో ఆ ప్రపోజ్ నెట్టింట వైరల్‌గా మారింది. ఇపుడు ఈ యువకుడు స్టాండ్స్‌లోచేసిన ప్రపోజ్‌కూడా ఏకంగా ఐసిసి తన ఇన్‌స్టాలో అప్‌లోడ్‌చేసి నెట్టింట వైరల్‌చేసింది.

# గాయంతో శ్రీలంక స్టార్‌పేసర్ దూరం

**పెర్త్:** టి20 ప్రపంచకప్‌లో శ్రీలంక జట్టును గాయాలు వీడటంలేదు. ఇప్పటికే ముగ్గురు టాప్ ఆటగాళ్లు గాయాలతో జట్టును వీడగా తాజాగా లంక స్టార్‌పేసర్ బినురా ఫెర్నాండో కూడా జట్టును వీడాల్సి వచ్చింది. తొడ కండరాల గాయంతో టి20 ప్రపంచకప్‌నుంచి వైదొలిగాడు. ఆతనిస్థానంలో 27 ఏళ్ల ఆసిత ఫెర్నాండోను ఎంపికచేసినట్లు లంక క్రికెట్‌బోర్డు వెల్లడించింది. ఐర్లాండ్‌తో తొలిమ్యాచ్‌లో గెలిచిన లంకకు తర్వాత ఆస్ట్రేలియా చేతిలో పరాజయమే ఎదురైంది. ఆసీస్‌తో మ్యాచ్‌లో బౌలింగ్‌చేసిన బినురా ఫెర్నాండో తన తొలి ఓవర్‌లోనే గాయపడ్డాడు. ఓవర్‌ఐదో బంతి వేస్తుండగా తొడ కండరాలుపట్టేయడంతో మ్యాచ్‌నుంచి పక్కకు తప్పుకున్నాడు. అప్పటినుంచి గాయంనుంచి కోలుకుని ఫెర్నాండో తాజాగా టి20 ప్రపంచకప్ మొత్తానికే దూరం అయినట్లు బోర్డు ప్రకటించింది. ఇప్పటికే దనుష్క గుణతిలక, దుష్మంత చమీరా, దిల్షాన్ మధుషనకలు గాయాలతో జట్టును వీడారు. గ్రూప్‌వన్‌లో ఉన్న శ్రీలంక ఒక గెలుపు, ఒక ఓటమితో పాయింట్లపట్టికలో రెండోస్థానంలో ఉంది. శనివారం సిడ్నీలో కివీస్‌తో తలపడుతోంది.

# నెదర్లాండ్స్‌పై భారత్ గెలుపు

## 56 పరుగుల తేడాతో డచ్‌జట్టు ఓటమి







**సిడ్నీ:** టి20 ప్రపంచకప్‌లో భాగంగా నెదర్లాండ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ 56 పరుగుల తేడాతో విజయం సాధించింది. ముందు బ్యాటింగ్‌చేసిన భారత్ 20 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 179 పరుగులుచేసింది. బదులుగా డచ్ నెదర్లాండ్స్ జట్టు 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 123 పరుగులకే ఆలౌట్ అయింది. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన నెదర్లాండ్స్‌ను భువీ భయపెట్టాడు. తొలి ఓవర్ మెయిడిన్ వేసిన భువీ మూడో ఓవర్‌కూడా మెయిడిన్‌వేయడంతోపాటు విక్రమ్‌జిత్‌సింగ్ వికెట్‌తీసాడు. తొమ్మిది బంతుల్లో ఒకే ఒక్క పరుగుచేసిన విక్రమ్‌ను ఔట్ చేసాడు. వేగంగా ఆడిన ఓడౌడ్ 16 పరుగులతో అక్షర్‌పటేల్ బౌల్డ్‌చేసాడు. దీనితో నెదర్లాండ్స్ 20 పరుగులకే ఓపెనర్ల వికెట్లు నష్టపోయింది. తర్వాత బౌలర్లు వరుసగా నెదర్లాండ్స్ వికెట్లు తీసారు. భారత బౌలర్లలో భువీ మూడు ఓవర్లలో తొమ్మిదిపరుగులిచ్చి రెండు వికెట్లు తీస్తే అర్షదీప్, అక్షర్‌పటేల్, అశ్విన్‌లు కూడా తలో రెండు వికెట్లు తీసారు. నెదర్లాండ్స్ జట్టులో టాప్ స్కోరరుగా నిలిచిన ప్రింగ్లే 20ను మహ్మద్ షమీ పెవిలియన్‌చేర్చాడు. అంతకుముందు టాస్ గెలిచిన రోహిత్‌శర్మ ముందుగా బ్యాటింగ్‌చేయడానికి మొగ్గు చూపించారు.

కెఎల్‌రాహుల్ మరోసారి విఫలం కాగా రోహిత్‌శర్మ అర్ధసెంచరీతో టచ్‌లోకి వచ్చాడు. విరాట్‌కోహ్లీ అర్ధశతకంతో కీలక ఇన్నింగ్స్ ఆడగా దూకుడుగా ఆడిన సూర్య చివరి బంతికి సిక్స్ బాది అర్ధసెంచరీపూర్తిచేసుకున్నాడు. దీనితోభారతక్ రెండు వికెట్లనష్టానికి 179 పరుగులుచేసింది. కోహ్లీ సూర్య మూడు వికెట్‌కు అజేయంగా 48 బంతుల్లో 95 పరుగులు జోడించారు. 25 బంతుల్లో 51పరుగులతో నాటౌట్‌గా నిలిచిన సూర్యకుమార్‌యాదవ్‌కు ప్లేయర్ ఆఫ్‌దిమ్యాచ్ అవార్డు లభించింది. ఈ విజయంతో గ్రూప్పుఇలో భారత్ పాయింట్లపట్టికలో అగ్రస్థానంలో ఉంది.

# బంగ్లాదేశ్‌ను చిత్తుచేసిన దక్షిణాఫ్రికా


## 104 పరుగుల తేడాతో భారీ విజయం




**సిడ్నీ:** టి20 ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికా జట్టు బోణీచేసింది. సిడ్నీ వేదికగా బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో బంగ్లాను ఓడించింది. 206పరుగుల భారీ టార్గెట్‌తో బరిలోకి దిగిన బంగ్లాదేశ్ కేవలం 16.3 ఓవర్లలో 101 పరుగులకే ఆలౌట్ అయింది. దీనితో దక్షిణాఫ్రికా 104 పరుగుల తేడాతో విజయం సాధించింది. బంగ్లా బ్యాటర్లలో లిటన్ దాస్ 31 బంతుల్లో 34పరుగులు, సౌమ్యసర్కార్ 15 పరుగులుచేసి పర్వాలేదనిపించారు. మిగిలిన బ్యాటర్లు విఫలం అయ్యారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో అన్రిచ్‌నోర్జ్, నాలుగు వికెట్లతో దుమ్మురేపాడు. షంసీ మరో మూడు వికెట్లతో సత్తాచూపించాడు. 206 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లాకు మంచి స్టార్ట్ లభించింది. కగిసో రబాడా వేసిన ఓవర్‌లోనే ఏకంగా 17 పరుగులు చేసారు బంగ్లా ఓపెనర్లు. తర్వాతనుంచి దక్షిణాఫ్రికా బౌలర్ల షో ప్రారంభించారు. అన్రిచ్‌నోర్జే ఖాతాలోనే తొలిమూడు వికెట్లు పడిపోయాయి. 39 పరుగులకే మూడు వికెట్లునష్టపోయింది. తర్వాతకూడా ఏదశలోను టార్గెట్‌దిశగా బంగ్లా ఇన్నింగ్స్ సాగలేదు. సఫారీ బౌలర్లు వరుసవిరామాల్లో వికెట్లు తీస్తూ బంగ్లా బ్యాటర్లపై ఒత్తిడిపెంచారు. అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్‌చేసిన దక్షిణాఫ్రికా బ్యాటర్లు రెచ్చిపోయారు. 20 ఓవర్లలో ఐదు వికెట్లు నష్టానికి 205 పరుగులుచేసారు. రిల్లీ రూసో 56 బంతుల్లో 109 పరుగులు, ఏడుఫోర్లు ఎనిమిది సిక్స్‌లుసాధించాడు. క్వింటన్ డీకాక్ 38 బంతుల్లో 63పరుగులుచేసాడు. ఇద్దరే 168 పరుగులుచేసారు. బువమా రెండు, ట్రిస్టన్ స్టబ్స్ ఏడు, మార్క్రమ్ 10 పరుగులేచేసి నిరాశపరిచారు. బంగ్లా బౌలర్లలో షకీబ్ రెండు వికెట్లుతీస్తే టస్కిన్ , ఆసిప్ హుస్సేన్ హసన్ మహ్మద్ తలా ఒక వికెట్ తీసారు. ఇప్పటివరకూ ఈమెగా టోర్నీలో ఇదే అత్యధికస్కోరు.

# ఐదేళ్ల సగటుకంటే పెరిగిన చమురు ధరలు

**వాషింగ్టన్, అక్టోబరు 27:** రాబోయే రెండేళ్లలో అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు తగ్గుముఖం పడతాయని ప్రపంచబ్యాంకు అంచనా వేసింది. అయితే గత ఐదేళ్ల సగటు ధరతో పోలిస్తే మాత్రం అధికంగానే ఉంటాయని తెలిపింది. చాలా దేశాల కరెన్సీల విలువ క్షీణించిన నేపథ్యంలో ధరలు తగ్గినప్పటికీ, దిగుమతులు భారంగా మారే అవకాశం ఉందని పేర్కొంది. ఫలితంగా ఆహార, ఇంధన సంక్షోభం తలెత్తొచ్చని చెప్పింది. ప్రపంచ దేశాల ఆర్థికవ్యవస్థలు మందగించడం కూడా చమురు ధరలు దిగిరావడానికి దోహదం చేస్తుందని తెలిపింది. 2023లో చమురు ధరలు 11శాతం, 2024లో 12శాతం తగ్గే అవకాశం ఉందని ప్రపంచబ్యాంకు ఓ నివేదికలో తెలిపింది. ఈ లెక్కన బ్రెంట్ చమురు బ్యారెల్ ధర 2023 లో 92 డాలర్ల వద్ద, 2024లో 18 డాలర్ల వద్ద చలించే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. గత ఐదేళ్ల సగటు ధర 60 డాలర్లతో పోలిస్తే ఇది ఎక్కువేనని తెలిపింది. సహజవాయువు, బొగ్గు ధరలు కూడా వచ్చే యేడాదిలో తగ్గుతాయని పేర్కొంది. అయినప్పటికీ, గత ఐదేళ్ల సగటుతో పోలిస్తే మాత్రం ధరలు రెండింతలకు పైగా ఉంటాయని చెప్పింది.



# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 27:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిసాయి. ఉదయమే సానుకూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు, మధ్యాహ్నం ఒక దశలో స్వల్ప నష్టాల్లోకి జారుకున్నాయి. కానీ తిరిగి కొనుగోళ్ల మద్దతుతో చివరి అర గంటలో పుంజుకొని లాభాల్లో ట్రేడింగ్‌ను ముగించాయి. ఆసియా సూచీలు లాభాల్లో ముగియడం దేశీయ మార్కెట్లకు కలిసొచ్చింది. మరోవైపు ఆర్థిక మాంద్యం భయాలు బలపడుతున్న నేపథ్యంలో ప్రపంచ వ్యాప్తంగా సెంట్రల్ బ్యాంకులు రేట్లను పెంచడంపై కొంత నెమ్మదించే అవకాశం ఉందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. సెన్సెక్స్ ఉదయం 59,792.32 పాయింట్ల వద్ద ప్రారంభమై, చివరికి 212.88 పాయింట్లు పెరిగి 59,756.84 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 80.60 పాయింట్లు పెరిగి 17,736.95 పాయింట్ల వద్ద స్థిరపడింది. టాటా స్టీల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, సన్‌ఫార్మా, భారతీ ఎయిర్‌టెల్, టైటాన్ కంపెనీ, యాక్సిస్ బ్యాంకు, డాక్టర్ రెడ్డీస్, ఎన్‌టిపిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, కోటక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఏసియన్ పెయింట్స్, నెస్లే ఇండియా, టెక్ మహీంద్రా, విప్రో, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాబర్ ఇండియా షేరు 4శాతం పెరిగి ఇంట్రాడేలో 551 రూపాయల వద్ద గరిష్టానికి చేరింది. జెఎస్‌డబ్ల్యూ స్టీల్ అమెరికా విభాగం ఆధునికీకరణకు ఇటలీకి చెందిన బ్యాంకు రుణ మంజూరుకు ముందుకొచ్చాయి. దీంతో కంపెనీ షేరు 5శాతానికిపైగా పెరిగింది.



# వాణిజ్యం

## వచ్చే యేడాది జీతాల పెంపు అనుమానమే

**న్యూఢిల్లీ, అక్టోబరు 27:** 2023లో ప్రపంచ వ్యాప్తంగా జీతాల పెంపుపై ఒక సర్వే నిర్వహించారు. 2023లనూ ద్రవ్యోల్బణం పెరుగుతుందని అంచనా వేయడంతో ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. కంపెనీల పనితీరు కూడా పేలవంగా ఉన్నందున ఊహించిన స్థాయిలో జీతాల పెంపు ఉండదని నిపుణులు చెబుతున్నారు. చాలా దేశాల్లో కంపెనీలు శాలరీ హైక్స్ ప్రకటించవని తెలుస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో




కొన్ని దేశాల్లోమాత్రం ప్రస్తుత వేతనం కంటే ఎక్కువ చెల్లించనున్నట్లు సర్వేలో తేలింది. అయితే ఈ జాబితాలో భారత్ ఉంటుందా అని చాలా మంది ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అధిక ద్రవ్యోల్బణం ఉన్నప్పటికీ, భారత పారిశ్రామిక వృద్ధి శుభసూచికంగానే చెప్పుకోవచ్చు. అందువల్ల వచ్చే యేడాది యథావిధిగా జీతాల పెంపును కంపెనీలు ప్రకటిస్తాయని సర్వే నివేదిక వెల్లడించడం విశేషం. కెయు కార్మికులకు 2022 చెడ్డ సంవత్సరం అని చెప్పవచ్చు. ఎందుకుంటే అక్కడి ఉద్యోగులకు సగటున 3.5 శాతం వేతనాలు పెరిగినప్పటికీ, 9.1శాతం మంది ఉద్యోగులకు మాత్రం ద్రవ్యోల్బణం కారణంగా జీతాలు తగ్గించారు. 2023లో మరో 4 శాతం మంది బ్రిటన్‌లో వేతన కోతను ఎదుర్కోవచ్చని వెల్లడైంది. 2023లో జీతాలు పెరుగుతాయని భావిస్తున్న టాప్-10 దేశాల జాబితాను ఒకసారి గమనిస్తే, ఇందులో 4.6 శాతం వేతనాల పెంపుతో భారత్ అగ్రస్థానంలో నిలిచింది. దీని తర్వాత 4శాతంతో వియత్నాం, 3.8శాతంతో చైనా, 3.4శాతంతో బ్రెజిల్, 2.3 శాతంతో సౌదీ అరేబియా, 2.2శాతంతో మలేషియా, 2.2శాతంతో కంబోడియా, 2.2శాతంతో థాయిలాండ్, 2శాతంతో ఒమన్, 1.9శాతంతో రష్యా జీతాల పెంపును ప్రకటిస్తాయని సర్వే తెలిపింది.

# వాట్సాప్ అంతరాయంపై ఫోకస్

**న్యూఢిల్లీ, అక్టోబరు 27:** ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సాప్ సేవల్లో ఈ నెల 25న అంతరాయం ఏర్పడిన విషయం విదితమే. భారత్‌సహా పలు దేశాలు దాదాపు 2 గంటలపాటు సేవలు నిలిచి పోయాయి. ఆ సమయంలో సందేశాలు పంపడం వీలు పడలేదని, వెబ్ వాట్సాప్ కూడా కనెక్ట్ కాలేదని యూజర్లు ఫిర్యాదు చేశారు. కొంత సమయం తర్వాత సమస్య పరిష్కారమైంది. గతంలోనూ పలుమార్లు వాట్సాప్ సేవల్లో అంతరాయం ఏర్పడినప్పటికీ ఈ స్థాయిలో సమస్య తలెత్తడం ఇదే తొలిసారి. కలిగిన అసౌర్యానికిగానూ వాట్సాప్ క్షమాపణ సైతం చెప్పింది. కానీ అందుకు గల కారణాన్ని మాత్రం వెల్లడించలేదు. ఈ వ్యవహారంపై తాజాగా భారత ప్రభుత్వం దృష్టిసారించింది. సేవల్లో అంతరాయానికి గల కారణాలను తెలియచేయాలని వాట్సాప్‌ను వివరణ కోరింది. సాంకేతిక సమస్య కారణంగా అంతరాయం ఏర్పడిందా? సైబర్ ఎటాక్ ఏమైనా జరిగిందా? అనే కోణంలో వాట్సాప్ నుంచి ఎలక్ట్రానిక్స్, ఐటి మంత్రిత్వ శాఖ వివరణ కోరినట్లు తెలిసింది. భారత్‌కు చెందిన కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్‌తో సమన్వయం చేసుకుంటూ అంతరాయానికి గత కారణాలను అన్వేషించాలని సూచించింది. వాట్సాప్ వివరణ కోరిన విషయాన్ని కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్ కూడా ధృవీకరించారు.




# ఉబెర్‌కు రూ.20వేల జరిమానా

**ముంబై, అక్టోబరు 27:** ముంబైకి చెందిన ఓ వినియోగదారుల ఫోరం ఉబర్ ఇండియాపై 20వేల రూపాయల జరిమానా విధించింది. క్యాబ్ బుక్ చేసుకున్న వ్యక్తికి ఆలస్యంగా సేవలు అందించిన కారణంగా ఈ మేరకు తీర్పు వెలువరించింది. 2018లో జరిగిన ఈ ఘటన జరగ్గా, వినియోగదారుడికి అనుకూలంగా తాజాగా తీర్పు వెలువడింది. ముంబైకి చెందిన కవితా శర్మ అనే న్యాయవాది 2018 జూన్ 12న చెన్నైకి వెళ్లాల్సిన విమానం ఎక్కాల్సి ఉంది. విమానాశ్రయానికి 36 కి.మీ దూరంలో ఆమె ఇల్లుంది. అక్కడి నుంచి ఆమె మధ్యాహ్నం 3.29గంటలకు క్యాబ్ బుక్ చేశారు. కానీ యాప్‌లో చూపించిన దాని కంటే క్యాబ్ 14 నిమిషాలు ఆలస్యంగా వచ్చింది. అదీ మధ్యలో పలుసార్లు డ్రైవర్‌కు కాల్ చేయాల్సి వచ్చిందని కోర్టుకు అందించిన ఫిర్యాదులో పేర్కొన్నారు. పైగా ఫోన్‌లో మాట్లాడుతూ, ప్రయాణాన్ని మరింత ఆలస్యంగా ప్రారంభించాడని తెలిపారు. ఆపై వేరే మార్గంలో వెళ్లి కొంత సమయం సిఎన్‌జి స్టేషన్‌లో ఆపి మరింత జాప్యం చేశాడని చెప్పారు. దీంతో 15-20 నిమిషాలు ఆలస్యమైందని తెలిపారు. అప్పటికే విమానం వెళ్లిపోయిందన్నారు. దీంతో మరో టిక్కెట్ కొనుక్కొని తర్వాతి విమానానికి వెళ్లాల్సి వచ్చిందన్నారు.




# ఇండస్ ఇండ్ బ్యాంకుతో కైనటిక్ గ్రీన్ టైఅప్

**న్యూఢిల్లీ, అక్టోబరు 27:** ప్రముఖ ఎలక్ట్రిక్ వాహన తయారీ కంపెనీ కైనటిక్ గ్రీన్ ఎనర్జీ అండ్ పవర్ సొల్యూషన్స్ వినియోగదారులకు ఫైనాన్స్ సౌకర్యాలు అందించేందుకు ఇండస్ ఇండ్ బ్యాంకుతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. దేశవ్యాప్తంగా కంపెనీ డీలర్‌షిప్‌ల వద్ద తన ఈవీలను కొనే కస్టమర్లకు సులభమైన, సరసమైన ఫైనాన్స్ అందించేందుకు ఈ ఒప్పందం చేసుకున్నట్లు ఓ ప్రకటనలో తెలిపింది. కైనటిక్ గ్రీన్ ఇప్పటి వరకు 60వేల ఈవీలను విక్రయించింది. ఇండస్ ఇండ్ బ్యాంకు భాగస్వామ్యం ద్వారా వినియోగదారులు 100శాతం రుణాన్ని పొందవచ్చని, సౌకర్యవంతమైన చెల్లింపుల వ్యవధి, సరసమైన వడ్డీతో లభిస్తుందని కంపెనీ తెలిపింది. ఈ రుణ సౌకర్యం వేతనజీవులతోత పాటు స్వయం ఉపాధి పొందే వినియోగదారులకు కూడా లభిస్తుంది. అంతేకాకుండా తక్కువ డాక్యుమెంటేషన్ ప్రక్రియ ద్వారా డిజిటల్ విధానంలో వేగవంతంగా రుణ ఆమోదం పొందవచ్చని కంపెనీ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో వివరించింది. తమ కస్టమర్లకు సరసమైన, సులభమైన ఫైనాన్స్ సౌకర్యాలు అందించడానికి ఇండస్ ఇండ్ బ్యాంకుతో కలవడం సంతోషంగా ఉంది. దీని ద్వారా ఈవీలను కొనాలని భావించే వినియోగదారులకు అనువైన బ్యాంకింగ్, చెల్లింపు సేవలు లభిస్తాయని, పరిశ్రమలో గ్రీన్ మొబిలిటీ వేగవంతమవుతుందని కైనటిక్ గ్రీన్ వ్యవస్థాపకురాలు, సిఇఒ సులజ మోత్వాని అన్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.